ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 65 పేజీలు : 10+4 వెల : 6.50


పెగాసస్‌కు పోటీగా కాగ్నైట్ సాఫ్ట్‌వేర్!

14 విపక్షాల పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

5లో

# కరీంనగర్ జైలుకు సంజయ్



## 19 వరకు రిమాండ్ విధించిన కోర్టు

### పేపర్ లీక్ కేసులో ఎ-1గా సంజయ్

### ఏడు సెక్షన్ల కింద కేసు నమోదు

### మేం మొబైల్ అడిగితే సంజయ్ ఇవ్వలేదు: వరంగల్ సిపి రంగనాథ్



**ప్రభాతవార్త, న్యూస్ నెట్‌వర్క్:** పదో తరగతి పరీక్షల హిందీ ప్రశ్నాపత్రం మంగళవారం లీకైన వ్యవహారం రాజకీయ రచ్చకు దారి తీసింది. ఈ వ్యవహారంలో బీజేపీ తెలంగాణ చీఫ్ బండి సంజయ్‌కు సంబంధాలుఉన్నాయని పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకోవడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ కేసులో ప్రధాన నిందితునిగా బండి సంజయ్‌ను చేర్చిన పోలీసులు మంగళవారంరాత్రి కరీంనగర్‌లోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. అనుచరుల ఆందోళనల నడుమ సంజయ్‌ను యాదాద్రి జిల్లా బొమ్మలరామారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కమలాపూర్ పోలీసులు ఆయనపై సెక్షన్ 120, సెక్షన్ 420, సెక్షన్ 447,సెక్షన్ 505 1 బి,సెక్షన్ - 4, సెక్షన్ 6, ఐటీ యాక్ట్ 66 డి సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. తర్వాత కోర్టులో హాజరు పర్చడానికి రూపొందించిన రిమాండ్ రిపోర్టులో సెక్షన్ 120నికూడా నమోదు చేసినట్లుపోలీసులు తెలిపారు. కరీంనగర్ నివాసంలో ≫2

## రిమాండ్ రిపోర్ట్‌లో ఏం ఉంది?

### పేపర్ లీకేజి ప్రభుత్వ వైఫల్యంగా చెప్పేందుకు సంజయ్ కుట్రపన్నారా?

### పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్నందున నిందితుల రిమాండ్ అవసరమన్న పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్:** రాష్ట్రంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలను ముందుగానే వెల్లడిచేయడం ద్వారా సక్రమంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాని ≫7



## ఏం జరుగుతోంది?

### సంజయ్ అరెస్ట్‌పై బిజెపి అధిష్ఠానం ఆరా

### తక్షణ కర్తవ్యంపై ప్రధాని మోడీతో నడ్డా, అమిత్‌షా చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్5:** తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై కేంద్రం ఎప్పటికప్పుడు ఆరా తీస్తోంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్ట్‌పై ఆ పార్టీ అధిష్ఠానం చాలా సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. బండి సంజయ్‌ను అరెస్ట్ చేసిన విధానంపై బిజెపి అగ్ర నాయకులు,కేంద్ర మంత్రులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, మాజీ ఎమ్మెల్సీ రాం చంద్రరావుకు ఫోన్‌చేసి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ ≫2

# ఇక బిజెపి ఆటకట్టు

### విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది..

### బాధ్యత మరచిన సంజయ్

### తప్పుచేసి బుకాయింపులా?: విద్యా మంత్రి సబిత



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పదవ తరగతి విద్యార్థుల విషయంలో బిజెపి అవలంభిస్తున్న తీరుపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.బుధవారం వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ,ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,జడ్పివైస్ చైర్మన్ విజయ్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు....విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు..5లక్షల మంది విద్యార్థుల, వారి పేరెంట్స్ ఉసురు బిజెపి నాయకులు తప్పక తగులుతుందని తప్పు చేసిన వారిని వెనుకేసుకొస్తూన్న బిజెపి కేంద్ర నాయకత్వం ఇలాంటి సంఘటనలను ప్రోత్సహిస్తుందని అన్నారు.అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్న తెలంగాణపై విషం కక్కుతూ ఇలాంటి సంఘటనలుకు పాల్పడితే రాష్ట్ర ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.మంగళవారం మధ్యాహ్నం పేపర్ లీకేజి జరిగిందని బిజెపి ధర్నా చేసింది.సాయంత్ర నిందితులను విడుదల చేయాలని మళ్లీ ధర్నా చేసింది. బిజెపికి ఈ ఘటనతో సంబంధం ఉందని నిన్ననే తేలిపోయిందని అన్నారు. బాధ్యత గల ఎంపిగా ప్రమాణంచేసిన సంజయ్ ఇలాంటి పేపర్ నీకు వాట్సాప్‌లో వచ్చినప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ని బాధ్యత కాదా అని ప్రశ్నించింది.ఇలా పేపర్ సోషల్ మీడియాలో పెట్టడం వల్ల లక్షలాది మంది విద్యా ర్థుల పేరెంట్స్,కుటుంబీకులను ఆందోళనకు గురి చేయటం సరైన పద్దాతా అన్నారు.నిధుల విషయంలో అభివృద్ధిలో,ప్రజా సమస్యల్లో పోటీ పడాలి కానీ వాటిలో ఎలాగో సర్కార్‌ను ఎదుర్కొలేక,సమస్యలు లేని తెలంగాణలో మీ పార్టీ పాలిస్తున్న రాష్ట్రాల్లో లాగా లీక్‌లను తెరలేపారా? అన్నారు.కేంద్రంలో ఇన్నేళ్ల మీ పాలనలో రాష్ట్రానికి ఒక్క విద్యాలయం తెలేకపోయారు.కానీ సరస్వతి నిలయంగా మారిన తెలంగాణపై విషం కక్కుతారా ప్రశ్న పత్రాల కేసులో అడ్డంగా దొరికిపోయి మళ్లీ మీ పార్టీ వాళ్లను రోడ్లెక్కి ఆందోళనలు చేస్తారా? ప్రజలు మికు సరైన సమయంలో బుద్ధి చెప్తారని తెలంగాణలో మీ పార్టీ గో బ్యాక్ అనే నినాదం వినిపిస్తుందని అన్నారు.విద్యార్థులకు మీ పార్టీ ఇస్తున్న సందేశం ఇదేనా...తప్పు చేసి మళ్లీ బుకాయింపులా మీరు చేస్తున్న ఆందోళనలలో పార్టీ నేతలు తప్ప ప్రజలెవరు పాల్గొనడం లేదంటే మీపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఇట్లే అర్థం అవుతుందని అన్నారు.తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక బిజెపి ఢిల్లీ నాయకత్వంలో కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతుందని బిజెపి అగ్రనాయకత్వం సూత్రధారులుగా జరుగుతున్న ఈ కుట్రలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ పాత్రదారుడిగా వ్యవహరిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో అశాంతిని,ఆ భద్రతను సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి కుయుక్తుల్ని,పన్నాగాలని పన్నుతోంది రాజకీయ ప్రయోజనాల కోసం బిజెపి,బీఆర్ఎస్‌ను బద్నాం చెయ్యటానికి ప్రయత్నిస్తుంది.పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరియు టెన్త్ పేపర్ల లీకేజీలో బిజెపి నాయకుల హస్తం ఉంది అన్నారు.బుధవారం జరిగిన పదవ తరగతి హిందీ పేపర్ లీకేజీలో ప్రధాన నిందితుడు ప్రశాంత్,బండి సంజయ్ అనుచరుడు అందుకే పేపర్ లీక్ కాగానే ముందు బండి సంజయ్‌కు పేపర్ పంపాడు అన్నారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో నిందితుడైన రాజశేఖర్ ≫2



బుధవారం న్యూఢిల్లీలో చినజీయర్ స్వామికి పద్మభూషణ్ పురస్కారం ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## చినజీయర్‌కు పద్మభూషణ్

### కీరవాణికి పద్మశ్రీ

### కన్నుల పండువగా రెండో విడత 'పద్మ' పురస్కారాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** గణతంత్ర దినోత్సవం రోజున దేశంలోని విభిన్న రంగాలకు చెందిన ప్రముఖులకు కేంద్రంప్రకటించిన పద్మ అవార్డులు ప్రధానోత్సవం రెండో విడత బుధవారం సందడిగా జరిగింది. ≫2

# కెసిఆర్ దుర్మార్గ పాలనకు ఇది పరాకాష్ట

### టెర్రరిస్టుల కంటే దారుణంగా సంజయ్‌ని ట్రీట్ చేశారు

### అన్ని విధాలుగా దాడి జరిపారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలన దుర్మార్గాలకు పరాకాష్టగా మారిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. టెన్త్ పేపర్ లీక్‌కేసులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బండి సంజయ్ అరెస్టు దుర్మార్గం, అప్రజాస్వామికం అన్నారు. అర్ధరాత్రి అరెస్టు చేసి మానసికంగా హింసించారన్నారు. కల్వకుంట్ల రాజ్యాంగం ప్రకారం బండి సంజయ్‌ని ఏ1గాపెట్టారన్నారు. టెర్రరిస్టుల కంటే దారుణంగా బండి సంజయ్‌ని ట్రీట్ చేశారన్నారు. కేసలకు జైళ్లకు బిజెపి భయపడేది లేదని, లక్షల మంది కార్యకర్తలు జైళ్లకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారం చేతిలోఉందని ఇష్టం మున్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ నేతలతో కూడా ఫోటోలు ఉన్నాయని, అయితే వాళ్లతో కూడా సంబంధం ఉన్నట్లు అంటూ ప్రశ్నించారు. పార్లమెంటు సభ్యులు అన్న గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు.న్యాయపోరాటం రాజకీయ పోరాటంచేస్తాం, అన్నింటికి సిద్ధంగా ≫2



బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో కురిసిన అకాల వర్షం దృశ్యం

## టెన్త్ విద్యార్థి ఆత్మహత్య

ఈతకు వెళ్లి చనిపోయాడా?

పరీక్ష బాగా రాయలేదనా!

కారణాలపై పోలీసులు ఆరా

3లో



# కెసిఆర్ పాలనకు ఇక నూకలు చెల్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** కెసిఆర్ తన కుటుంబం, తన ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు అవినీతి, పేపర్ లీక్ కేసుల్లో వెలుగు చూడడంతో సిఎం కెసిఆర్ ఆగమాగం అవుతున్నారని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ మండిపడ్డారు. వాటిపై దర్యాప్తు జరపకుండా విషయాన్ని పక్కదారి పట్టించేందుకు కెసిఆర్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను కరీంనగర్ నివాసరంలో అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నటుల తెలిపారు. ఇది ప్రభుత్వ, పోలీసుల పరికిపందం చర్య అంటూ మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వ అవినీతిపై బిజెపి నిరంతర పోరాడడంతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని,తన ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత ≫2

బిఆర్ఎస్ అవినీతి, నియంతృత్వంపై పోరాటం సాగిస్తాం

బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్



వరంగల్‌లో బుధవారం ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులను తరలిస్తున్న పోలీసులు 2లో

# భగ్గుమన్న బిజెపి

### సంజయ్ అరెస్టుకు నిరసనగా రాష్ట్రమంతా ఆందోళనలు

# 'లీకేజి' లింక్ కోసం ఇంకా 'అన్వేషణ'

### విపక్ష నాయకుల ఆరోపణల్లో నిజానిజాలకై లోతుగా ఎంక్వయిరీ?

### మల్యాల మండలంలో 2వ రోజు కొనసాగిన దర్యాప్తు

**మల్యాల (జగిత్యాల జిల్లా), ప్రభాత వార్త:** టిఎస్పీఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీ ఘటనలో లింకులపై విచారణకు మల్యాలకు వచ్చిన సిట్ అధికారులు బుధవారం కూడా రహస్యంగా విచారణ జరిపింది. ప్రధానంగా టిఎస్పీఎస్సీ పేపర్ లీక్ లతో కాంగ్రెస్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు చేసిన ఆరోపణలపై సిట్ అధికారులు దృష్టి సారించారు. విపక్షాలు ఆరోపణలో వాస్తవాలపై నిగ్గు తేల్చేంత వరకు అధికారులు వివిధ కోణాలలో విచారణ జరుపుతున్నారు. ముఖ్యంగా పేపర్ లీకేజీ కేసులో ఏ 2 నిందితుడు రాజశేఖర్ రెడ్డి మల్యాల మండలం తాటి పల్లికి చెందిన వాడు కాగా, కేటిఆర్ పిఏ తిరుపతి కూడా పోతారం గ్రామానికి చెందినవారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపి రాష్ట్ర చీఫ్‌లు చేసిన ఆరోపణలపై ఈ కేసులో ఆధారాలను రాబట్టేందుకు ఆరోపణలో నిజాలను తేల్చేందుకు విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. మండలంలో పెద్ద ఎత్తున అభ్యర్థులు అర్హత సాధించారని వచ్చిన ఆరోపణల దృష్ట్యా సిట్ అధికారులు ఏకంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పరీక్షకు హాజరైన వారి జాబితాతో పాటు అర్హత సాధించిన వారి వివరాలతో వచ్చి సంబంధిత పరీక్ష రాసి అభ్యర్థులను పిలిపించుకుని విచారణ చేపడుతున్నారు. అందులో భాగంగానే మంగళవారం నుండే మల్యాల మండలం గ్రూప్ - 1 పరీక్ష రాసిన అభ్యర్థులకి ఫోన్ చేసి వారి ద్వారా వివరాలను రాబట్టారు. అంతేకాకుండా పరీక్ష రాసిన పత్రాల ఆధారంగా అభ్యర్థులను వారి సామర్థ్యాన్ని మరోసారి ప్రశ్నించిన సమాధాన్ని రాబట్టినట్లు తెలిసింది. అభ్యర్థులకు ఉన్న పరిచయాలు ఈ కేసులో ఉన్న నిందితునికి, బంధువులకు, అభ్యర్థులకు, స్నేహితులకు మధ్య ఏమన్నా సంబంధాలు ఉన్నాయా అన్న కోణంలో అధికారులు విచారణ జరిపారు. జగిత్యాల జిల్లాలోనే అందులో మల్యాల మండలంలోని టిఎస్పీఎస్సీ పరీక్ష పత్రాల లీకు లింకు ఉన్నాయన్న విపక్షాల తీవ్ర ఆరోపణల దృష్ట్యా సిట్ దీన్ని ఎలాగైనా లింకు గుట్టు రట్టు చేయడానికి పకడ్బందీగా వ్యవహరిస్తోంది. ఇప్పటి వరకు మండలంలో సుమారు 40 మంది పరీక్ష రాసిన అభ్యర్థులను విడివిడిగా ఎంక్వైరీ చేసిన సిట్ అధికారులు, మరో రెండు రోజులు కూడా లీకేజీ సూత్రదారులపై లోతుగా విచారణ జరిపి నివేదిక అందించనున్నట్లు తెలిసింది. లీక్ డొంక దొరికేంత వరకు సిట్ ప్రత్యేక బృందాలు మరో దఫా కూడా మండలానికి రానున్నట్లు తెలుస్తోంది. కాగా సిట్ అధికారులు సుమారు 200 మంది అభ్యర్థుల ఫోన్ నంబర్లు వారు రాసిన పరీక్ష పత్రాల తో పలు ప్రశ్నలు సంధించి సమాచారాన్ని రాబడుతున్నారు. పేపర్ లీకేజీ ఘటనలో మల్యాల మండలం, జగిత్యాల జిల్లా పేరు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించగా, మనుముందు సిట్ బృందాలు మరిన్ని రంగంలోకి దిగే అవకాశాలు మెండుగా కనిస్తున్నాయి.



మల్యాలలో బుధవారం విచారణ జరుపుతున్న సిట్ బృందం



బుధవారం న్యూఢిల్లీలో కీరవాణి పద్మశ్రీ, ములాయం పద్మ విభూషణ్ పురస్కారాన్ని ఆయన కుమారుడు అఖిలేశ్ యాదవ్ రాష్ట్రపతి ముర్ము నుండి అందుకుంటున్న దృశ్యం

# చినజీయర్‌కు పద్మభూషణ్

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేకకార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ అవార్డులుప్రధానంచేసారు. ఈ ఏడాదిమొత్తం 106 పద్మపురస్కారాలనుప్రకటించిన కేంద్రం గతనెల 22న తొలివిడతలో 50మందికిపైగా పద్మ అవార్డులుప్రధానంచేసింది. తాజాగా బుధవారం సాయంత్రం మిగిలిన అందరికీ పద్మవిభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను అందచేసి గౌరవించారు. తెలుగురాష్ట్రాలనుంచి త్రిదండి చినజీయర్‌స్వామి పద్మభూషణ్ అందుకోగా సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి పద్మశ్రీ పురస్కారం రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. దివంగతనేత ములాయంసింగ్‌యాదవ్‌కు కేంద్రంప్రకటించిన పద్మవిభూషణ్‌ను ఆయన తనయుడు యూపి మాజీ సిఎం అఃలేష్‌యాదవ్ అందుకున్నారు. అలాగే ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నారాయణమూర్తి సతీమణి సుధామూర్తి పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. వీరితోపాటు మిగతాప్రముఖులు పద్మపురస్కారాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్, ప్రధానిమోడీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, విదేశాంగమంత్రి జైశంకర్ పలువురు మంత్రులు పాల్గొన్నారు. మొత్తం 106 పద్మపురస్కారలు ప్రకటించగా వారిలో ఆరుగరికి పద్మశిభూషణ్, తొమ్మిది మందికి పద్మభూషన్, 91 మందికి పద్మశ్రీలు దక్కాయి. ఈ సారి తెలుగురాష్ట్రాలకు ప్రాధాన్యం లభించింది. రెండురాష్ట్రాలకు కలిపి మొత్తం 12 పద్మ అవార్డులు వరించాయి. ఆధ్యాత్మికరంగంనుంచి చినజీయర్‌స్వామి, కమలేష్ డిపటేల్‌ను పద్మభూషణ్ అవార్డులు వరించగా ఎంఎంకీరణవాణి సహా ఏపిలో ఏడుగురికి, తెలంగాణలో ముగ్గురికి పద్మశ్రీ అవార్డులు వచ్చాయి. ఈ అవార్డుల ప్రధానోత్సవానికి కీరవాణి, రాజమౌళి కుటుంబసభ్యులతోకలిసి హాజరయ్యారు.

# భగ్గుమన్న బిజెపి

## సంజయ్ అరెస్టుకు నిరసనగా రాష్ట్రమంతా ఆందోళనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్5:** రాష్ట్ర వ్యాప్తంగా బండి సంజయ్ అరెస్ట్‌పై బిజెపి శ్రేణులు భగ్గుమన్నాయి. పదో తరగతి పేపర్ వాట్సప్ లో వైరల్ కావడాన్ని బండి సంజయ్‌కు ఆపాదిస్తూ నిర్బంధించడంపై వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేశాయి. ఆయన ఎక్కడున్నారో వాకబు చేసేందుకు బొమ్మలరామారం వెళ్లిన ఎమ్మెల్యే రఘునందన్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కార్యకర్తలతో కలిసి స్టేషన్ లోపలికి వెళ్లేందుకు యత్నించగా రఘునందన్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే పోలీసులు, రఘునందన్‌రావుకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. వాహనంలో ఆయనను తరలిస్తుండగా... కార్యకర్తలు అడ్డుకోవడం కాసేపు ఉద్రిక్తతకు కారణమైంది. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేయట్లేదని రఘునందన్ మండి పడ్డారు. అక్రమాలపై ప్రశ్నించే వారిని పోలీసులతో బలవంతంగా అరెస్ట్ చేయిస్తున్నారని బిజెపి ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. నిర్బంధించినంత మాత్రాన ప్రజల పక్షాన పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పతనం ప్రారంభమైందని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఇంటి నుంచి బయటకు రాగానే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయానికి వెళ్తున్న తనని ఎందుకు అరెస్ట్ చేస్తున్నారంటూ పోలీసులతో ఈటల వాగ్వాదానికి దిగారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిజెపి నేతలు పలు చోట్ల ఆందోళన నిర్వహించారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల, పెద్దపల్లి,పాలకుర్తి,రామగిరిలో పలువురు పార్టీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి, రామడుగు,గంగాధర మండలాల్లో సంజయ్ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆందోళనలు చేపట్టారు. భద్రాద్రి జిల్లా ఇల్లందులో బిజెపి నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మంచిర్యాల జిల్లా అదిలిపేట్ వద్ద బిజెపి శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిళ్ల,భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో రాస్తారోకో నిర్వహించారు. నిర్మల్ జిల్లా భైంసాలో నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. నిర్మల్‌లో కమలం కార్యకర్తలు నిరసనలతో హోరెత్తించారు. నిజామాబాద్, బాన్సువాడ,మంచిర్యాల,మెదక్ జిల్లా నర్సాపూర్, నారాయణపేట, మక్తల్‌లో రాస్తారోకో నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబా ద్‌లో బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. హనుమకొండ పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నాకు దిగిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీధర్, పార్టీ అధికార ప్రతినిధి రాకేశ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. సూర్యపేట జిల్లా తిర్మలగిరి చౌరస్తాలో కమలం శ్రేణులు రాస్తారోకో చేశారు.

## బండి సంజయ్ అరెస్ట్‌పై హైకోర్టులో పిటిషన్... నేడు విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్5:** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ తెలంగాణ హైకోర్టులో రెండు పిటీషన్లు దాఖలయ్యాయి. బిజెపి లీగల్ సెల్ ఉన్నత న్యాయస్థానంలో హౌస్ మోషన్ పిటీషన్ దాఖలు చేయగా... దీనిని హైకోర్టు విచారణకు స్వీకరించింది. గురువారం డివిజన్ బెంచ్‌లో విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. అదే విధంగా బండి సంజయ్ అరెస్ట్‌పై హైకోర్టులో బిజెపి హెబియస్ కార్పస్ పిటీషన్ వేసింది. హైదారాబాద్ జిల్లా అధ్యక్షుడు సాంరెడ్డి సురేందర్‌రెడ్డి ఈ పిటీషన్ దాఖలు చేశారు. బండి సంజయ్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తూ... ఆరుగురిని ప్రతివాదులుగా చేర్చారు. హోం శాఖ కార్యదర్శి,డిజిపి,కరీంనగర్ రాచకొండ సీపీలు,బొమ్మలరామారం సీఐలను ప్రతివాదులుగా చేర్చారు. అరెస్ట్ సమయంలో పాటించాల్సిన కనీస నిబంధనలు పోలీసులు పాటించలేదని పిటీషన్‌లో తెలిపారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:05/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 345270
2nd Prize Rs.7000/- 16986
3rd Prize Rs.3500/-
08259 25315 31145 44062 46674
49678 61723 81669 91186 92347
4th Prize Rs.200/-
1765 4269 5925 5949 6675 6957 7145
7446 9651 9878
5th Prize Rs.100/-
0066 0486 3961 4602 5125 5543 7205
7428 7836 8638
6th Prize Rs.50/-
0000 2305 4021 5233 7644 8447 9347
0034 2383 4057 5234 7649 8455 9417
0198 2408 4140 5321 7721 8480 9496
0290 2590 4204 5389 7727 8546 9540
0708 2602 4363 5493 7737 8579 9630
0753 2867 4394 5728 7745 8739 9642
0763 2875 4417 5867 7754 8823 9825
0785 2883 4530 5882 8000 8846 9830
1065 2898 4663 5911 8219 8889 9854
1601 2979 4784 6910 8245 8928 9976
1607 3308 4804 6966 8268 8961
1868 3388 4857 7012 8269 9025
2033 3404 5072 7094 8272 9099
2236 3512 5147 7098 8345 9228
2299 3795 5196 7408 8400 9343

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 247285
2nd Prize Rs.7000/- 40246
3rd Prize Rs.3500/-
01285 08831 22835 32497 43741
46443 51783 86766 91714 99909
4th Prize Rs.200/-
0229 1576 2217 4430 4785 5649 5816
6564 8040 8832
5th Prize Rs.100/-
0198 2555 3435 3780 4802 5216 5294
5589 9185 9360
6th Prize Rs.50/-
0139 1448 2716 4509 5789 7811 9115
0215 1577 2734 4568 5970 7828 9163
0237 1651 2973 4760 6008 8004 9295
0482 1659 3151 4939 6021 8012 9324
0524 1679 3211 4976 6173 8220 9374
0577 1688 3239 5184 6289 8502 9456
0678 1716 3528 5275 6393 8564 9538
0814 2055 3568 5285 6532 8577 9582
0830 2136 3669 5425 6863 8599 9887
0919 2181 3810 5481 6963 8614 9955
0972 2311 3947 5604 7042 8651
1057 2363 4037 5611 7095 8674
1064 2495 4372 5631 7208 8753
1221 2496 4382 5689 7268 8780
1330 2708 4405 5725 7573 8970

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:05/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 699827
2nd Prize Rs.7000/- 55456
3rd Prize Rs.3500/-
03492 19240 32520 65265 65348
67913 75510 79909 82717 88368
4th Prize Rs.200/-
1336 1936 2316 3042 3151 5794 6665
7193 7530 7548
5th Prize Rs.100/-
0014 0316 1406 4000 5947 6175 6184
7800 9163 9676
6th Prize Rs.50/-
0144 1665 3466 4619 6366 7769 9147
0300 1671 3486 4690 6381 7959 9221
0448 1754 3541 4949 6516 7991 9352
0491 1946 3706 4980 6522 8034 9363
0721 1956 3758 5292 6826 8073 9401
0738 2194 3797 5493 6992 8205 9484
0931 2333 3862 5627 7012 8302 9617
0999 2371 3951 5687 7102 8551 9651
1051 2393 3982 5753 7120 8634 9790
1056 2557 4185 5903 7225 8738 9834
1075 2794 4189 5909 7287 8818
1115 2842 4255 5987 7440 8882
1153 3167 4344 6176 7625 9049
1155 3253 4399 6201 7634 9112
1621 3438 4453 6358 7739 9145

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 968732
2nd Prize Rs.7000/- 25617
3rd Prize Rs.3500/-
06425 07406 12450 18841 25616
45418 55745 74773 86544 99854
4th Prize Rs.200/-
1426 1517 3834 5220 5664 5691 6096
6763 7130 9711
5th Prize Rs.100/-
0184 0355 0684 2771 4110 6099 6819
8488 8557 9262
6th Prize Rs.50/-
0071 2549 3847 4955 6250 7440 9094
0170 2622 3865 4963 6291 7466 9196
0191 2642 3956 5093 6323 7714 9239
0203 2736 3959 5264 6405 7886 9252
0260 2875 4010 5525 6444 8027 9402
0410 2975 4207 5699 6522 8317 9492
0770 3021 4260 5703 6577 8329 9755
0860 3099 4271 5712 6610 8373 9756
1050 3163 4303 5787 6834 8443 9894
1341 3271 4410 5820 6922 8550 9937
1746 3326 4469 5830 7013 8611
2162 3359 4495 5942 7085 8850
2333 3423 4544 6078 7091 8877
2360 3532 4663 6146 7400 8979
2468 3710 4916 6237 7426 8982

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:05/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 176194
2nd Prize Rs.7000/- 58507
3rd Prize Rs.3500/-
06936 10966 12860 23930 26596
28905 38854 42385 47068 93633
4th Prize Rs.200/-
0172 1063 2673 3375 5318 5511 5864
7299 8187 8386
5th Prize Rs.100/-
0288 0386 1820 2671 2703 3940 5537
6337 8070 8502
6th Prize Rs.50/-
0055 1612 3527 4625 6115 7955 9139
0078 1629 3572 4672 6173 8018 9169
0111 1744 3609 4736 6215 8135 9224
0230 1914 3771 4796 6447 8188 9284
0311 1952 3864 4823 6469 8216 9496
0365 2066 3879 5114 6518 8381 9777
0402 2135 3991 5279 6695 8385 9778
0713 2423 4048 5295 6727 8391 9834
0984 2727 4134 5378 6946 8494 9967
1019 2728 4215 5410 6970 8506 9999
1165 2769 4241 5621 7129 8653
1278 2789 4324 5643 7208 8656
1395 2948 4438 5676 7393 8707
1421 3136 4526 5760 7407 8892
1563 3229 4567 5826 7799 9029

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 432363
2nd Prize Rs.7000/- 41745
3rd Prize Rs.3500/-
03552 24949 31856 35180 53351
57373 57862 63477 66728 82172
4th Prize Rs.200/-
0399 2328 3254 5085 6862 6940 6947
6994 8855 9501
5th Prize Rs.100/-
0488 1548 1576 1911 2927 4576 4612
5458 6003 6492
6th Prize Rs.50/-
0088 1624 3114 4810 6266 7265 8982
0230 1737 3196 4851 6293 7494 9057
0331 1782 3566 4889 6375 7636 9102
0396 1912 4005 5023 6403 7921 9165
0497 1949 4015 5054 6476 8025 9222
0756 1986 4096 5066 6576 8058 9272
0854 2037 4254 5097 6641 8080 9496
0883 2449 4274 5147 6727 8150 9671
1040 2527 4306 5201 6734 8192 9792
1213 2567 4369 5480 6826 8239 9871
1214 2583 4426 5532 7050 8343
1349 2802 4460 5557 7110 8493
1358 2854 4610 5662 7231 8495
1367 3038 4700 5969 7240 8759
1544 3075 4792 6019 7241 8943

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:05/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 783871
2nd Prize Rs.7000/- 94944
3rd Prize Rs.3500/-
02855 11211 13181 25957 26037
28014 34725 53397 75523 97399
4th Prize Rs.200/-
1542 2024 2248 2463 3390 3907 5448
7217 7959 8680
5th Prize Rs.100/-
0813 0887 1004 1527 1572 1628 2661
3519 6747 7371
6th Prize Rs.50/-
0056 1501 2897 5134 6077 7913 9244
0274 1591 2946 5169 6367 8024 9300
0416 1699 3148 5171 6412 8128 9396
0464 1703 3297 5191 6446 8174 9447
0534 1738 3454 5281 6456 8221 9534
0582 1944 3574 5330 6660 8267 9626
0632 2140 3913 5372 6866 8273 9763
0634 2195 4052 5643 6906 8352 9791
0651 2401 4194 5690 7052 8459 9827
0657 2455 4427 5738 7223 8552 9870
0820 2499 4614 5771 7443 8682
0910 2526 4840 5960 7503 8697
1178 2602 4847 5982 7557 8775
1349 2838 4864 6006 7758 8896
1390 2889 4870 6066 7891 9084

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 136949
2nd Prize Rs.7000/- 90224
3rd Prize Rs.3500/-
05329 10894 12369 43661 44597
56128 58154 60499 71306 94174
4th Prize Rs.200/-
1240 1573 1953 2754 4513 5561 6526
6755 9535 9964
5th Prize Rs.100/-
0726 1178 1429 3098 3359 3424 6338
6416 6475 7325
6th Prize Rs.50/-
0124 2284 3799 5492 6451 8128 8976
0748 2348 3953 5505 6748 8169 9115
0780 2470 3969 5560 6764 8241 9333
1098 2480 3999 5573 6913 8257 9335
1108 2521 4070 5668 7011 8308 9555
1181 2565 4285 5780 7053 8342 9609
1308 2983 4296 5887 7093 8527 9640
1335 3065 4773 5954 7279 8570 9758
1599 3143 4872 6210 7365 8587 9821
1677 3167 5056 6241 7385 8670 9969
1793 3281 5069 6292 7747 8737
1818 3441 5146 6306 7831 8765
1884 3604 5229 6368 7870 8771
1980 3617 5303 6393 7903 8819
2115 3788 5469 6429 8049 8948

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:05/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 329834
2nd Prize Rs.7000/- 49221
3rd Prize Rs.3500/-
15616 16617 28245 53219 54166
57279 59421 76202 76313 93998
4th Prize Rs.200/-
0116 0755 1373 1770 1837 4835 6083
8196 8994 9429
5th Prize Rs.100/-
0300 0343 0498 0794 1081 4808 5488
5795 8203 8297
6th Prize Rs.50/-
0008 1781 3455 4464 6182 7226 8849
0113 2010 3477 4540 6609 7257 9188
0151 2165 3550 4747 6724 7540 9218
0252 2201 3621 4759 6792 7549 9328
0280 2303 3652 4767 6826 7754 9362
0289 2327 3686 5065 6842 7909 9424
0565 2462 3729 5249 6845 7935 9538
0593 2492 3758 5574 6893 7936 9677
0611 2576 3825 5637 6948 8135 9689
0705 2582 4007 5658 6967 8165 9810
0773 2619 4097 5680 7005 8214
0866 2693 4107 5790 7029 8314
0990 2942 4223 5797 7035 8405
1583 3007 4325 6075 7056 8778
1635 3010 4442 6089 7193 8842

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 562543
2nd Prize Rs.7000/- 63927
3rd Prize Rs.3500/-
10464 13908 24451 24869 49605
75267 76755 79456 94373 99790
4th Prize Rs.200/-
1351 1529 3148 5882 6207 6709 6894
7613 7820 8446
5th Prize Rs.100/-
1924 2463 3289 3457 5347 5950 7010
7497 8117 9188
6th Prize Rs.50/-
0046 1166 2226 3804 5658 6918 8966
0060 1230 2376 3837 5681 6987 8969
0356 1315 2788 4062 5782 7245 9051
0465 1330 2875 4122 5871 7300 9061
0525 1398 3004 4141 5916 7363 9162
0574 1408 3051 4376 5960 7489 9343
0604 1633 3237 4647 5969 7631 9347
0652 1728 3309 4673 6103 7678 9530
0733 1786 3314 4844 6262 8141 9686
0836 1837 3468 5011 6270 8280 9785
0840 1904 3551 5037 6420 8291
0881 1967 3580 5039 6610 8348
0883 1997 3610 5263 6648 8410
0928 2022 3618 5365 6699 8463
0982 2170 3635 5595 6795 8722

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:05/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 468865
2nd Prize Rs.7000/- 81398
3rd Prize Rs.3500/-
18566 24945 38540 46842 58893
68523 73869 74517 84639 91736
4th Prize Rs.200/-
0474 1222 1496 2348 3179 5158 6886
7335 7950 9918
5th Prize Rs.100/-
0076 0151 0365 1925 3681 4679 5047
5535 6437 7729
6th Prize Rs.50/-
0411 2095 4629 5658 6688 7820 8780
0464 2332 4727 5676 6765 7825 8819
0526 2393 4858 5755 6993 7965 8884
0529 2403 4863 5995 7002 8010 8920
1052 2728 4909 6067 7022 8074 9187
1068 2762 5042 6088 7160 8085 9312
1371 2764 5061 6094 7204 8142 9356
1417 2765 5089 6095 7251 8290 9468
1447 2828 5222 6309 7280 8435 9775
1677 3202 5310 6310 7371 8565 9807
1708 3644 5338 6438 7455 8571
1944 3922 5391 6516 7475 8581
1950 4106 5519 6553 7605 8585
1997 4265 5614 6559 7667 8636
2056 4320 5638 6608 7694 8672

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 891872
2nd Prize Rs.7000/- 12525
3rd Prize Rs.3500/-
14894 24832 36589 43686 49845
51275 68453 74693 84860 93585
4th Prize Rs.200/-
1773 2342 3218 4338 5327 5871 7279
8838 9102 9693
5th Prize Rs.100/-
0639 1186 1533 2046 3706 5120 5632
6360 6474 6703
6th Prize Rs.50/-
0002 1532 2592 4571 6467 8163 9467
0075 1568 2618 4713 6564 8165 9553
0231 1729 2899 4818 6632 8170 9655
0375 1741 3002 5101 6668 8197 9761
0560 1823 3088 5286 6702 8262 9820
0617 1859 3140 5296 6757 8525 9862
0807 1929 3293 5360 6951 8851 9903
0814 1948 3581 5508 7336 8858 9916
0835 1991 3647 5545 7348 9062 9970
1027 2019 3791 5574 7365 9119 9982
1137 2028 3898 5576 7377 9124
1237 2430 3904 5832 7680 9133
1290 2477 4045 5847 7972 9174
1386 2488 4510 6193 8052 9306
1395 2507 4539 6446 8091 9396

# కరీంనగర్ జైలుకు సంజయ్

బండి సంజయ్ అరెస్టు నుండి హన్మకొండలో రిమాండ్ వరకు అడుగడుగునా బీజేపీ శ్రేణులు భారీ స్థాయిలో ఆందోళనలకు దిగడంతో బుధవారం వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా బొమ్మల రామారంలోఎమ్మెల్యే రఘునందన్‌రావు, నాంపల్లిలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రాజాసింగ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బండి సంజయ్‌కు కోర్టులో హాజరుపర్చడానికి ముందు ఆయనకు పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం పేపర్లతో వాహనాల అద్దాలను మూసి బండి సంజయ్‌ను ఆ వాహనాలలో హన్మకొండలోని మెజిస్ట్రేట్ ఇంటికి తరలించారు. మెజిస్ట్రేట్ఎదుట సంజయ్‌ను పోలీసులుప్రవేశపెట్టగా ఈ నెల19 వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించారు. తర్వాత బండి సంజయ్‌ను గట్టి భద్రత మధ్య కరీంనగర్‌కు జైలుకు తరలించారు.

**ఫోన్ అడిగినా సంజయ్ ఇవ్వలేదు: వరంగల్ సీపీ రంగనాథ్**

బండి సంజయ్‌ను తాము మొబైల్ ఫోన్ కావాలని అడిగితే ఇవ్వలేదని నిర్దోషి అయితే ఫోన్ దాయాల్సిన అవసరం ఏముందని వరంగల్ సీపీ రంగనాధ్ అన్నారు. ఫోన్ తెస్తే సగం ప్రశ్నలకు సమాధానాలు దొరికేవన్నారు. ఖచ్చితంగా వాట్సాప్ చాట్, కాల్స్‌ను రికవరీ చేస్తామన్నారు. ప్రశాంత్ పేపర్ పంపాడనే బండి సంజయ్‌ని అరెస్ట్ చేయలేదని వివరణ ఇచ్చారు. బండి సంజయ్ అరెస్టు అంశాన్ని అధికారికంగా ధృవీకరించడానికి బుధవారం మీడియా ముందుకు వచ్చిన సీపీ పేపర్ లీకేజీ అంతా ఓ గేమ్ ప్లాన్‌లా చేస్తున్నారని తెలిపారు. పేపర్‌ను ప్లాన్ ప్రకారం షేర్ చేస్తున్నారని అన్నారు. సోమవారం సాయంత్రం ప్రశాంత్, బండి మధ్య వాట్సాప్ చాట్ జరిగిందన్నారు. ఈ చాట్ మరుసటి రోజు పేపర్లో వచ్చిందన్నారు. ప్రశాంత్‌తో బండి వాట్సాప్ కాల్ కూడా మాట్లాడారు. బండి సంజయ్ డైరెక్షన్‌లోనే లీకేజీ అంతా జరిగిందన్నారు.ఎగ్జామ్స్‌ను రద్దు చేయించాలనే దురుద్దేశ్యం కనిపిస్తోందని సిపి రంగనాథ్ తెలిపారు.మహేష్ ప్రశ్నాపత్రాన్ని బండి సంజయ్‌కు పంపారని, బండి సంజయ్‌కు ఉదయం 11.24 గంటలకు క్వశ్చన్ పేపర్ చేరిందని సీపీ వెల్లడించారు. ఏ2 ప్రశాంత్ ఎమ్మెల్యే ఈటలకు ఉదయం 10.41 గంటలకు పేపర్ పంపాడని సీపీ రంగనాథ్ స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రం పంపాక ప్రశాంత్ 149 మందితో మాట్లాడారని, పేపర్ లీక్‌కు ముందురోజు బండి సంజయ్, ప్రశాంత్ చాట్ చేసుకున్నారని,పథకం ప్రకారమే ఇదంతా జరిగిందని సీపీ తెలిపారు. కమలాపూర్ స్కూల్ నుంచి పేపర్ బయటకు వచ్చిందన్నారు.

**నమోదు చేసిన కేసులు ఇవే..**


1. సెక్షన్ 120 నేరపూరిత కుట్ర
2. సెక్షన్ 420 చీటింగ్
3. సెక్షన్ 447 అక్రమ చొరబాటు
4. సెక్షన్ 505 1 బి ప్రజల్ని భయాందోళనలు గురిచేయడం
5. ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ సెక్షన్ – 4
6. ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ సెక్షన్ 6 నేరపూరిత చర్య
7. ఐటీ యాక్ట్ 66 డి డివైజ్‌ల ద్వారా మోసపూరిత చర్య

**నిందితులు వీరే..**

బండి సంజయ్‌పై ఏ1, ప్రశాంత్ (మాజీ జర్నలిస్టు) ఏ2, గుండబోయిన మహేష్ ఏ3(కేఎంసీలో ల్యాబ్ అసిస్టెంట్, మైనర్ బాలుడు ఏ4, శివ గణేశ్ ఏ5, పోగు సుభాష్ ఏ6, పోగు శశాంక్ ఏ7, దూలం శ్రీకాంత్ ఏ8, పెరుమాండ్ల శ్రామిక్ ఏ9, పోతబోయిన వర్షిత్ ఏ10.

# ఏం జరుగుతోంది?

తరుణ్‌చుగ్ కూడా పార్టీ నేతలతో మాట్లాడి... ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. బండి సంజయ్ అరెస్ట్ గురించి జెపీ నడ్డా, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షాకు కూడా వివరించారని తెలుస్తోంది. కాగా, బుధవారం ఉదయం ఢిల్లీలో బిజెపి హైకమాండ్ భేటీ అయ్యింది. ప్రధాని నరేంద్రమోడీతో పాటు పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో దేశంలోని రాజకీయ పరిణామాలు, పార్లమెంట్ సమావేశాలపై చర్చించారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశం ముగిసిన తర్వాత నడ్డా,అమిత్ షా... ప్రధానమంత్రి మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు,ఎంపీ బండి సంజయ్ అరెస్ట్ అయిన అంశంపై వీరు చర్చించారు. జరిగిన పరిణామాలను ప్రధాని మోడీ అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో మోడీ పర్యటనకు ముందు ఇలా జరగటంపై చర్చించారు. అధ్యక్షులు బండి సంజయ్ అరెస్ట్‌కు కారణాలు ఏంటీ? ఏయే సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు... అరెస్ట్ చేసిన తీరును ప్రధాని మోడీకి నడ్డా,అమిత్‌షా వివరించారు. 8వ తేదీన రాష్ట్రంలో పర్యటించాల్సి ఉన్న క్రమంలో, సభకు ఏర్పాట్లు చేస్తున్న సమయంలోనే రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్ట్ చేయటం తదితర అంశాలను వివరించారు. టెన్త్ హిందీ పేపర్ లీక్ కేసులో బండి సంజయ్‌ను అరెస్ట్ చేసిన తీరు రాజకీయ కుట్రలో భాగంగానే ఉందని మోడీకి నడ్డా వివరించినట్లు సమాచారం. పరీక్ష సమయం పూర్తయ్యే సమయానికి... రెండు గంటల తర్వాత పరీక్ష రాసిన విద్యార్థులు బయటకు వచ్చే సమయంలో పేపర్ లీక్ అయినట్లు పోలీసులు చెప్పటం వెనుక ఉద్దేశం ఏంటనే ప్రశ్నలను జేపీ నడ్డా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ప్రధాని మోడీ సైతం స్పందించినట్లు తెలుస్తోంది. న్యాయపరమైన అన్ని అంశాలను పరిశీలించాలని... బండి సంజయ్‌కు పార్టీ శ్రేణులు అండగా ఉండాలని మోడీ స్పష్టం చేశారని తెలిసింది. రాష్ట్ర నేతలతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ.... పరిస్థితులను తెలుసుకోవాలని అగ్రనేతలకు ఆయన సూచించారని సమాచారం.



సిక్కింలో హిమపాత మృతుల కోసం బుధవారం కొనసాగిన గాలింపు చర్యలు

# కెసిఆర్ దుర్మార్గ పాలనకు ఇది పరాకాష్ట

ఉన్నామన్నారు. కల్వకుంట పాలన రజాకార్ల పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసే వరకు పోరాటంచేస్తామన్నారు. కెసిఆర్ కళ్లలో ఆనందం చూడటం కోసం పోలీసులు ప్రయత్నం చేశారని, కెసిఆర్ కళ్లలో ఆనందం చూడటం కోసం పోలీసులు ప్రయత్నం చేస్తున్నారని కల్వకుంట్ల కుటుంబం మెప్పుపొందడం కోసం విపక్షాలను వేధిస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ పరిపాలనా వైఫల్యాలను బిజెపి ప్రశ్నిస్తోందని, అందుకే ఆ పార్టీ కుట్రలు, కుతంత్రాలకు తెగబడుతుందన్నారు. చేతిలో అధికారం ఉందని ఇష్టం వచ్చినట్లు తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. ఈ మధ్య ఓ మంత్రిని చంపేందుకు సుపారి ఇచ్చానని కేసు పెట్టారని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బండి సంజయ్ ఓ టెర్రరిస్ట్‌లా అనేక వాహనాలు మార్చడమే కాకుండా, పలు స్టేషన్‌లు తిప్పి హింసించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉగ్రవాదుల విషయంలోనూ అలా వ్యవహరించారని అన్నారు. ఫాంహౌజ్‌లో ఎమ్మెల్యేల కొనుగోలు కేసు ఏమైందో అందరికి తెలుసునన్నారు. విలేకరులనుకూడా సిఎం కెసిఆర్ వదిలిపెట్టడం లేదన్నారు. గతంలో మీడియా సంస్థలపై నిషేదం విధించిన కెసిఆర్ అన్నారు.

నిందుతుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రశాంత్ బిఆర్ఎస్ నేతలతో సంబంధాలు ఉన్నాయన్నారు. అంటే వారికి కూడా పేపర్ లీక్‌లో ప్రమేయం ఉందా అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తులో చెలగాటమాడుతున్న టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై బండి సంజయ్ పోరాటంచేస్తున్నారని, అందుకే కెసిఆర్ ప్రభుత్వం ఇలాచేస్తుందన్నారు. ప్రజలు, మీడియ, రాజకీయ పార్టీల దృష్టిని మళ్లించడం కెసిఆర్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. అధికారంలోకి రాగానే కెసిఆర్ ధర్నా చౌక్ ఎత్తివేసిన కెసిఆర్ సభలు పెట్టుకోవాలన్న, పాదయాత్ర నిర్వహించుకోవాలన్నా, కోర్టు మెట్లుఎక్కాల్సి వస్తుందన్నారు. ఎంత అణచివేయాలని చూస్తే అంత బాగా బలపడతామన్నారు. రాష్ట్రంలో వచ్చే ప్రభుత్వం మాదే అన్నారు.

## వారం - వర్జ్యం

6-4-2023 గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తె రేవతి
పూర్ణిమ ఉ.09-40; హస్త మ.12-29
వర్జ్యం రా.08-47 ల 10-26
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కర్కాటకం:** నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**సింహం:** భాగస్వామ్య వ్యవహారాలు పరిష్కారం. సామాన్య ధన లాభం.

**కన్య:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. ఉద్యోగంలో ప్రతికూలతలు.

**తుల:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**మకరం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. వాహన ప్రాప్తి.

**కుంభం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక ఒత్తిడికి లోనవుతారు.

**మీనం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. వాహన ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఇక బిజెపి ఆటకట్టు

రెడ్డి కూడా బండి సంజయ్ అనుచరుడని ఇప్పటికే స్పష్టమైందని అన్నారు. లక్షల మంది పిల్లలు భవిష్యత్తు,వారి తల్లిదండ్రులు ఎంత బాధ పడతారో అని కనీస బాధ్యత లేకుండా బండి సంజయ్ ప్రవర్తించాడు అని పేర్కొన్నారు.ప్రశాంత్ అనే వ్యక్తి బండి సంజయ్‌కి ఫోటో తీసిన పేపర్ ఫోన్లో పంపించాడు.బండి సంజయ్ బిజెపి వాళ్లతో 140 సార్లు ఫోన్లో ప్రశాంత్ మాట్లాడారు..బండి సంజయ్ పాత్ర ఉన్నది, పోలీసులు వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని చట్టం తన పని తాను చేసుకుపోతుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు బిజెపి కుట్రలను గమనిస్తున్నారు.

తాండూరులో లీకేజికి పాల్పడ్డ టీచర్ బిజెపి ఉపాధ్యాయ సంఘంలో ఉన్నారు.పదో తరగతి ప్రశ్నాపత్రం వాట్సాప్‌లో ప్రచారం చేసి ప్రశాంత్ బిజెపి కార్యకర్త కూడా బండి సంజయ్ స్పష్టం చేయాలి విద్యార్థుల జీవితాలతో ఆడుకునే వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదు.ముగ్గర్ని ప్రభుత్వ ఉద్యోగులను సర్వీస్ నుండి తొలగించి చర్యలు తీసుకున్నాం...భవిష్యతులో ఎవరు ఇలాంటి సంఘటనలకు పాల్పడ్డ కఠిన చర్యలు ఉంటాయని ఎవరున్నా ఉపేక్షంచబోము అన్నారు. చట్టం ఎవరికైనా ఒక్కటే బండి సంజయ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు.

# కెసిఆర్ పాలనకు ఇక నూకలు చెల్లు

పెరిగిపోతుండడంతో కెసిఆర్ నిరాశ, నిస్పృహ, భయాందోళనకు గురవుతున్నారని, అందుకే ప్రతీకార ధోరణితో వ్యవహరిస్తున్నారు. బిజెపి ఆందోళనలను అణచివేసేందుకు కెసిఆర్ సర్కార్ అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతుందన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా ఉద్దేశ్యాన్ని ఉధృతం చేస్తామన్నారు.

కెసిఆర్, కుటుంబ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఆయనను గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పేపర్ లీకేజీ కేసులో సంజయ్‌కుమార్‌ను ఇరికించడం పెద్ద కుట్ర అన్నారు. ఇది బిజెపిని దెబ్బతీయాలన్న దురాలోచన మాత్రమే అన్నారు. తెలంగాణ ప్రజలు నమ్మరని, అబద్దాల కెసిఆర్ సర్కార్‌కు ప్రజలు బుద్ధిచెప్పే రోజు ఎంతో దూరం లేదన్నారు.

# ఎస్ఎస్‌సి బోర్డు వరుస వైఫల్యాలతో సర్కారుకు అప్రతిష్ట

**నిన్నటి వరకు పేపర్ లీక్.. నేడు కాపీయింగ్**

**ఈ యేడాది వరుసగా రెండు పేపర్లు పరీక్ష మొదలుకాగానే సోషల్ మీడియాలో వైరల్ అయిన వైనం**

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కావస్తున్నా పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎస్ఎస్‌సి బోర్డు వరుసగా వైఫల్యాలు చెందుతుండడం సర్కారుకు అప్రతిష్ట తెచ్చిపెడుతోంది. 2015 నుంచి ఇప్పటి వరకు అనేకసార్లు పదవ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కాగా ఈ సందర్భంగా కొన్ని సార్లు పరీక్షలను సర్కారు రద్దు చేయడం లేదా వాయిదా వేయడం జరిగింది. వీటికి భిన్నంగా ఈ ఏడాది పరీక్షలు మొదలైన తొలిదశలోనే తెలుగు పేపర్ ప్రశ్నా పత్రాన్ని ఒక సర్కారు ఉపాధ్యాయుడు తన సెల్‌ఫోన్ ఆధారంగా మరో ఉపాధ్యాయుడికి పంపడం సంచలనం రేపింది. ఈ ఘటన పరీక్ష ప్రారంభం అయ్యాక జరగడంతో విద్యార్థులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. దీనికి బాధ్యులైన ఇద్దరు ఉపాధ్యాయులను అరెస్టు చేసి జైలుకు పంపగా మరో నలుగురిపై వేటువేశారు. ఈ ఘటన మరువక ముందే వరంగల్‌లో హిందీ పేపర్ ప్రశ్నా పత్రం పరీక్ష మొదలైన కాసేపటికే సోషల్ మీడియాలో వైరల్ కావడం సంచలనం రేపింది. ఈ ఘటనకు ఓ మైనర్ బాలుడు కారణమని తేలగా దీని వెనుక బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సహా ఇంకొందరి హస్తం వుందని పోలీసులు చెబుతూ వారందరిని అరెస్టు చేయడం సంచలనం రేపింది. రాష్ట్రంలో పదవతరగతి పరీక్షలు మరో పది రోజులపాటు జరగనున్నాయి. ఇప్పటి వరకు జరిగిన రెండు పరీక్షలు సర్కారుకు చెడ్డపేరు తేవడం వెనుక విద్యాశాఖ అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లుగా వుంది. ముఖ్యంగా పరీక్షా కేంద్రాలలో సెల్‌ఫోన్ల నిషేధం అమలులో విఫలం కావడం ఒక ఎత్తయితే పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులతో పాటు విద్యాశాఖ సిబ్బందితో వుండే భద్రత అంతా డొల్లగా తేలిపోయింది.

పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లు మొదలుకొని ఇవి పూర్తయ్యే వరకు విద్యా శాఖకు దినదిన గండంగానే వుంటుందనేది విదితమే. ఈ పరీక్షల నిర్వహణ ఒక రకంగా కత్తిమీద సాములా వున్నా విద్యా శాఖ వీటి నిర్వహణలో సవ్యంగా వ్యవహరించడం లేదనే ఆరోపణలు వున్నా యి. ఈ పరీక్షల్లో కాపీని, మాస్ కాపీయింగ్‌ను నివారించేందుకు విద్యా శాఖ అనేక ఏర్పాట్లు చేస్తూన్నా వీటివల్ల ఆశించిన మేర ఫలితాలు రావడం లేదనే విమర్శలు చాలా కాలంగా వున్నాయి. ప్రశ్నా పత్రాల లీక్ అనేది ఈ నాటిది కాకున్నా గతంతో పోలిస్తే టెక్నాలజి అందుబాటులోకి వచ్చిన తరువాత, పోలీసు బలగం పెరిగిన తరువాత కూడా వీటిని విద్యాశాఖ నివారించలేక పోవడం అతిపెద్ద వైఫల్యంగా విద్యావేత్తలు అంటున్నారు. పదవ తరగతి పరీక్షల్లో పేపర్ లీక్ లేదా కాపీయింగ్ అనేది స్మార్ట్ ఫోన్ల వాడకం వల్ల జరుగుతుందనేది తెలిసిందే. సెల్‌ఫోన్ల వల్ల ఇది ఊడల మర్రి తరహాల్లో విస్తరించి మొత్తం పరీక్షల నిర్వహణనే అపహాస్యం చేసే స్థాయికి ఎదిగిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పదవ తరగతి పరీక్షల లీక్ వ్యవహారాన్ని ఒకసారి పరిశీలిస్తే ఇందుకు అనేక అవకాశాలు వున్నాయని చెప్పాలి. కార్పొరేట్ పాఠశాలలు, బడా విద్యా సంస్థలపై ప్రశ్నా పత్రాల లీక్ లేదా కాపీయింగ్ గురించి చాలా కాలంగా ఆరోపణలు వున్నాయి. అనేక పాఠశాలల నిర్వాహకులు తమ విద్యార్థులకు 30 నుంచి 40 మార్కుల ప్రశ్నలను ముందుగానే చెప్పేస్తుంటారని ఆరోపణలు వున్నాయి. ఈ వ్యవహారంపై ఎవరికి ఎలాంటి అను మానం రాకుండా చూడడం నిర్వాహకుల ప్రత్యేకత. ఈ గోల్‌మాల్‌లో ఆయా పాఠశాలలకు ఇన్విజిలేటర్లుగా వుంటున్న అధికారులకు కూడా దండిగా నజరానాలు అందుతున్నాయని ఆరోపణలు వున్నాయి. ఈ గోల్‌మాల్‌ను పూర్తిగా నివారించేందుకు ప్రశ్నా పత్రాల తరలింపులో భద్రతను పెంచడంతో పాటు పరీక్షల కేంద్రాల వద్ద సెల్‌ఫోన్లు, స్మార్ట్ ఫోన్లను నిషే ధించాలని విద్యా శాఖ అనుకుంటున్నా వాస్తవంలో ఇది కార్యరూపం దాల్చడం లేదు. ఈ క్రమంలోనే ప్రశ్నా పత్రాల లీక్ లేదా కాపీయింగ్ రాజ్యమేలుతున్నాయి. వాట్సాప్ పుణ్యమాని ప్రశ్నా పత్రాల లీక్ అంతా క్షణాల్లో జరిగి పోతోందంటే అతిశయోక్తి కాదు. తాండూరులో ప్రభుత్వ నంబర్ 1 పాఠశాలలో సరిగ్గా ఇలాగే జరిగింది. ఇక్కడ ఇన్విజిలేటర్‌గా వున్న బందెప్ప అనే టీచర్ తెలుగు ప్రశ్నా పత్రాన్ని మరో ఉపాధ్యాయుడు సమ్మప్పకు తన సెల్‌ఫోన్ ద్వారా పంపాడు. అయితే ఇదే సమయంలో మరొకరికి పొరపాటున పంపడంతో ఇదికాస్త క్షణాల్లో అనేకమందికి చేరడంతో రచ్చ అయ్యింది. దీని కారణంగా బందెప్ప, సమ్మప్పలను అరెస్టు చేయగా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన నలుగురిపై వేటు వేశారు. ఈ ఘటన వెనుక విద్యాశాఖ నిర్లక్ష్యం వుండడం విశేషం. పరీక్షా కేంద్రాలలో ఉపాధ్యాయులతో పాటు ఇన్విజిలేటర్లు సహా ఎవరూ సెల్‌ఫోన్లు తీసుకుని పోరాదని నిబంధన వున్నా ఇది ఇక్కడ అమలు కాలేదు. ఇక రెండవ ఘటన వరంగల్ వరకు వస్తే ఇక్కడ ఒక ప్రైవేటు పాఠశాలలో ఓ విద్యార్థి హిందీ పరీక్ష రాస్తుండగా బయట నుంచి చెట్టుకొమ్మ ఆధారంగా లోపలికి వచ్చిన ఓ బాలుడు పరీక్ష రాస్తున్న విద్యార్థి నుంచి ప్రశ్నా పత్రం లాక్కుని సెల్‌ఫోన్‌లో ఫోటో తీసుకుని క్షణాల్లో పారిపోయాడని పోలీసుల అభియోగం. అయితే ఇక్కడ భద్రతా వైఫల్యం పూర్తిగా కనిపించింది. బయట నుంచి ఒక బాలుడు చెట్టు కొమ్మ ఆధారంగా పరీక్ష కేంద్రంలోని మొదటి అంతస్తు వరకు రావడం అంటే ఎంతో కొంత సమయం పడుతుంది. ఇంతసేపు ఆ ప్రాంతంలో వున్న పోలీసులు కానీ, విద్యాశాఖ సిబ్బంది కానీ ఈ బాలుడిని గమనించలేదా? అనేది చిక్కు ప్రశ్నగా మారింది. ఇక ఈ బాలుడు పరీక్షా కేంద్రంలో దూకి పరీక్ష రాస్తున్న విద్యార్థి నుంచి ప్రశ్నా పత్రాన్ని లాక్కుని సెల్‌ఫోన్‌లోఫోటో తీసుకుని పారిపోగా అతన్ని పోలీసులు కానీ విద్యాశాఖ సిబ్బంది కానీ వెంటనే ఎందుకు పట్టుకోలేక పోయారనేది మిస్టరీగా వుంది. దీని తరువాత సదరు బాలుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సహా అనేక మందికి పంపినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ గోల్‌మాల్‌లో ఓ మాజీ విలేకరి పాత్ర కూడా వుందని పోలీసులు అంటున్నారు. అయితే పరీక్షా కేంద్రంలో అక్రమంగా వచ్చిన బాలుడిని ముందుగానే పట్టుకుని వుంటే ఈ గోల్‌మాల్‌కు ఆస్కారం వుండేది కాదనడంలో ఎలాంటి అతిశయోక్తి కాదు.

**పరీక్షా కేంద్రాల వద్ద సరైన భద్రత లేదని తేటతెల్లం చేసిన తాండూరు, వరంగల్ ఘటనలు:** ఇక తాండూరు, వరంగల్ ఘటనలను పరిశీలిస్తే పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో భద్రత సవ్యంగా లేదని తేలిపోగా ఇదే సమయంలో పరీక్షా కేంద్రాలలో సెల్‌ఫోన్ల నిషేధం తూతూ మంత్రంగా కూడా అమలవడం లేదని తేటతెల్లం అయ్యింది. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెల్‌ఫోన్లపై నిషేధం విధించడంతో పాటు లాండ్‌ఫోన్లు వుంటే వాటిని వాడుతున్న నిర్వాహకులు ఏ అవసరాలకు వాడుతున్నారనే దానిపై నిఘా వుంచాలని విద్యాశాఖ చాలా కాలం క్రితమే నిర్ణయించినా ఇది సరిగ్గా వరకు అమ లు కాకపోవడం విశేషం. ప్రశ్నా పత్రంలీక్ లేదా కాపియంగ్ అయిన ప్రతీసారి సెల్‌ఫోన్లపై నిషేధం, లాండ్ ఫోన్లపై నిఘా అంశంపై విద్యా శాఖలో చర్చజరుగుతున్నా, పోలీసులు దీనిపై అలా చేస్తాం...ఇలా చేస్తాం...అంటూ చెబుతున్నా కొన్ని రోజుల తరువాత అందరు దీని గురించి మరచిపోతున్నారు. దీని వెనుక బలమైన లా బీయింగ్ వుందని, దీని వెనుక కొందరు పెద్దల హస్తం వుందనే ఆరోపణలు కూడా వున్నాయి. తాజా ఘటనలను తీవ్రంగా పరిగణిస్తామని విద్యా శాఖ, పోలీసుశాఖ అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

## ఢిల్లీ లిక్కర్ స్కాం...సిసోడియాకు మళ్లీ నిరాశ

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో గత ఫిబ్రవరి నెల 26వ తేదీన అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు మళ్లీ నిరాశ ఎదురయ్యింది. సిబిఐ కేసులో ఆయనకు బెయిలు నిరాకరించిన రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం ఈడీ దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులోనూ బెయిలు నిరాకరించడంతోపాటు కస్టడీని పొడిగించింది. మనీలాండరింగ్ కేసులో సిసోడియాకు ఈ నెల 17వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండును రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఢిల్లీ అబ్కారీ విధాన రూపకల్పనలో సిసోడియా కీలక పాత్ర పోషించినట్లు ఈడీ కోర్టుకు తెలిపింది. ఇందులో మనీలాండరింగ్ కోణం వుందని కూడా వెల్లడించింది. ఈ నేపథ్యంలో సిసోడియాకు బెయిలు నిరాకరించిన కోర్టు ఆయన రిమాండును పొడిగించింది.

## టెన్త్ విద్యార్థి ఆత్మహత్య

**ఈతకు వెళ్లి చనిపోయాడా?లేక పరీక్ష బాగా రాయలేదనా!**

**కారణాలపై పోలీసుల ఆరా**

**యాలాల ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** పరీక్ష భాగ రాయలేదనే మనస్తాపంతో ఓ పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్గనూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన మల్‌రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం వెలుగు చూసింది. యాలాల ఎస్ఐ ఎ.అరవింద్,కుటుంబీకుల కథనం ప్రకారం ధారూరు మండలం నాగసముందర్ గ్రామానికి చెందిన కిష్టప్ప,మల్లమ్మల కుమారుడు రమేష్ (16)యాలాల మండలం మల్‌రెడ్డిపల్లిలోని తన పెద్దమ్మ వద్ద ఉంటూ అగ్గనూర్ జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 3వ తేదీ నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్ష మొదటి రోజు 3వ తేదీన రమేష్ గౌతమి పాఠశాలలో తెలుగు పరీక్షకు హాజరయ్యాడు. అదేరోజు తెలుగు పరీక్షా పత్రము లీకేజీ వ్యవహారం బయటపడింది. ఈ క్రమంలో ఇక ముందు జరగబోయే ఇతర సబ్జెక్టుల పరీక్షల స్ట్రిక్ట్‌గా కొనసాగుతాయని ఆందోళన చెందాడు. దాంతో పాటు తెలుగుపరీక్షనూ అంతంత మాత్రంగానే రాశానని ఫెయిల్ అవుతా నని ఆందోళన చెందాడు. ఇదే విషయాన్ని తోటి మిత్రులతో, కుటుంబ సభ్యులతో పేర్కొన్నట్లు తెలిసింది. అదే రోజు తన హాల్ టికెట్ ఇంట్లో వదిలి వెళ్లి పోయాడని ఎస్ఐ.తెలిపారు. సాయంత్రం వరకూ సదరు విద్యార్థి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన విద్యార్థి కుటుంబీకుల యాలాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా స్థానికుల సమాచారంతో సదరువిద్యార్థి రమేష్ ఆకియూస్ లద్దు మృతదేహం బుధవార రం గ్రామ సమీపంలోని రెడ్డి చెరువులో శవమై తేలిందని తెలిపారు. శవాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ.అరవింద్ తెలిపారు. విద్యార్థి బలవన్మరణంలో భిన్న కథనాలు విని పిస్తున్నాయి. ఈతకు వెళ్లి ఈత రాక నీటిలో మునిగి చనిపోయాడా?కేవలం తెలుగుపరీక్ష భాగ రాయలేదనే మనస్తాపమా?లేక మరేదైన బలమైన కారణం చేత ఆత్మహత్య చేసుకున్నాడా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఆందోళన కరంగా ఓటీటీ కంటెంట్ నాణ్యత

**కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్**


**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో కంటెంట్ నాణ్యత అంశం ఆందోళనకరంగా ఉందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాగూర్ అన్నారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు అసభ్యత, దుర్వినియోగాన్ని సృజనాత్మక వ్యక్తీకరణలుగా ప్రచారం చేయకుండా చూసుకునే బాధ్యతను కలిగి ఉన్నాయని చెప్పారు. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ తదితర వాటిలో శిక్షణ వంటి కార్యకలాపాల విషయంలో భాగస్వామ్యం కల్పించే అంశంపై అమెజాన్‌తో బుధవారం సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఠాగూర్ మాట్లాడుతూ ఎంగేజ్‌మెంట్ లెటర్‌లో అమెజాన్ ఇ కామర్స్ వెబ్‌సైట్‌లో భారతదేశ సంస్కృతిని పట్టికట్టడం ద్వారా భారతీయ వారసత్వాన్ని ప్రోత్సహించడం, అమెజాన్ మ్యూజిక్, అలెక్సాల్లో భారతీయ సంగీతాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలు కూడా ఉన్నాయన్నారు. టాలెంట్ డెవలప్‌మెంట్ కాంపోనెంట్‌లో భాగంగా అమెజాన్ ప్రైమ్ వీడియో స్కాలర్‌షిప్‌లను స్పాన్సర్ చేస్తుందని తెలిపారు. అలాగే ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను రూపొందించడం, ఎఫ్‌టీఐఐ, ఎస్ఆర్ఎఫ్‌టీఐ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను అందిస్తుందని చెప్పారు. ఎవిజి ఎక్స్ఆర్‌ఓడిని భాగస్వామ్యంతో నైపుణ్యాన్ని పెంపొందించే కార్యకలాపాలను చేపడుతుందని పేర్కొన్నారు. మీడియా, వినోద పరిశ్రమ కోసం విద్యా సంస్థల్లో భారతీయ, అంతర్జాతీయ వెబినార్ల ప్రముఖులచే మాస్టర్ క్లాసులు నిర్వహిస్తుందని, విజేతల ప్రతిభను మెరుగుపరిచే కార్యక్రమాలను ప్రారంభిస్తుందన్నారు. ప్రభుత్వ,ప్రధానమంత్రి ప్రసంగాలు, జాతీయప్రాముఖ్యత కలిగిన ముఖ్య సంఘటనలు, ప్రజా ప్రయోజన ప్రచారాలు సంబంధించినకంటెంట్, రోజువారీవార్తల బులెటిన్‌లు అలెక్సా, అమెజాన్ మ్యూజిక్ ద్వారా ప్రసారం చేయబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో బాలీవుడ్‌కు చెందిన సినీ నటుడు వరుణ్‌ధావన్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునందన్‌ను అడ్డగించిన పోలీసులు

**శామీర్‌పేట పిఎస్‌కు తరలింపు**

**సంజయ్ అరెస్టును ఖండించిన రఘునందన్**

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి),ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అరెస్ట్ చేసి యాదాద్రి-భువనగిరి జిల్లా బొమ్మలరామారం పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్తున్నారన్న సమాచారంతో బిజెపి ఎమ్మెల్యే ఎం.రఘునందన్‌రావు బొమ్మలరామారం పిఎస్‌కు చేరుకోవటంతో ఆయనను పోలీసులు అక్కడ అడ్డుకుని శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బుధవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు ఆయనను పోలీసులు అరెస్ట్ చేసి తీసుకువచ్చారు. కొన్ని గంటల పాటు ఆయనను శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచారు. ఆ తరువాత ఎమ్మెల్యేను మధ్యాహ్నం తరువాత పిఎస్ నుంచి పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పరీక్షా కేంద్రాల వద్ద తనిఖీలు ముమ్మరం చేసి సెల్‌ఫోన్లు లోపలికి తీసుకెళ్లకుండ చూడాలని అన్నారు. విద్యాశాఖ మంత్రి పరీక్షా కేంద్రాల తనిఖీ విషయంపై అధికారులతో సమీక్షించాలని, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ఎవరైనా సెల్‌ఫోన్లు పరీక్షా కేంద్రంలోపలికి తీసుకువెళ్లే కుండా



శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులు బందోబస్తును పరీక్షా కేంద్రాల వద్ద పెంచాలని అన్నారు. లక్షలాది మంది విద్యార్థుల పరీక్షలు రాస్తున్నారని రాజకీయం చేయటం సరికాదని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బిజెపి నాయకులను అణచివేయాలని చూస్తే పైకి వస్తామన్నారు. తొందరపడి పోలీసులు తప్పుడు కేసులు పెట్టవద్దని, రాజ్యాంగం పట్ల అవగాహన అవసరమని ఆయన అన్నారు. కోర్టులను తాము గౌరవిస్తామని, బిజెపి నాయకులను అన్యాయంగా ప్రభుత్వం అరెస్ట్‌లు చేస్తుందని, న్యాయం మావైపే ఉంటుందని ఎమ్మెల్యే రఘునందన్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో పాటు పలువురు బిజెపి నాయకులు కూడ ఉన్నారు. విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయాలని కోరుకుంటున్నట్లు ఆయన సూచించారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు ఎమ్మెల్యే రఘునందన్‌రావును పోలీసులు తీసుకువచ్చారన్న సమాచారంతో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి. విక్రమ్‌రెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు శైర యాదగిరి, పలువురు బిజెపి నాయకులు కూడ చేరుకున్నారు.

## పెంబర్తి వద్ద బండిని తరలిస్తున్న కాన్వాయ్‌ని అడ్డుకున్న బిజెపి లీడర్లు

**లాఠీచార్జి చేసిన పోలీసులు**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లా పెంబర్తి వద్ద హిందీ ప్రశ్నపత్రం లీకైన వ్యవహారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్టుచేసి జనగామ మీదుగా తరలిస్తున్న క్రమంలో పెంబర్తి వద్ద కాన్వాయ్‌ను బీజేపీ నాయకులు అడ్డగించడంతో ఉద్రిక్తత నెలకొంది. పదో తరగతి పరీక్షల హిందీ ప్రశ్న పత్రం మంగళవారం లీకైన వ్యవహారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని నిందితుడిగా పేర్కొన్న పోలీసులు కరీంనగర్‌లోని ఆయన నివాసం నుంచి అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేశారు. అనంతరం ఆయనను యాదాద్రి జిల్లా బొమ్మల రామావరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కమలాపూర్ పోలీసులు ఆయనపై పలు కేసులు నమోదు చేశారు. ఈసందర్భంగా పోలీసులు ఆయనను భువనగిరి జిల్లా జడ్జి నివాసంలో హాజరు పర్చడానికి వెళ్లిన సమయంలో ఇద్దరు న్యాయమూర్తులు సెలవులో ఉన్నారని తెలుసుకుని వరంగల్ తరలించే ప్రయత్నంలో బండిసంజయ్‌ని పోలీసుల హైడ్రామాలో భాగంగా జనగామ జిల్లా పెంబర్తి వద్ద వేరే వాహనంలోకి తరలించే క్రమంలో అదేసమయంలో బండిసంజయ్‌ను పోలీసులు వరంగల్ తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న బీజేపీ నాయకులు అక్కడే వేచి ఉండి అడ్డుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో పోలీసులు, బీజేపీ నాయకుల మధ్యకొంతసేపు తోపులాట జరగడంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. దీంతో రెచ్చిపోయిన పోలీసులు బీజేపీ నాయకులపై లాఠీ చార్జి చేసి చెదరగొట్టి బండిసంజయ్‌ని జనగామ నుంచి లింగాలఘణపురం మండలం పరిధి నెల్లుట్ల, కుందారం, చీటూరు మీదుగా పాలకుర్తికి తరలించారు. పాలకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించి తరలిస్తున్న క్రమంలో పాలకుర్తికి చెందిన బీజేపీ నాయ కులు పోలీస్ కాన్వాయ్‌ని అడ్డుకునేందుకు యత్నించారు.

దీంతో పోలీసులు బీజేపీ నాయకులు, కార్యకర్తలను చెదరగొట్టి బండి సంజయ్‌ని అక్కడినుంచి పటిష్ట పోలీసు భద్రత నడుమ పోలీసు వాహనాల్లో జఫర్‌గడ్ మీదుగా హన్మకొండ వైపుకు తరలించారు.

## బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను అడ్డుకున్న మేడ్చల్ పోలీసులు

**మేడ్చల్, ఏప్రిల్ 5. ప్రభాతవార్త:** మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను పోలీసులు అరెస్టు చేసేందుకు ప్రయ్నత్నించగా తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. 10వ తరగతి పరీక్ష పేపర్ లీకేజ్ విషయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాత్ర ఉందంటూ పోలీసులు అరెస్టు చేసిన విషయంలో బిజెపి నాయకులు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన సంఘతి తెలిసిందే, కాగా పోలీసులు బిజెపి పార్టీ ముఖ్య నాయకులను ముందస్తు అరెస్టు కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ పరిధిలోని ఈటల రాజేందర్ ఇంటి వద్ద ఆయనను అరెస్టు చేసేందుకు మేడ్చల్ పోలీసులు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇంటి నుండి బయలుదేరి పార్టీ కార్యాలయానికి ఈటల వెళుతుండగా ఆయనను వెంబడించి రోడ్డు మద్యలో అడ్డుకుని మేడ్చల్ ఎస్ఐ రఘురాంతో పాటు మరో ఎస్ఐ నిలిపేందుకు ప్రయత్నించారు. దీంతో కొంతదూరం వెళ్లిన ఈటల రాజేందర్ ఒక్కసారిగ కోపోద్రేక్తుడై ప్రశాంతంగా వెళుతున్న తనను ఎందుకు అడ్డుకుంటున్నారని, నన్ను అడ్డుకునే హక్కు మీకు ఎక్కడిదని, పోలీసులు దౌర్జన్యానికి దిగుతున్నారని వారిపై ధ్వజమెత్తారు. సంబంధం లేని విషయాల్లో



పోలీసులు కావాలని బిజెపి నాయకులపై దౌర్జన్యానికి పాల్పడటం తగదని అన్నారు. వారి మధ్యన వాగ్వివాదం జరుగుతున్నసమయంలో అక్కడికి సీఐ రాజశేఖర్‌రెడ్డి చేరుకోగా పోలీసులకు తాను ఎప్పుడు సహకరిస్తూంటానని కాని రోడ్డు మద్యన ఇలా వాహనాన్ని అపి ఆడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన సీఐని ప్రశ్నించారు. అందుకు సీఐ ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు తాము మీ వద్దకు వచ్చామని ఇందులో తమ స్వంత ప్రయోజనాలకు కాదని సమాదానమిచ్చారు. కాగా తాను పార్టీ కార్యాలయానికే వెళుతున్నానని, అవసరమనుకుంటే మీరు తన వెంట రావాలని అనగా మేడ్చల్ ఎస్ఐ ఈటల కారులో కూర్చుని అక్కడి నుండి వెళ్లారు.

## 8న బీబీనగర్ ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన

**రూ.1336 కోట్ల వ్యయంతో భవనాల నిర్మాణం**



ఎయిమ్స్ నిర్మాణ సముదాయాలను వివరిస్తున్న డైరెక్టర్ బాటియా

**బీబీనగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో గల ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(ఎయిమ్స్) భవన సముదాయ నిర్మాణ పనులకు ఈ నెల 8న ప్రధాని నరేంద్ర మోడీ శంకస్థాపన చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ఈ నెల 8న హైదరాబాద్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి భవనాల నిర్మాణపనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ॥డా॥వికాస్ బాటియా విలేకర్ల సమావేశంలో తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణకు తలమానికంగా మారనున్న ఎయిమ్స్ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 26 బహుళ అంతస్తుల నిర్మాణాలు ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ప్రధాన మంత్రి స్వస్త్య సురక్ష యోజన పథకం ద్వారా దేశంలోని ప్రజలందరికీ ప్రాంతీయ అసమానతలు లేని సరసమైన విశ్వాస నీయమైన నాణ్యమైన వైద్య విద్య కోసం సౌకర్యాలను పెంపొందించడమే ప్రధాన మంత్రి స్వస్త్య సురక్ష యోజన పథకం ముఖ్య లక్ష్యమన్నారు. పిఎంఎస్ఎస్‌వై పథకం ద్వారా ఇప్పటి వరకు 22 కొత్త ఎయిమ్స్ ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు. వీటిలో 15 ఎయిమ్స్‌లు, 2014 నుంచి ఆమోదించబడినట్లు తెలిపారు. ఈ 15 ఎయిమ్స్‌లు కార్యకలాపాలు ప్రారంభించేందుకు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ 201 ఎకరాల స్థలంలో రూ.1365.95 కోట్లు కేటాయించనున్నారు. 720 పడకలతో హాస్పత్రి కాంప్లెక్స్ వంద సీట్లతో మెడికల్ కాలేజ్, 60 సీట్లతో నర్సింగ్ కాలేజి, 30 పడకలతో ఆయుష్ బ్లాక్ రెసిడెన్షియల్ ఉన్నట్లు తెలిపారు. సిబ్బంది వసతి యూజీ పిజి విద్యార్థులకు హాస్టల్ వసతి నైట్ షెల్టర్ గెస్ట్ హౌజ్, ఆడిటోరియం, కమ్యూనిటి సెంటర్ తదితరాల నిర్మాణాలు జరపనున్నారు. కార్డియాలజీ, న్యూరాలజీ, ఎండ్రోక్రినాలజీ నె ఫ్రాలజీ రేడియాలజీ 17 సూపర్ స్పెషాలిటీల్లో అధిక నాణ్యత గల కేసులను అందిస్తుంది. ఇన్స్టుట్యూట్ క్యాన్సర్‌కు ముందస్తు చికిత్సను కూడా అందిస్తుందని తెలిపారు. ఇంటెన్సీ కేర్ యూనిట్ ఎమర్జెన్సీ యూనిట్ 16 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, దయాగ్నస్టిక్ లాబోరేటరీ బ్లడ్ బ్యాంక్ పార్మసీ తదితరాఉ కలిగి ఉంటాయని తెలిపారు. ఎయిమ్స్ సంస్థ కమ్యూనిటి ఔట్రీచ్ కార్యక్రమాల ద్వారా సుదూర ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రంలోని వెనుకబడిన జనాభాకు చేరువవుతుందని తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ తెలంగాణ ప్రజలకు వారి ఇంటి వద్దకే సమగ్ర నాణ్యమైన సంపూర్ణమైన తృతీయ సంరక్షణ ఆరోగ్య సేవలను అందించడంలో ఒక ముఖ్యమైన వైలురాయని తెలిపారు. ఎయిమ్స్ భవన నిర్మాణ శైలిని పవర్ ప్రజెంటేషన్ ద్వారా విలేకర్లకు వివరించారు. ఎయిమ్స్‌తో పాటు ఆయుష్ భవనాన్ని కూడా నిర్మిస్తున్నామని, హోల్లోపతితో పాటు ఆయుష్మాన్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతోంది

**బిజెపి కోర్ కమిటీ సభ్యులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతూ నియంత ధోరణితో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌ను అరెస్టుచేశారని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్, కోర్ కమిటీ సభ్యులు మండిపడ్డారు. బండి సంజయ్ అరెస్టు అనంతరం ఆ పార్టీ కోర్ కమిటీ సభ్యులతో తరుణ్‌చుగ్ వర్చువల్‌గా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి లక్ష్మణ్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, బిజెపి కోర్ కమిటీ సభ్యులు, పార్లమెంటు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కోర్ కమిటీలో సభ్యులు మాట్లాడుతూ బండి సంజయ్ సంజయ్‌ని అప్రజాస్వామికంగా అరెస్టు చేశారని, దానిని బిజెపి కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటామని ఎలాంటి బెదిరింపులకు దాడులకు భయపడేది లేదని, రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గురువారం అన్ని పోలింగ్ బూత్‌లలో ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. పార్టీ నాయకులందరూ ముక్తకంఠంతో బిఆర్ఎస్ ప్రభుత్వ నియంత ధోరణి, నఅప్రజాస్వామిక చర్యలకు ప్రజల మద్య తీసుకుని వెళ్తామని, ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటంలో ఉధృతంలో చేస్తామన్నారు. పరీక్ష పత్రాలు లీక్ కావడంతో 30 లక్షల మంది నిరుద్యోగుల యువత భవిత అంధకారంలోకి నెట్టిందని, పదో తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వ అసమర్థంచర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం దిశగా పయనిస్తూ నిస్సాహాయ స్థితిలో బిజెపిని కార్యకర్తలను నాయకులను టార్గెట్ చేస్తూ భయాందోళన గురి చేయాలని తద్వారా బిఆర్ఎస్ పార్టీ లబ్ది పొందాలన్న ఆలోచన ఉందన్నారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయం అన్నారు.

## బండి సంజయ్ అరెస్టు దుర్మార్గం

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**

**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సం జయ్ కుమార్ అరెస్టు దుర్మార్గం అని, ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. బండి సంజయ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, త్వరలో ఆ పార్టీని బొంద పెడతారన్నారు. జాతీయ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడని లేకుండా అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. బండి సంజయ్‌ను తక్షణమే విడుదల చేయాలని, ధర్మం గెలుస్తుందని, బండి సంజయ్‌కి ఎలాంటి హాని జరిగిన ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఇది ఖచ్చితంగా కక్ష సాధింపు చర్యలే అన్నారు.

## రైతుబజార్లలో రూ.5కే భోజనం

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** తెలంగాణలోని రైతు బజార్లు, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో 5 రూపాయల భోజన సౌకర్యం కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించిన విధి విధానాలను త్వరలో ఖరారు చేయనుంది. ప్రధానంగా రాష్ట్రంలో 192 ప్రధానమైన వ్యవసాయ మార్కెట్ యార్డులు, 87 ఉపయార్డులు ఉండగా, వీటిలో వ్యవసాయ పంటల మార్కెటింగ్ సీజన్ సమయంలో ప్రతీ రోజూ దాదాపు 10 వేల మంది వస్తుంటారు. వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేందేందుకు రైతులు, వాటిని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు వ్యవసాయ మార్కెట్ యార్డులకు వస్తుంటారు. అయితే ఈ యార్డుల్లో ఎక్కడా భోజన సౌకర్యాలు లేవు. ఈ నేపథ్యంలోరాయితీపై 5 రూపాయలకే భోజన సౌకర్యం కల్పించాలని మార్కెటింగ్ శాఖ ప్రతిపాదించింది.

## మహారాష్ట్ర శివసేన పార్టీ నేత దిలీప్ గోరే బిఆర్ఎస్‌లోకి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్5:** మహారాష్ట్ర నుంచి బిఆర్ఎస్‌లోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. మహారాష్ట్ర శివసేన పార్టీకి చెందిన కీలక నేత పార్టీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకున్నది. మహారాష్ట్ర బీడ్ జిల్లాకు చెందిన దిలీప్ గోరె, బుధవారం నాడు ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆధినేత ఆహ్వానించారు. దిలీప్ గోరే బీడ్ మున్సిపల్ మేయర్‌గా గతంలో పనిచేశారు. ప్రస్తుతం శివసేన పార్టీ బీడ్ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. వీరికి ఆ ప్రాంతంలో రాజకీయంగా గట్టి పట్టువుంది. వీరితో పాటు... మహారాష్ట్ర చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,విద్యాధికుడు శివరాజ్ జనార్ధన్‌రావు భంగర్, బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యారు. వీరితో పాటు పలువురు బిఆర్ఎస్‌లో చేరారు. చేరికల సందర్భంగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మహారాష్ట్ర బిఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ జాదవ్ తదితరులు ఉన్నారు.

## విగ్రహం ఏర్పాటును కూడా పాలిటిక్స్ చేస్తున్నారు

**కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు**

**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటులో కూడా పాలిటిక్స్ చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా పంజగుట్టలో తొలగించిన అంబేడ్కర్ విగ్రహం స్థానంలో కొత్త విగ్రహం పెట్టాలని పోరాటం చేసామన్నారు. విగ్రహం పెట్టేందుకు ప్రభుత్వం స్పందించకుంటే హైకోర్టు ద్వారా అనుమతి తీసుకుని వచ్చామన్నారు. కోర్టు తీర్పు అమలు చేయకపోతే మంత్రి కెటిఆర్‌ను విజ్ఞప్తి చేస్తే,మే నెలలో విగ్రహం పెట్టుకునేందుకు అనుమతి ఇచ్చారన్నారు. నిన్నటి వరకు అంబేడ్కర్ విగ్రహం పట్టించుకోని బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఆగమేఘాల మీద విగ్రహం పెడుతున్నారన్నారు.

విగ్రహ ఏర్పాటులో కూడా రాజకీయం చేస్తున్నారని, నేను తెచ్చిన విగ్రహం ఎందుకు పంజాగుట్టలో పెట్టనివ్వడం లేదన్నారు. మేము అడిగితే అనుమతి ఇవ్వని జిహెచ్ఎంసి, బిఆర్ఎస్ నేతలకు అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు పేరు వస్తుందని బిఆర్ఎస్ కుట్రపన్నారని, నాకు మాట ఇచ్చి నన్ను అమానించారన్నారు.

పాతబస్తీ మదీనాలో అంబేడ్కర్ విగ్రహం పెట్టేందుకు అనుమతి ఇవ్వాలని, దీని కోసం మంత్రి కెటిఆర్‌కు లేఖ రాస్తానన్నారు.

వార్త

ప్రతిభ పుట్టుకతో వస్తుందే కాని బోధన ద్వారా అలవడదు.

-డ్రైడెన్

# ట్రంప్ మరో రికార్డు!


అమెరికా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఆ దేశమాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అగ్రనేత డొనాల్డ్‌ట్రంప్ అరెస్టు కావడం ప్రపంచవ్యాప్తంగా చర్చకు తెరలేపింది. ప్రధానంగా అమెరికా రాజకీయాల్లో ఈ సంఘటన సంచలనం సృష్టిస్తున్నది. 2016లో హష్ మనీ చెల్లింపుల కేసులో ఆయన అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ప్రపంచమంతటి దృష్టిని ఆకర్షించిన ఈ సంచలనాత్మక కేసులో న్యూయార్క్ మన్‌హటన్‌లోని కోర్టు ముందు అమెరికా కాలమాన ప్రకారం మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో న్యాయమూర్తి మెర్చన్ ఎదుట న్యాయవాదులతో కలిసి హాజరయ్యారు. ఆయనపై నమోదైన నేర అభియోగాలను న్యాయమూర్తి చదివి వినిపించగా ఆ మొత్తం ముప్పైనాలుగు అభియోగాలన్నింటిలోనూ తాను దోషిని కాదని, న్యాయమూర్తికి ట్రంప్ విన్నవించారు. దాదాపు ఒకటిన్నర గంట సమయంలోనే ట్రంప్ టవర్ నుంచి భారీ కార్ల ర్యాలీతో ఆయన చేరుకోగానే పోలీసులు అరెస్టు చేసి అటార్నీ కార్యాలయంలోకి తరలించారు. ఫింగర్‌ప్రింట్ ఫొటోలను తీసుకొని ఆ తర్వాత కోర్టు హాలులోకి తరలించారు. సాధారణంగా ఇలాంటి విచారణలో నిందితులకు సంకెళ్లు వేసి కోర్టుకు తరలిస్తారు. అయితే మాజీ దేశాధ్యక్షుడు విషయంలో ఈ నిబంధనలకు సడలింపు ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో ట్రంప్ అరెస్టు అవుతున్నట్లు దృష్ట్యా న్యూయార్క్‌లో హైఅలర్ట్ ప్రకటించడమేకాక మన్‌హట్‌లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అనేక కీలక ప్రాంతాల్లో బారికేడ్‌లను ఏర్పాటు చేసి రాకపోకలను స్తంభింపచేశారు. మరోవైపు రిపబ్లికన్లు భారీ ఎత్తున కోర్టు సమీపంలో పార్కు వద్దకు చేరుకొని ట్రంప్‌కు మద్దతుగా నినాదాలు ర్యాలీలు నిర్వహించారు. ఈ కేసుకు ఒకటిన్నర దశాబ్దంపైగా చరిత్రఉందని చెప్పొచ్చు. 2006లో నెవెడాలో సెలబ్రెటీగోల్ఫ్ టోర్న మెంట్ సందర్భంగా శృంగార తార స్టార్మి డేనియల్స్ ట్రంప్‌ను మొదటిసారిగా కలుసుకుంది. ఆ పరిచయాన్ని పురస్కరించుకొని 2007లో టివీషోలో పాత్రకోసం లాస్‌ఎంజిల్స్‌లోని తన బేవర్లీహిల్స్ ఇంట్లోకలవాలని ట్రంప్ కోరినట్లు 2011లో ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డేనియల్ వెల్లడించింది. అయితే ఈ అక్రమ సంబంధాన్ని బయట పెట్టకుండా ఉండేందుకు ట్రంప్ ఒక న్యాయవాది ద్వారా లక్షాముప్పైవేల డాలర్లు డేనియల్‌కు చెల్లించి ఒప్పందం చేసుకున్నారు. 2016లో అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన తర్వాత ఈ విషయం కొంతమేరకు వెలుగుచూసింది. 2018 ఫిబ్రవరిలో డేనియల్‌కు తన సొంత డబ్బు చెల్లించినట్లు ఇందులో ట్రంప్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆ న్యాయవాది ప్రకటించారు. కానీ ఆ తర్వాత మన్‌హటన్ ఫెడరల్ కోర్టులో ఈ న్యాయవాది నేరాన్ని అంగీకరించడంతో ఆయనకు మూడేళ్ల జైలుశిక్ష పడింది. 2023లో గ్రాండ్‌జూరీ ఎదుట ట్రంప్ అనైతిక ఒప్పందాలపై ఆధారాలు సమర్పించారు. మార్చిలో తమ ఎదుట హాజరు కావాలని గ్రాండ్‌జూరీ ఇచ్చిన ఆదేశాలను ట్రంప్ తిరస్కరించడంతో ప్రస్తుతం కోర్టులో లొంగిపోయి అరెస్టు అయ్యారు. ఆతర్వాత విడుదల అయ్యారు. మొత్తం మీద ఈ కేసు వ్యవహారం అటు ట్రంప్‌కే కాక రిపబ్లికన్ పార్టీకి కూడా కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పొచ్చు. ఇప్పుడే కాదు ఆయన అధ్యక్షుడు అయినప్పటి నుంచి రకరకాల నిర్ణయాలు, విచిత్రవిన్యాసాలతో ఆయన ఎన్నోసార్లు వివాదాల్లోకెక్కారు. ఆయన అధ్యక్ష కాలం మరో ఐదురోజుల్లో ముగుస్తుందన్న తరుణంలో ఆ దేశపు చట్టసభ ఆయనపై అభిశంసన తీర్మానానికి ఆమోదించింది. ఆ తర్వాత 2021 నవంబరులో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పరాజయంపాలయ్యారు. అయితే ఎన్నికల ద్వారా జరిగిన ఈ ప్రక్రియను తోసిపుచ్చుతూ తానే విజయం సాధించినట్లు ట్రంప్ తనకుతానుగా ప్రకటించుకున్నారు. ఓట్లు లెక్కింపు సమయంలో కూడా అనేక ఆటంకాలు సృష్టించాడు. అవన్నీ విఫలమై కొత్త అధ్యక్షుడి ఎన్ని కను లాంఛనప్రాయంగా ప్రకటించడానికి ఆదేశ ప్రజాప్రతి నిధుల సభ సమావేశమైనప్పుడు అరాచకాన్ని ప్రోత్సహిం చారు. అమెరికన్ చట్టసభల భవనం క్యాపిటల్ హిల్‌లోకి వేలసంఖ్యలో ట్రంప్ అభిమానులు చొరబడి బీభత్సం సృష్టించడంతో ట్రంప్‌కు తలవంపులు తెచ్చాయని చెప్పొచ్చు. అందులో ఈయనే ప్రోత్సహించారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ దుశ్చర్యను ఎందుకోఏమోకానీ ఎంతో క్రమశిక్షణ, మరెంతో సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక ఆయుధాలతో సుశిక్షితులు అనుకున్న అమెరికన్ రక్షణ దళాలు కూడా నిరాయుధమైన ఆందోళనకారులని నిలువరించలేక చేతులెత్తడం ట్రంప్‌పై వస్తున్న ఆరోపణలకు బలంచేకూర్చాయి. అంతేకాదు నాగరికత గురించి పౌరుల క్రమశిక్షణ గురించి పాలనా వ్యవస్థలో పారదర్శకత గురించి యావత్ ప్రపంచానికి పాఠాలు చెప్తున్నామని విర్రవీగే అగ్రదేశంలోనే చట్టసభలో భవనంలోకి అరాచకశక్తులు ప్రవేశించి దాడిచేసి గౌరవ సభ్యులు అందరూ భయాందోళనలతో తలదాచుకోవాల్సిన దుస్థితి పట్టడం అత్యంత దురదృష్టకరం. ఇదేకాదు ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమెరికన్ రాజకీయాల్లో విలువలు అడుగంటాయనే ఆరోపణలను కూడా తోసిపుచ్చలేం. అనిశ్చితమైన విధానాలతో రోజుకో నిర్ణయాలతో ఆయన సాగించిన పాలన ముఖ్యంగా అమెరికాకు వలస వచ్చి ఉద్యోగాలు చేసుకునేవారిని అనిశ్చిత పరిస్థితిలోకి నెట్టివేశాయి. వీటన్నింటికంటే మించి కరోనా సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ఆయనకే కాదు ఆ పార్టీని కూడా అప్రతిష్టపాలు చేశాయనే చెప్పొచ్చు. మొత్తం మీద మాజీ అధ్యక్షుడుగా అరెస్టు అయి ట్రంప్ రికార్డు సృష్టించారు.

పరిపాలనను అతికొద్దిమంది చేతులలోను, శాసన నిర్మాణాన్ని అతి ఎక్కువ మంది చేతుల్లోను ఉంచరాదు.



చార్లెస్ ఇ. హ్యూబ్స్

ప్రజలు మంచి పనులు చేయడానికి సులభంగానూ, చెడు పనులు చేయడానికి క్లిష్టంగానూ ఉండేదే మంచి ప్రభుత్వం.



గ్లాడ్‌స్టన్

## ప్రజావాక్కు

### మంత్రి అసత్య ప్రచారం!

ధరలు మన రాష్ట్రంలోనే కాదు దేశమంతా పెరిగాయని మంత్రి ధర్మాన చెప్పడం ప్రజలను మోసంచేయడమే. మన రాష్ట్రంలో పన్నుల భారం భారీగా పెంచారు. తత్ఫలితంగా ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో మరింత పెరిగాయి. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌లపై వాట్ భారీగాపెంచడంతో పక్కరాష్ట్రాల కంటే అధికంగా ఉన్నాయి. అలాగే బస్, విద్యుత్ ఛార్జీలు కూడా భారీగా పెంచారు. పెట్రోల్, డీజిల్‌పై రాజధాని రోడ్, సెస్ విధించి వసూలు చేస్తున్న సుంకాలు కూడా దారిమళ్లిస్తున్నారు. ఇసుక, మద్యం ధరలు గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మంత్రి గ్రామీణ ప్రజలకు వాస్తవాలు తెలియవని మభ్యపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం. ఇలా రాజధాని నుంచి ప్రతి విషయంలో మోసపు మాటలు చెప్పే అధికారం కైవసం చేసుకున్నారు. ప్రజలు ప్రశ్నించడం మొదలెట్టేసరికి బెదిరింపులకు దిగారు. రానున్న ఎన్నికల్లో ప్రజలచేతిలో భంగపాటు తప్పదు.

-జి.భారతీయదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### పక్షుల దాహం తీర్చుదాం

ఈ వేసవి కాలంలో ఎండలు ముదిరి విపరీత స్థాయిలో ఎండలు కొడుతున్నాయి. ఫలితంగా భూమి మీద అనేక జీవరాసులు దాహానికి ఆహారానికి తల్లడిల్లుతున్నాయి. ఈ క్రమంలో సంఘజీవిగా మనిషి పక్షులదాహం, ఆకలి తీర్చేందుకు తనవంతు బాధ్యతను నెరవేర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికేఎనేకరకాల పక్షులు అంతరించిపోయాయి. ఎవరి ఇంటి దగ్గర వారు పక్షుల కోసం నీటి పాత్రల్ని ఏర్పాటు చేసి తిండి గింజల్ని చల్లివాటి దాహం, ఆకలితీర్చండి. పక్షుల్ని కాపాడండి.

-ముక్కుపల్లిసాగర్, సిద్ధిపేటజిల్లా

### పనులు పూర్తి చేయాలి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మన ఊరు–మనబడి కార్యక్రమంలో చాలాపాఠశాలలను ఎంపిక చేసి నిధులు మంజూరు చేసింది. స్కూళ్లలో చేపట్టాల్సిన పనులుమాత్రం అక్కడక్కడ పూర్తిగా ఇప్పటివరకూ ప్రారంభించలేదు. కొన్నిచోట్ల మొదలు పెట్టినా త్వరితగతిన పూర్తి చేయడం లేదు. ఈపనుల్లో జాప్యం జరగకుండా వచ్చే వేసవికల్లా రాష్ట్రవ్యాప్తంగా పూర్తయ్యేలా విద్యాశాఖ చర్యలుతీసుకోవాలి. అదేవిధంగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల కోసం డైనింగ్‌హాల్‌ను నిర్మించడం మంచిదే. అయితే చాలా పాఠశాలల్లో బాలికలకు సరైన మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధునాతన టాయిలెట్లు నిర్మించాలి. పారిశుధ్యానికి పెద్దపీట వేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### మందుల ధరలను తగ్గించాలి

కొవిడ్ తర్వాత నిత్యావసర ధరలు ఆకాశానట్టేలా పెరిగి, పేద, మధ్యతరగతి ప్రజల బతుకులుదుర్భరమవుతున్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన ఏప్రిల్ నుంచి మందుల ధరలు ఏకంగా 12.12శాతం పెరుగుతుండడం మరింత బాధాకరం. ఏకంగా 800 మందుల ధరలు పెరిగాయి. కరోనా సమయంలో మందులకు డిమాండ్ పెరిగిందని, ఉచిత వ్యాక్సినేషన్ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చయ్యాయన్న కారణంతో కిందటి సంవత్సరం మందుల ధరలను 10.76శాతం పెంచిన జాతీయ ఔషధ మండలి ఈసారి ఏకంగా 12.12 శాతం వడ్డించింది. జాతీయ ఔషధ ధరల నిర్ణాయక మండలి చరిత్రలో ఔషధ ధరలపై ఈ స్థాయిలో పెంపుదల ఇదే మొదటిసారి. ఈ పెంపు సామాన్య మానవులజీవితాలపై పెను ప్రభావంచూపే నేపథ్యంలోఅత్యవసరమందులధరలపెంపును ఉపసంహరించుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వక్రభాష్యం తగదు!

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసి, ఓటమిపై సమీక్షించుకుంటామంటూనేటిడిపి దిబలుపుకాదు, వాపు. రెండో ప్రాధాన్యత ఓట్లతోనే గెలిచిందంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం విడ్డూరంగాఉంది. వాస్తవానికి అధికార పార్టీ అన్ని రకాల అక్రమాలకు తెరలేపి రానున్న ఎన్నికలకు రిఫరెండం అని ఎన్నికల బరిలోకి దిగారు. వలంటర్ల జోక్యాన్ని ఎన్నికల సంఘం అభ్యంతరం చెప్పినా బేఖాతర్ చేసి దొంగోట్లు చేర్పించడం దగ్గరనుంచి ఆరోక్లాస్, ఏడోక్లాస్ చదివిన మహిళల చేత దొంగ ఓట్లు వేయించారు. బెదిరింపులు, ప్రలోభాలకు లెక్కలేదు. ఇంత అధికారదుర్వినియోగానికి పాల్పడినా అటుకుప్పంలోనూ, ఇటు పులివెందులలో తెలుగుదేశం పార్టీ భారీ ఆధిక్యం లభించిందంటే అధికారపక్షంపై ప్రజల్లో ఏ మేరకు వ్యతిరేకత ఉందో సామాన్యుడికి సైతం అవగతమవుతోంది.

-జి.రామకృష్ణ, ఏలూరుజిల్లా

### పదవుల గౌరవం పోతుంది!

రాష్ట్రంలో మంత్రులు మాట్లాడుతున్న భాష రాయడానికి, ఉచ్చరించడానికి కూడా అనువుగా లేదు. వీరికి సభ్య సమాజం మన గురించి ఏమనుకుంటారో అన్న ఇంగితజ్ఞానం పూర్తిగా లోపించింది. టివిలు వీక్షించాలన్నా, ప్రతికలు చదవాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన దుస్థితి నెలకొంది. విద్యావంతులు కుసంస్కారులు ప్రజాప్రతినిధులు కాకుండా అప్రమత్తం చేయాలి.

-కె.రామయ్య, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వెంటాడుతున్న వైద్య నిపుణుల కొరత!

***ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు అన్నారు. కానీ మనదేశంలో నేడు 140కోట్లు పైబడి జనాభా ఉండగా, వీరిలో దాదాపు 126 కోట్ల మంది ఏదోఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. చాలాబాధాకరం. డయాబెటిస్, థైరాయిడ్, గుండె వ్యాధులు, నీటి, దోమ సంబంధమైన వ్యాధులతో ముఖ్యంగా ఇంకా కరోనా వైరస్‌తో దేశ ప్రజలు అల్లాడుతున్నవేళ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యరంగంపై పెద్దఎత్తున దృష్టిసారించాలి. భవిష్యత్తు భారత్‌కు ఆరోగ్యవంతమైన ప్రజలను అందించడమే ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు బాధ్యత అనిగ్రహించాలి.***



ఐ.ప్రసాదరావు

ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948 ఏప్రిల్ 7వ తేదీన ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం డబ్ల్యూహెచ్‌ఓలో సభ్యత్వం కలిగిన సుమారు 150 దేశాలు జరుపుకుంటాయి. అయితే, ప్రపంచ ఆరోగ్య సంస్థ చేపట్టే అన్ని కార్యక్రమాలు అభివృద్ధి చెందిన దేశాలు అందించే ఆర్థిక సహాయంపై ఆధారపడి ఉంటుంది. కరోనా మూలంగా ప్రపంచ ఆరోగ్యసంస్థపై అసంతృప్తిగా ఉన్న అమెరికా నిధులు సరిగ్గా ఇవ్వకపోవడంతో ఈ డబ్ల్యూహెచ్‌ఓ కార్యక్రమాలు మందగించడం వలన అనేక ఆఫ్రికా, వెనుకబడిన దేశాలకు ఆరోగ్య సేవలు, టీకాలు అందక ఇబ్బంది పడుతున్నాయి. ఈ సంవత్సరం 75 సంవత్సరాల ఉత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రతి దేశం ఆయా దేశాల ప్రజల ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, కార్యక్రమాలు రూపొందించుకుని ముందుకు సాగుతాయి. ఐక్యరాజ్యసమితి రూపొందించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2030 నాటికి అందరికీ ఆరోగ్యం అందిపుచ్చుకుని కదలాలి. అందులో భాగంగా ఈ సంవత్సరం హెల్త్‌ఫర్ ఆల్ అనే థీమ్‌తో ప్రపంచం అంతా జరుపుకుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గైడెన్స్ ప్రకారం ప్రతీ వెయ్యి మంది జనాభాకు ఒక వైద్యుడు ఉండాలి. అయితే మనదేశంలో ప్రతీ 1511 మందికి ఒక వైద్యుడు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా నార్వే, స్వీడన్ వంటి దేశాల్లో ప్రతి వెయ్యి మందికి నలుగురికిపైబడి డాక్టర్లు ఉంటే, మనదేశంలో కేరళ, ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు, గోవా వంటి రాష్ట్రాల్లో నలుగురు డాక్టర్లు మించి ఉండుట శుభపరిణామం. అయితే దేశ వ్యాప్తంగా చూస్తే సామాన్య డాక్టర్లతోపాటు వివిధ రోగనిపుణులు, సర్జన్స్, సదుపాయాలు, బడ్జెట్ కేటాయింపులు, ఆస్పత్రులు, వైద్య కళాశాలల కొరత వెంటాడుతున్నది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వైద్యరంగానికి అతి తక్కువ నిధులు కేటాయిస్తుంది. ఈ 2023 కేంద్ర బడ్జెట్‌లోకేవలం 88,956 కోట్లు మాత్రమే కేటాయించింది. దేశ జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించవలసి ఉండగా కేవలం 2.1శాతం కేటాయించడం గమనార్హం. ప్రతి వ్యక్తిపై కేవలం 2,100 రూపాయలు కేటాయించి చేతులు దులుపుకున్నారు. అదే సమయంలో కేరళలో 9871 రూపాయలు, ఆంధ్రప్రదేశ్‌లో 4967, తెలంగాణలో 4130 రూపాయలు తమ తమ బడ్జెట్లో కేటాయించడం ఆహ్వానించదగినది. 2030 నాటికి మనదేశానికి కావలసిన డాక్టర్లు రెండు మిలియన్ల మంది అని గ్రహించాలి. ఆ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యులను తయారు చేసేపనిలో పడాలి. ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ముఖ్యంగా మన దేశాన్ని వెంటాడుతున్న ప్రధానసమస్యలు అవయవదానం కొరత. వివిధ నిపుణులు, సదుపాయాలు కొరత, దేశవ్యాప్తంగా ప్రస్తుతం వివిధ అవయవాలు కోసం రిజిస్టర్ చేసుకుని, ఎదురుచూస్తున్న వారి సంఖ్య 3.27లక్షలు. అయితే మనదేశంలో గత సంవత్సరం జరిగిన అవయవ మార్పిడి ఆపరేషన్స్ కేవలం 1500. ఇటువంటి పరిస్థితిలో 1994లో తయారు చేసిన ది ట్రాన్స్ప్లంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్‌ను తరువాత 2011లో సవరణ చేసిన ఈ యాక్ట్‌ను గత మార్చిలోకేంద్ర ప్రభుత్వం అనేక సవరణలు చేసి, నిబంధనలు సులభతరం చేయడంద్వారాఇకనైనా ప్రజలు అవయవదానికి ముందుకు వస్తారు అని పేర్కొన్నారు. ఈ సవరణ ద్వారా 18సంవత్సరాలు నిండినవారు, 65 సంవత్సరాలు నిండిన వారు నిర్భయంగా అవయవదానం చేయవచ్చు. అవసరంలో, ప్రాణాపాయంలో ఉన్న వారికి ప్రాణదాతలుగా



మారాలి. ముఖ్యంగా బ్రెయిన్ డెడ్ వారి నుంచి అవయవాలు సేకరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. వారి కుటుంబ సభ్యులను ఎడ్యుకేట్ చేయాలి. ఒక బ్రెయిన్ డెడ్‌వ్యక్తి ద్వారా సేకరించిన అవయవాలు ద్వారా 20మందికి ప్రాణప్రతిష్ట చేయవచ్చు. ఒక సజీవంగా, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ద్వారా సేకరించిన కిడ్నీ, లివర్, ప్రేవులు వంటివి ద్వారా కేవలం ఐదుగురిని మాత్రమే బతికించగలం అని గ్రహించాలి. అయితే మనదేశంలో అవయవాలు భద్రపరిచే సెంటర్స్ వివిధ అవయవాలు మార్పిడి ఆపరేషన్స్‌చేసే డాక్టర్లు అనగా నెఫ్రాలజిస్టు, కిడ్నీ, హార్ట్ ట్రాన్స్ఫర్మిషన్ చేసే నిపుణలైన డాక్టర్లు, ఆస్పత్రులు, ఐసియు సదుపాయాలు నేటికీ అన్ని చోట్ల లేకపోవడం వల్ల విలువైన అవయవాలు దొరక్క లక్షల మంది అకాల మరణం పొందుతున్నారు. ముఖ్యంగా అవయవాలు భద్రపరిచే ఆస్పత్రులు, వైద్యులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో చాలా కొరతగా ఉంది. ప్రస్తుతం ఇటువంటి సదుపాయాలు, అవయవ మార్పిడి ఆపరేషన్స్ నేటికీ నూటికి 80శాతం ప్రైవేట్ ఆస్పత్రుల్లో జరుగుతున్నాయి. ఇవి ధనికులకు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. ప్రస్తుతం కన్ను, కార్నియా మార్పిడి ఆపరేషన్స్ మాత్రమే దేశవ్యాప్తంగా ఎక్కువగా జరుగుతున్నాయి. ముఖ్యంగా నేటికీ మన దేశంలో అవయవదానం పట్ల చాలామందికి పూర్తిగా అవగాహన లేదు అని ప్రముఖ అవయవదాన స్వచ్ఛంద సంస్థ తరచూ చెపుతుంది. ఈ విషయం వాస్తవమే అని అటుప్రభుత్వాలు, ఇటు ప్రజలు ఎంతో తొందరగా గ్రహిస్తే అంతమంచిది. కొన్ని లక్షల మందిని సజీవంగా ఉంచగలం. ముఖ్యంగా ప్రజలు మత మూఢవిశ్వాసాల నుంచి బయటపడాలి. అవయవదానం పట్ల అవగాహన పెంచుకోవాలి. ఈ దిశగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రజలను చైతన్యం చేయాలి. అవయవాలు అవసరం ఉన్న వారికి ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి అవయవాలు అని గ్రహించాలి. ప్రతి సంవత్సరం మనదేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారి సంఖ్య 1,50,000 సకాలంలో వీరి ద్వారా అవయవాలు సేకరించి గ్రీన్ కారిడార్ ద్వారా అవసరమైన వారికి సకాలంలో అందిస్తే కొన్ని లక్షల మంది బతికి బట్టకడతారు అని గ్రహించాలి. అయితే దీనికి అనుగుణంగా ప్రభుత్వాలు ముఖ్యంగా జాతీయ రహదారులు వెంబడి అవయవ సేకరణ కేంద్రాలు, ఐసియు సదుపాయాలు, స్పెషలిస్ట్ డాక్టర్లను ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలి. వేతనాలు ఆకర్షణీయంగా వైద్యులకు ఇవ్వాలి. జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, రీజినల్ కేంద్రాలు ఈ ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా ఇకనైనా అవయవదానంపై దృష్టి కేంద్రీకరించాలి. ప్రభుత్వ రంగంలో వైద్యరంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి. నిధులు కేటాయించాలి. ఖాళీ వైద్యపోస్టులు, కళాశాలల్లో వైద్యసీట్లు త్వరితగతిన పూరించాలి. నూతన వైద్యకళాశాలలు ఏర్పాటు చేయాలి. నర్సింగ్ స్టాఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం ప్రతి 300 మందికి ఒకరు ఉండాలి. కానీ మనదేశంలో ప్రతి 670 మందికి ఒక నర్స్ ఉండుట గమనార్హం. ఇకనైనా ఈ గ్యాప్ పూరించాలి. పేదలకు, మధ్యతరగతి వారు దేశంలో ఎక్కువగా తమ ఆదాయంలో ఎక్కువ శాతం విద్య, వైద్యంపై ఖర్చుపెడుతూ పేదవారిగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఈ రెండు రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. ముఖ్యంగా ఇటీవల మనదేశంలో తయారవుతున్న నకిలీ, నాణ్యత లేని మందులు ఉత్పత్తిపై ఆయా ఫార్మా కంపెనీలపై కఠినచర్యలు తీసుకోవాలి. ప్రజలకు ఆరోగ్య భరోసా ఇవ్వాలి. విదేశాల్లో మన దేశ పరువుపోకుండా చూడాలి. ఇటీవల కాలంలో ఆఫ్రికా దేశాలకు మనదేశం నుంచి ఎగుమతి చేసిన ఐడ్రాప్స్, యూరప్ దేశాలకు పంపిన కొన్ని మందులు నాణ్యత లేవు అని తిరిగి పంపించుట మనకు ఇబ్బందికరమైన అంశంగా సీరియస్‌గానే ప్రభుత్వాలు తీసుకుని, నివారణ చర్యలు చేపట్టాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు అన్నారు. కానీ మనదేశంలో నేడు 140కోట్లు పైబడి జనాభా ఉండగా, వీరిలో దాదాపు 126 కోట్ల మంది ఏదోఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. చాలాబాధాకరం. డయాబిటిస్, థైరాయిడ్, గుండెవ్యాధులు, నీటి, దోమ సంబంధమైన వ్యాధులతో ముఖ్యంగాఇంకా కరోనా వైరస్‌తో దేశ ప్రజలు అల్లాడుతున్నవేళ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యరంగంపై పెద్దఎత్తున దృష్టిసారించాలి. భవిష్యత్తు భారత్‌కు ఆరోగ్యవంతమైన ప్రజలను అందించడమే ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు బాధ్యత అనిగ్రహించాలి. ●

# మహనీయుల ఆశయాలను కొనసాగించాలి



తండ సదానందం

దేశం కోసం మరణించేవారు ఎల్లప్పుడూ జీవించే ఉంటారు అని కామ్రేడ్ భగత్‌సింగ్ అన్నట్లు దేశ అభ్యున్నతి కోసం ప్రజల సంక్షేమం కోసం తమ జీవితాలను సైతం పణంగా పెట్టి నిరంతరం కృషిచేసిన వారు మహనీయులు అవుతారు. వారు స్వప్రయోజనాలు లేకుండా నిస్వార్థంగా తమ శ్వాస ధ్యాస సమాజ ప్రగతి కోసం, అణగారిన వర్గాల కోసం, వారి హక్కులసాధన కోసం బాధితుల పక్షాన నిలబడి గొంతెత్తి సమన్యాయం సామాజిక న్యాయం జరిగేలా అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్తలు, దేశ జనద్ధారకులలో ముఖ్యులైన వారు బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మజ్యోతిబా ఫూలే, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్. వీరు ప్రజల ఆకాంక్షల కోసం ప్రజల అభివృద్ధికోసం తపించి సాంఘిక దురాచారాలకు సాంప్రదాయాలు మూఢనమ్మకాలకు, అన్యాయాలకు అక్రమాలకు వ్యతి రేకంగా పోరుసలిపిన మహానుభావులు. వారందరి ఆశయాలు, ఆలోచనలు, ఆకాంక్షలు అంతరాలు లేని సమసమాజం కోసమే. అంతిమంగా ప్రజలందరూ సమాన అవకాశాలు కలిగి సమన్యాయం అందుకోవాలని కోరుకున్నవారు. ఆ క్రమంలో సామాజిక న్యాయం, కుల వివక్షతకు, వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడిన అమూల్యదాత స్వాతంత్ర్య సమరయోధులు దేశ ఉపప్రధాని, తొలి కేబినెట్ కార్మిక శాఖమంత్రి బాబు జగ్జీవన్ రామ్. మధ్యయుగపు చీకటిరోజుల్లోనే విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని ముఖ్యంగా మహిళా విద్యద్వారానే దేశ ప్రగతి పురోగమిస్తుందని, సమాన విద్య కోసం పరితపించిన విద్యాప్రదాత, బాల్యవివాహాలకు అంటరానితనానికి, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచిన నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిబాఫూలే. భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్యావేత్త, మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి, స్వేచ్ఛ సమానత్వం సౌభాతృత్వం అన్న సూత్రాల ఆధారంగా సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి సామాజిక భద్రత, ఉపాధి విద్య వంటి సమాన అవకాశాలు అందించాలని, దోపిడీ పీడన వివక్ష లేని సమాజాన్ని పునర్నిర్మించాలని, తన జీవితాన్నిత్యాగంచేసిన మేధావి విజ్ఞాని బాబాసాహెబ్‌అంబేద్కర్. ఈ ముగ్గురు భారతదేశ అణగారిన వర్గాల ప్రతినిధులుగా సమాజం కోసమే జీవించి, సమాజం కోసమే మరణించిన మహనీయులు. కాక తాళీయంగా ఈ మహనీయులు జన్మించిన మాసం ఏప్రిల్. వాస్తవానికి ఏప్రిల్ నెల ఫూల్స్ మంతుగా అభివర్ణించినప్పటికీ ఈ నెల మహనీయుల మాసంగా చరిత్రపుటల్లో చోటు చేసుకోనున్నది. ఆ మహనీయుల ఆశయాలు కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఏ అంతరాలు లేని సమాజం కోసం ప్రజా స్వామిక సూత్రాల కోసం వివక్షత లేకుండా సమసమాజం కోసం కలలు కన్నారో ఆ కలలు కల్లలుగానే మిగిలిపోయాయి. ఆ మహనీయుల త్యాగాలకు సార్థకత లేకుండాపోయింది. ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నది వారి అభిలాష. కానీ 75 సంవత్సరాల అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న భారతంలో ప్రజా సంక్షేమం మచ్చుకైనా లేకుండాపోయింది. సామాన్య ప్రజలు కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ అందని పరిస్థితులలో విలవిల్లాడుతున్నారు. 23 కోట్ల మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు. 56 శాతం మహిళలు, 80 శాతం పిల్లలు రక్తహీనతతో నకనకలాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం పౌష్టికాహార లోపాలతో ఉన్న పిల్లల్లో మూడోవంతు మనదేశంలోనే ఉన్నారని యూనిసెఫ్ నివేదిక వెల్లడించింది. దేశంలోని 30శాతం కుటుంబాలు పెరుగుతున్న ధరలవల్ల ఆహార వినిమయాన్ని తగ్గించుకోవాల్సి వచ్చిందని, 24శాతం పిల్లలు రోజంతా ఆహారం లేకుండా ఉంటున్నారని సేవ్ దచిల్డ్రన్ ఇంటర్నేషనల్ అనే స్వచ్ఛందసంస్థ జరిపిన సర్వేలో వెల్లడయింది. ఇంట్లో ఈగల మోత వీధిలో పల్లకిలో మోత, మాటలు కోటలు దాటుతున్నాయి. కానీ చేతలు ఒక పూట తిండికూడా పెట్టడంలేదు అనే చందంగా నేటి పాలకుల పరిస్థితిఉంది. 40శాతం సంపద ఒకశాతం ప్రజల చేతిలోనే ఉంది. ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ముందున్నదని డంబికాలు చెబుతున్న వాస్తవపరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం పనిచేయవలసినపాలక ప్రజాస్వామిక ప్రభుత్వాలు, ప్రజాస్వామిక సూత్రాలను మూలాలను, రాజ్యాంగం ప్రసాదించిన లౌకిక విలువలను సమాఖ్య సహకార విధానాన్ని మరిచి కార్పొరేటీకరణలో కార్పొరేట్ల కోసం వారి సంపదను పెంచడం కోసం పనిచేస్తుండడం మహనీయుల ఆశయాల సాధనకు భిన్నంగా పనిచేయడం. ఇప్పటికైనా ప్రజాస్వామిక ప్రభుత్వాలు మహనీ యుల స్ఫూర్తి ఆధారంగా వారి ఆశయాలను కొనసాగించినప్పుడే వారికి ఇచ్చే నిజమైన నివాళి. కానీ వారి జయంతి, వర్ధంతి నాడు ఆడంబరాలతో వారి విగ్రహాలను పూలమాలలతో సత్క రించి, వేదికనెక్కి ఊకదంపుడు ఉపన్యాసాలతో ఉపయోగం ఏముంటుంది. ●

# ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో తెలుగువారి భాగస్వామ్యం



రామ కిష్టయ్య సంగనభట్ల

తొమ్మిది దశాబ్దాల క్రితం 1930 ఏప్రిల్ 6న మహాత్మాగాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించి, వేలాది మందితో నిరసన తెలిపి, లక్షలాది మందిని చైతన్యపరిచిన సంఘటన. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మాగాంధీ 1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్‌లోని దండి వద్ద ఉప్పు తయారు చేసి స్ఫూర్తిని కల్పించిన మరిచిపోలేని నేపథ్యం. భారతదేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మాగాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. అది మహాత్మాగాంధీ ప్రారంభించిబడిన ఒక అహింసా ప్రచారోద్యమం. ఇది బ్రిటిష్ రాజ్‌కు వ్యతిరేకంగా జరిగింది. ఉప్పుపై పన్ను చెల్లించేందుకు నిరాకరించి, మార్చి12, 1930న చేపట్టిన దండి యాత్రనే ఉప్పు సత్యాగ్రహంగా పేర్కొంటున్నారు. సంపూర్ణ స్వరాజ్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల సారమే ఈ ఉప్పు సత్యాగ్రహం. ఈ యాత్ర సబర్మతి ఆశ్రమంనుంచి ఎనభై మందితో ప్రారంభమై గుజరాత్‌లోని సముద్ర తీరంలో ఉన్న పల్లెటూరు దండి వరకూసాగింది. కనుక దీనికి ఉప్పుసత్యాగ్రహకార్యక్రమంగా పేర్కొంటారు. కోట్ల మంది భారతీయులపై బ్రిటిష్ రాజ్‌వేసే ఉప్పు పన్నును వ్యతిరేకించిన మౌన నిరసన కార్యక్రమం అది. దానిని దండి సత్యాగ్రహం అనీ, దండియాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు. 1920–22 నాటి సహాయ నిరాకరణోద్యమం తరువాత ఈ మార్చ్ బ్రిటిష్ అధికారానికి అత్యంత ముఖ్యమైన వ్యవస్థీకృత సవాలు విసిరింది. 1930 జనవరి 26న భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య నినాదం ప్రకటించిన వెంటనే దండి సత్యాగ్రహం మొదలైంది. ఉప్పు పన్ను బ్రిటిష్ వారు పన్ను ఆదాయంలో 8.2 శాతం వరకు ఉంటుంది. పేద భారతీయులకు చాలా భారంగా ఉండే పన్ను ఇది. ఉప్పు తయారీనే నిరసనకు, సత్యాగ్రహానికి తాను ఎందుకు ఎంపిక చేసిందీ వివరిస్తూ గాంధీ 'గాలి, నీరూ ఆ తరువాత బహుశా ఉప్పే జీవితానికి అత్యవసరం' అని పేర్కొన్నారు. ఉప్పు చట్టాలను ధిక్కరించడం ద్వారా గాంధీ



శాసనోల్లంఘనను ప్రారంభిస్తారని ఫిబ్రవరి 5న వార్తా పత్రికలు రాశాయి. ఉప్పు సత్యాగ్రహం మార్చి 12న అహ్మదాబాదులోని సబర్మతి ఆశ్రమంలో ప్రారంభమై ఏప్రిల్ 6న దండిలో ముగుస్తుందని పత్రికలు పేర్కొన్నాయి. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మాగాంధీ 1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్‌లోని దండి వద్ద ఉప్పు తయారు చేశారు. మహాత్మాగాంధీ తన 79 మంది సత్యాగ్రహ వలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సత్యాగ్రహం ప్రారంభానికి కొన్నిరోజులకు ముందే బ్రిటిష్‌వారు గాంధీని మార్చి 5, 1930న అరెస్టు చేశారు. ఈ సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సర కాలం నడిచింది. ఈ సత్యాగ్రహం మూలంగా దాదాపు 80వేలకుపైగా భారతీయులు కారాగారాల పాలయ్యారు. లక్షలకొద్దీ భారతీయులు స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. దండి మార్చిలో మహాత్ముడితోపాటు 79 మంది అనుచరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రాంతం నుంచిదండి మార్చిలో గాంధీతోపాటు నడిచిన ఏకైక తెలుగు వ్యక్తి యెర్నేని సుబ్రహ్మణ్యం. తర్వాత కాలంలో ఆయన గాంధీసిద్ధాంతాలతో కొమరవోలులో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. నెల్లూరులో ఉప్పు సత్యాగ్రహం నిర్వహించిన దండు నారాయణ రాజును నాటి ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఆయన అక్కడే మరణించారు. ఉప్పుసత్యాగ్రహం సమయంలోనే కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి, వీర గంధము తెచ్చినారము వీరులెవ్వరో తెల్పుడి' అనే గేయ కవితను రాశారు. మాక్సింగోర్కీ రాసిన రష్యన్ నవల 'ది మదర్'ను 'అమ్మ' పేరుతో తెలుగులోకి అనువదించిన క్రొవ్విడి లింగరాజు ఈఉద్యమ సమయంలోనే దేశద్రోహం నేరంపై జైలుకెళ్లారు. బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగర ఆశ్రమాన్ని స్థాపించారు. దీన్నే 'ఆంధ్రా దండి'గా పిలుస్తారు. ఉప్పు సత్యాగ్రహం సందర్భంలోనే కేంద్ర శాసనసభకు రామదాసు పంతులు, శాసన మండలి సభ్యత్వానికి స్వామి వెంకటా చలం రాజీనామాలు చేశారు. ఉప్పు చట్టాలను ఉల్లంఘించి బులుసు సాంబమూర్తి ఉన్నవ లక్ష్మీనారాయణ, ఖాసా సుబ్బారావు లాఠీ దెబ్బలు తిన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని తన నివాసం వేదవనంలో సత్యాగ్రహ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విశాఖపట్నంలో తెన్నేటి విశ్వనాథం, మచిలీ పట్నంలో అయ్యదేవర కాళేశ్వరరావు, రాయలసీమ పరిధిలో కల్లూరి సుబ్బారావు ఉప్పు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. నెల్లూరులోని మైపాడు బీచ్‌లో బెజవాడ గోపాలరెడ్డి ఉప్పు తయారు చేసి ప్రజలకు అమ్మారు. అలా లక్షలాది మంది తమ సొంత ఉప్పును తయారు చేసుకున్నారు. ●

### పెగాసస్‌కు పోటీగా

# కాగ్నైట్ సాఫ్ట్‌వేర్



## రక్షణరంగ ఇంటెలిజెన్స్ కోసం దిగుమతి?

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** భారత రక్షణరంగంలని ఒక విభాగం ఇజ్రాయిలీ స్పైవేర్‌సంస్థనుంచి నిఘా వ్యవస్థను కొనుగోలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమా చారం బయటకు పొక్కింది. పెగాసస్ సాఫ్ట్‌వేర్‌కు ప్రత్యామ్నాయంగా ఈ సాఫ్ట్‌వేర్ ఉన్నట్లు అంచనా. రక్షణరంగ మంత్రిత్వశాఖ మాత్రం దీనిపై ఎలాంటి సమాచారం స్పష్టంచేయడంలేదు. కాగ్నైట్ నిరంతరం జర్నలిస్టులు, అసమ్మతి వాదులు, విమర్శకులు, ప్రతిపక్ష పార్టీలకుటుంబసభ్యులు, మానవహక్కుల కార్యకర్తలపై ప్రపంచ వ్యాప్తంగా నిఘా ఉంచుతుంది. వారి మొబైల్‌ఫోన్ సంభాషణలు మొత్తం అన్నింటినీ ట్రాక్‌చేస్తుంది. వారి ఖాతాలుకూడా ట్రాక్‌చేసే సామర్థ్యంతో ఉంటుంది. అమెరికా లాసంస్థ కెస్లర్ టోపాజ్ మెల్ట్జర్ ఇదే విషయమై మాట్లాడుతూ ఈ సంస్థ స్పైవేర్‌మొత్తం ఇతరులను హ్యాక్‌చేయడానికే ఉపకరిస్తుందని వెల్లడించింది. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ప్లాట్‌ఫామ్స్ ఇదే విషయమై నిఘా వ్యవస్థనుసైతం ట్రాక్‌చేస్తుందని చెపుతోంది. మూడేళ్లుగా కాగ్నైట్ సంస్థ తన మాతృసంస్థ వెరింట్ సిస్టమ్స్ ఇంక్ కంప్యూటర్‌గేర్న్‌ఉ సిగ్నల్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ సంస్థకు సరఫరాచేస్తోంది. ఈ సంస్థ డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీగా పనిచేస్తుంది. ఇటీవలే ఒక ఆంగ్లపత్రిక ఇదే కథనం ప్రచురించింది. భారత ప్రభుత్వం స్పైవేర్‌నుంచి వచ్చిన బిడ్లను పరిశీలిస్తోందని ఇప్పటివరకూ ఎన్ఎస్ఒ గ్రూప్ పెగాసస్ స్పైవేర్‌ను మాత్రమే కొనుగోలుచేసిన సంస్థ కాగ్నైట్‌ను కూడా కొనుగోలుకు పరిశీలనచేస్తోందని కథనాలను ప్రచురించింది. పెగాసస్ స్పైవేర్‌ను భారతీయ హక్కుల కార్యకర్తలు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులపై నిఘాకు వినియోగించిందని విమర్శలు వెల్లువెత్తాయి. భారత ప్రభుత్వం కూడా ఈ సమాచారాన్ని ఎక్కడా కొట్టివేయలేదు అలాగని అంగీకరించనూలేదు. సంఘటిత నేరాల అవినీతి రిపోర్టింగ్‌ప్రాజెక్టు(ఒసిసిఆర్‌పి) నిర్వహించిన వాణిజ్య గణాంకాల సమీక్షలో ఇంటెలిజెన్స్ బ్యూరో 2017లోనే ఎన్ఎస్ఒనుంచి దిగుమతిచేసుకుంది. 2019లో ఒక ఆంగ్ల మ్యాగజైన్‌కూడా పైకి చెప్పలేని ఎస్ఐడి అధికారి ఒకరు ఎస్ఐడి స్పైవేర్‌ను వినియోగిస్తోందని, ఒక లింక్‌ను వాట్సాప్‌కు పంపించి పుల్వామా ఉగ్రదాడికి మాస్టర్‌మైండ్‌గాపనిచేసిన ముదసిర్ అహ్మద్‌ఖాన్‌ను పట్టుకునేందుకు వినియోగించిందని వెల్లడించాడు. అనుకున్నట్లుగానే ముదసిర్‌ఖాన్ ఎన్‌కౌంటర్‌లో హతం అయ్యాడని ఆ పేరుచెప్పని ఎస్ఐడిప్రతినిధి వివరించారు.

# 14 విపక్షపార్టీల పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దర్యాప్తుసంస్థలను దుర్వినియోగంచేస్తుందని పేర్కొంటూ 14 ప్రతిపక్ష పార్టీలు దాఖలుచేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ప్రధాని నరేంద్రమోడీప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగంచేస్తోందని, కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ రాజకీయ ప్రత్యర్థులను వేధించేందుకు వినియోగి స్తోందని ఈరాజకీయ పార్టీలు పేర్కొంటూ పిటిషన్ దాఖలుచేసాయి. సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి అన్ని ప్రతిపక్ష పార్టీల తరపున పిటిషన్‌ను దాఖలుచేసారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇటీవలికాలంలో దాఖలుచేసిన కేసులు ఒక్కసారిగా పెరిగిపోయాయయని ఇవన్నీ కూడా రాజకీయ ప్రత్యర్థులపై మాత్రమే నమోదయ్యాయన్నారు. అలాగే సిబిఐ కూడా విపక్ష పార్టీల నాయకులను వేధించేందుకు మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి వినియోగిస్తోందని సింఘ్వి ఆరోపించారు. ఇడి గడచిన ఏడేళ్లలో ఆరురెట్లు ఎక్కువ కేసులునమోదుచేసిందని, గడచిన దశాబ్దంతో పోలిస్తే ఈ కేసులు మరింతగాపెరిగినట్లు తెలిపారు. శిక్షలు పడుతున్న కేసులు మాత్రం కేవలం 23శాతం మాత్రమేనని 95శాతం ఇడి, సిబిఐ కేసులు కేవలం ప్రనతిపక్ష నాయకులపై మాత్రమే నమోదయ్యాయని రాజకీయ కక్షను తీర్చు కునేందుకు కక్షపూరిత ధోరణితో నమోదుచేస్తున్నారని ఈకేసుల నమోదు తెలియజేస్తోందని అభిషేక్ సింఘ్వి వాదించారు.



ఛీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఈ పిటిషన్ చెల్లుబాటు, సాధ్యాసాధ్యాలపైనే అనుమానాలు వ్యక్తంచేసారు. సింఘ్వి ఏదైనా విపక్ష పార్టీలకు ఊరట నివ్వాలని అభ్యర్థిస్తున్నారా లేక విచారణ, ప్రాసిక్యూషన్‌ల నుంచి మినహాయింపును కోరుతున్నారా అని ప్రశ్నించారు. అలాగే విపక్షపార్టీలకు ఏమైనా ప్రత్యేక హక్కులు ఉన్నాయా అని కూడా ఆరా తీసారు. అయితే తాము విపక్ష పార్టీలకు రక్షణ కావాలని, లేదా విచారణల నుంచి మినహా యింపులు అడగడం లేదని, చట్టాన్ని నిజాయితీగా చిత్తశుద్ధితోను, నిష్పాక్షికంగా అమలుచేయాలని మాత్రమే కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం దర్యాప్తుసంస్థలను దుర్వినియోగంచేస్తున్నదని, ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసేందుకు ఈ కుట్రలను చేస్తోందని ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇలాంటి చర్యలు ముప్పు తెస్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా సుప్రీంకోర్టు నిర్దేశించిన మూడు పరీక్షల విదానాన్ని కూడా ప్రభుత్వం ఉల్లంఘి స్తోందని, నిందితులయిన వ్యక్తులను అరెస్టుచేసేక్రమంలో సహేతుకమైన కారణాలుండాలని, అరెస్టు అవసరం విధిగా చెప్పాలని కూడా నిర్దేశించిందని ప్రభుత్వసంస్థలు ఈ విధానం అమలుచేయడంలేదన్నారు. అయితే సింఘ్వి వాదనలతో చీఫ్‌జస్టిస్ ఏకీభవించలేదు. రాజకీయ నాయకులకు ఈపిటిషన్ అత్యవసరమే కావచ్చని, ఇతర పౌరుల హక్కులు, ఆసక్తులను ఉల్లంఘించేవిధంగా చర్యలు ఉండకూడదని అవినీతి, లేదా నేరపూరిత చర్యలకు లోనైన వారికి ఈపిటిషన్‌ను అనుసరించి మినహాయింపు ఇస్తే బాధితులకు న్యాయం ఎలా ఉంటుందని ప్రశ్నించారు.

ఇందుకోసం సుప్రీంకోర్టు ఎలాంటి మార్గదర్శకాలు, లేదా ప్రాథమికసూత్రాలు విడుదలచేయలేదని, రాజకీయ నాయకులకు ఇవేమీ అవసరంలేదన్న అభిప్రాయం వ్యక్తంచేసారు. ఇలాంటి ఆందోళనలను పార్లమెంటులో వ్యక్తంచేయవచ్చని సంఘ్వికి సూచించారు. దీనితో సింఘ్వి తన పిటిషన్‌ను విత్‌డ్రాచేసుకునేందుకు నిర్ణయించారు. నిర్దిష్టమైన ప్రత్యేకమైన కేసులను పొందుపరుస్తూ మళ్లీ కోర్టులో పిటిషన్‌వేస్తామని, దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై మరోసారి కోర్టుముందుకు వస్తామని తెలిపారు.



# రాజకీయాల్లో చేరడం లేదు, ఆ లేఖ ఎవరు పంపారో తెలియదు

## స్పష్టం చేసిన కన్నడ స్టార్ సుదీప్

**బెంగళూరు, ఏప్రిల్ 5:** కన్నడ స్టార్ సుదీప్ బిజెపిలో చేరతారంటూ వస్తోన్న ఊహాగానాలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. తాను రాజకీయాల్లో చేరడంలేదని, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తరఫున ప్రచారం చేయనున్నట్లు వెల్లడించారు. బెంగళూరులో సిఎం బసవరాజ్ బొమ్మైతో ఆయన సమావేశమయ్యారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయడంలేదని ఈ సందర్భంగా సుదీప్ స్పష్టం చేశారు. కష్ట సమయంలో తనకు సిఎం బొమ్మై అండగా నిలిచారని ఇప్పుడు తాను ఆయనకు మద్దతుగా నిలవడతానన్నారు. బిజెపితరఫున ప్రచారంచేస్తానని చెప్పానే తప్ప ఎక్కడ నుంచి తాను పోటీ చేయడంలేదన్నారు. సిఎం బొమ్మైతో భేటీ అనంతరం ఇద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం బొమ్మైకు తన మద్దతు ప్రకటించేందుకు వచ్చానన్న సుదీప్ సిఎం తన గాడ్ ఫాదర్‌లాంటివారన్నారు. బొమ్మైను తాను ప్రేమతో గౌరవంగా మామా అని పిలుచుకుంటానని క్లిష్టసమయంలో ఆయన తనకు అండగా నిలిచారని గుర్తుచేసుకున్నారు. బొమ్మైకి మద్దతు ఇస్తున్నానంటే దానర్థం ఆయన సూచించిన వారందరికీ అన్నారు. అనంతరం సిఎం బొమ్మై మాట్లాడుతూ సుదీప్ ఏ రాజకీయ పార్టీకి చెందినవారు కాదన్నారు. తనకు తన పార్టీకి మద్దతు ప్రకటించేందుకే ఆయన తనను కలిసేందుకు వచ్చారన్నారు. బిజెపిలో చేరతారన్న ఊహాగానాల నడుమ తనకు వచ్చిన బెదిరింపు లేఖ అంశంపైనా స్పందించిన సుదీప్ ఆ లేఖ ఎవరు పంపారో తనకు తెలుసని తగిన రీతిలో బదులిస్తానన్నాడు. అలాగే బిజెపి సిద్ధాంతాలతో మీరు ఏకీభవిస్తారా? అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందించిన నటుడు ప్రధాని మోడీ తీసుకున్న కొన్ని నిర్ణయాలను తాను పూర్తిగా గౌరవిస్తానన్నాడు. కానీ ఈరోజు ఇక్కడ కూర్చోవడానికి దాంతో సంబంధం లేదన్నారు. మరోవైపు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ఇటీవల షెడ్యూల్ విడుదలైంది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు. మే 10వ తేదీన పోలింగ్ జరగనుంది. మే 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ఎన్నికలకు ఏప్రిల్ 13న గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఏప్రిల్ 20 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

# కాంగ్రెస్‌పార్టీ కంటే ప్రధాని మోడీయే ఎక్కువ ఔదార్యం చూపారు

## కొన్ని దశాబ్దాలు గడిచినా కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు

## జమ్ముకాశ్మీర్ నేత, కేంద్ర మాజీ మంత్రి గులామ్‌నబీ ఆజాద్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: దశాబ్దాలపాటు తాను కాంగ్రెస్ పార్టీలో తనకు వచ్చిన ప్రాధాన్యతలకంటే ప్రధానిమోడీ అంతకంటే ఎక్కువ తనపట్ల ఉదారంగా వ్యవహరించారని మాజీ కాంగ్రెస్ నాయకుడు, డెమొక్రటిక్ ప్రొగ్రెసివ్ ఆజాద్‌పార్టీ అధ్యక్షుడు గులామ్‌నబీ ఆజాద్‌పేర్కొన్నారు. దశాబ్దాలు పట్టినా కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇకపై అధికారంలోకి రాలేదని ఆయన స్పష్టంచేసారు. ప్రధాని మోడీ ఇచ్చిన ఈ విందుకు సైతం తాను హాజరు కాలేదని, అయినా కూడా ఆయన అవేమీ పట్టించుకోలేదని అన్నారు.



ఏడేళ్లపాటు తాను కొనసాగిన విపక్ష నేత హోదాల్లో 70ఏళ్లవిలువైన వ్యతిరేకప్రసంగాలు తాను మోడీపై చేసానని, అన్నింటినీ ఆయన పపట్టించుకోలేదని, ఒక విలక్షణ దౌత్యవేత్తగా వ్యవహరించారని, కొందరికి జీవితంలో కొన్ని అరుదైన క్షణాలు మాత్రమే ఉంటాయని తనకు ఒక విలక్షణ దౌత్యవేత్తతో మంచి సంబంధం ఉందని తాను ఎప్పటికీ చెప్పుకుంటానన్నారు. అలాగే మాజీ ప్రధాని దివంగతనేత అటల్‌బిహారీ వాజ్‌పేయితో ఉన్న సంబంధాలను కూడా ఆయన గుర్తుచేసుకున్నారు. బుధవారం ఒక ఆంగ్ల టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆజాద్ కాంగ్రెస్‌పార్టీపట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసారు. తన చివరిప్రసంగంలో సంజయ్‌గాంధీని ఆయన ఎంతోప్రశంసించారన్నారు. సంజయ్‌గాంధీ తన బడ్జెట్‌ప్రసంగంలో 15 నిమిషాలపాటు వాజ్‌పేయికి వ్యతిరేకంగానే ప్రసంగించారని, అయినా కూడా వాజ్‌పాయి మాట్లాడుతూ తాను సంజయ్‌కు విరుద్ధంగా ఒక్కమాట కూడా మాట్లాడలేనన్నారు. ఇందిరాగాంధీతో ఆనాడు వాజ్‌పేయి మాట్లాడుతూ మీరు ప్రధాని అయ్యారంటే అది సంజయ్‌గాంధీ, మీ సహచరులవల్లనేనని అన్నారని ఆజాద్ తెలిపారు. అయితే ఆజాద్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ధ్వజమెత్తింది. గులామ్‌నబీ ఆజాద్, జ్యోతిరాదిత్య సింధియాలు కాంగ్రెస్ పార్టీ, వ్యవస్థ, నాయకత్వంనుంచి ఎంతో విస్తృత ప్రయోజనాలు పొందారని, అయితే వారికిచ్చిన ప్రాధాన్యతకు వారు అనర్హులుగా ఇపుడు పరిగణిస్తున్నట్లు వెల్లడించారు. వారి నిజస్వరూపాన్ని బయటపెట్టుకున్నారని,

సుదీర్ఘకాలం పాటు వారు వ్యహరించిన నిజస్వరూపం ఇపుడే బయటకు తెచ్చారని పార్టీకమ్యూనికేషన్ ఇన్‌ఛార్జి జైరామ్‌రమేష్ పేర్కొన్నారు.

అయితే ఆజాద్ తన ఇంటర్వ్యూలో అసమ్మతి తెలుపుతూ సోనియాకు లేఖలు రాసిన 25 మందినీ కూడా కాంగ్రెస్ పార్టీ మోడీ విధేయులుగా పరిగణించిందని, రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఈ 25 మంది మోడీ స్క్రిప్టునే సోనియాజీకి పంపించారని వ్యాఖ్యానించారన్నారు. బిజెపికి బిటీమ్‌గా తన పార్టీ ఉన్నదన్న ఆరోపణలపై

ఆయన స్పందిస్తూ జమ్ముకాశ్మీర్‌లో రెండు పెద్ద రాజకీయ పార్టీలున్నాయని, నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ ఇపుడు తాను సొంతపార్టీ పెట్టినంతమాత్రాన బిజెపికి బిటీమ్ కాలేనన్నారు. ఎవ్వరితోనూ తనకు పొత్తులులేవని ఆజాద్ స్పష్టంచేసారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 4431, మృతి 11 మంది

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,33,719

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 4431 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,33,719 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,79,712 మంది కోలుకోగా 23,091 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,916కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,46,301కి చేరగా, 79,94,060 మంది వరకు కోలుకున్నారు. 1,48,449మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,40,554కి చేరింది. అందులో 67,62,094మంది కోలుకున్నారు. 71,635మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,78,419కి చేరింది. అందులో 40,36,682 మంది కోలుకున్నారు. 40,326మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,97,502కి చేరింది. అందులో 35,58,366 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.


# అరుణాచల్‌పై భారత్‌కు మద్దతుగా యుఎస్!

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు పెట్టడంతో ఇరు దేశాల మధ్య మళ్లీ ఉద్రిక్తతలను పెంచింది. చైనా తీరును భారత్ తీవ్రంగా ఖండించింది. అయితే చైనా మాత్రం తన చర్యను సమర్థించు కుంటూ దుర్నీతిని మరోసారి బయట పెట్టింది. తమకు ఆ హక్కు ఉందంటూ నోరు పారేసు కుంది. ఈ వ్యవహారంలో భారత్ అభ్యంతరాలపై చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ స్పందించారు. 'జాంగ్‌నన్ చైనా భూభాగంలో భాగమే. స్టేట్ కౌన్సిల్ భౌగోళిక పేర్ల నిర్వహణ విభాగం నిబంధనలకు అనుగుణంగానే, చైనా ప్రభుత్వానికి చెందిన సంబంధిత అధికారులు జాంగ్‌నన్‌లోని కొన్ని ప్రాంతాలకు పేర్లను ప్రమాణికం చేశారు. చైనా సార్వభౌమ హక్కుల పరిధిలోనే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని నింగ్ వెల్లడించారు. అది భారత్ అంతర్భాగం: వాషింగ్టన్ మరోవైపు చైనా చర్యను అగ్రరాజ్యం అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లోని అంతర్భాగమేనని స్పష్టం చేసింది. ఆ ప్రాంతాన్ని (అరుణాచల్ ప్రదేశ్) మేం సుదీర్ఘకాలంగా భారత్‌లో అంతర్భాంగానే గుర్తిస్తున్నాం. ప్రాంతాల పేర్లను మార్చడం వంటి చర్యలతో భూభాగాలపై హక్కులు పొందాలనుకునే ఏకపక్ష ప్రయత్నాలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం అని శ్వేతసౌధం మీడియా కార్యదర్శి జీన్ పెర్రీ తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని 11 ప్రాంతాలకు చైనీస్, టిబెటన్ భాషల్లో డ్రాగన్ కొత్త పేర్లు పెట్టింది. చైనా పౌర వ్యవహారాలశాఖ మంత్రిత్వ ఆదివారం ఈ పేర్లను విడుదల చేశారు. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌లోని 'జాంగ్‌నన్' అభివర్ణించిన చైనా, అక్కడి 2 భూభాగాలు, 2 నివాస ప్రాంతాలు, 5 పర్వతాలు, 2 నదులకు కొత్త పేర్లను ప్రకటించింది. అయితే ఈ చర్యపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వాటిని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చుతున్నామని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి ఆరిందమ్ బాగ్చి వెల్లడించారు. కొత్త పేర్లను పెట్టడం వల్ల వాస్తవాలు మారవని దుయ్యబట్టారు. అయితే చైనా గతంలోనూ ఇలాంటి చర్యలకు పాల్పడింది. 2017లో తొలిసారిగా అరుణాచల్‌ప్రదేశ్‌లోని 6 ప్రాంతాలకు ఇలా చైనీస్ పేర్లను విడుదల చేసింది. ఆ తర్వాత 2021లో 15 ప్రాంతాలకు రెండోసారి పేర్లను విడుదల చేసింది. అప్పుడు కూడా తీవ్రంగా ఖండించిన భారత్, పేర్లు మార్చినంత మాత్రాన ఆ ప్రాంతాలు భారత్‌లో భాగం కాకుండా పోవని స్పష్టం చేసింది.




# ట్రంప్‌కు రూ.కోటి చెల్లించండి - శృంగారతారకు కోర్టు ఆదేశం

**వాషింగ్టన్, ఏప్రిల్5:** శృంగార తార స్టార్మీ డేనియల్స్ అనైతిక ఆర్థిక ఒప్పందం కేసులో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్టయి, విడుదలైన విషయం తెలిసిందే. అనైతిక ఆర్థిక ఒప్పందం కేసులో ఆయనపై నమోదైన అభియోగాలపై న్యూయార్క్ కోర్టులో విచారణ జరుగుతోంది. ఇదే సమయంలో ట్రంప్‌పై వేసిన పరువునష్టం కేసులో మాత్రం డేనియల్స్‌కు మరోసారి చుక్కెదురయింది. కాలిఫోర్నియాలోని 9వ యూఎస్ సర్క్యూట్ కోర్టు ఆఫ్ అప్పీల్స్ డేనియల్స్ వాదనను తోసిపుచ్చింది. దీంతో కోర్టు ఫీజులో భాగంగా ట్రంప్ తరఫు న్యాయవాదులకు లక్షా 20 వేల డాలర్లు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. మాన్‌హాటన్ న్యాయస్థానంలో ట్రంప్ హాజరైన రోజే మరో కోర్టులో ఆయనకు అనుకూలంగా ఈ తీర్పు రావడం గమనార్హం. ట్రంప్ అరెస్టుకు ఈ సివిల్ కేసుకు సంబంధం లేనప్పటికీ రెండు కూడా స్టార్మీడేనియల్స్‌కు సంబంధించినవే. అయితే గతంలో ట్రంప్‌పై ఆమెచేసిన ఆరోపణలపై స్పందిస్తూ కేవలం డబ్బు కోసమే ఇలాంటి బెదిరింపు ఆరోపణలు చేస్తుందని మాజీ అధ్యక్షుడు దుయ్యబట్టారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై డేనియల్స్ 2018లో కోర్టును ఆశ్రయించారు. ఈ పరువునష్టం కేసులో స్టార్మీడేనియల్స్ ఓడిపోవడంతో పాటు లీగలన ఫీజు కింద ఆమె 2.93 లక్షల డాలర్లు చెల్లించాలని స్థానిక కోర్టు ఆదేశించింది. అనంతరం పై కోర్టులో అప్పీలు చేసుకోగా అక్కడ కూడా మరో 2.45 లక్షలు ఫైన్ పడింది. తాజా అప్పీలులోనూ స్టార్మీ డేనియల్స్‌కు చుక్కెదురయింది. దీంతో



మొత్తంగా ఆమె దాదాపు 6 లక్షల డాలర్లకు పైగా ట్రంప్ తరఫు అటార్నీలకు చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే డేనియల్స్‌తో సంబంధం బయటపడకుండా ఉండేందుకు అనైతిక ఆర్థిక ఒప్పందం చేసుకున్న ట్రంప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని న్యూయార్క్ మన్‌హాటన్‌లోని కోర్టు ఎదుట హాజరుపరిచారు.

మొత్తం 34 అభియోగాలను ఆయనపై మోపారు. వాటన్నింటిలో తాను దోషిని కాదని న్యాయమూర్తికి ట్రంప్ విన్నవించారు. విచారణ అనంతరం కోర్టు నుంచి వెళ్లిపోయిన ట్రంప్ కొన్ని శక్తులు తనను అణచివేయాలని చూస్తున్నాయని ఆరోపించారు.

# ప్రపంచదేశాల్లో 68.43కోట్లకు కరోనాబాధితులు

## 68.34లక్షలకు చేరిన వైరస్ మృతులు

**జెనీవా, ఏప్రిల్ 5:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.43 కోట్లమందికి కరోనా సోకి వారిలో 68.34 లక్షలమందిచనిపోయారు. మరో 39,823 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.72 కోట్లవరకూ ఉంటే మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.79 కోట్లమందికి వైరస్‌సోకి 20.31 లక్షలమందిచనిపోయారు. మరో 6421 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.36 కోట్లవరకూ ఉన్నాయి. మరో 22.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.57 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16.23 లక్షలమంది చనిపోయారు. మరో 7061 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.77 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.53 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.41 లక్షలమంది చనిపోయారు. మరో 15,557 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.


# పోలీస్‌స్టేషన్ నుంచి ఇద్దరు మిలిటెంట్లు పరార్

**శ్రీనగర్, ఏప్రిల్ 5:** జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా ప్రాంతంలో బాంబు పేలుళ్లకు పాల్పడిన ఇద్దరు ఉగ్రవాదులు పోలీస్ కస్టడీనుంచి తప్పించుకున్నట్లు తేలింది. ఇద్దరు ఉగ్రవాదులను మరూఫ్ నజీర్ సోలే; షాహిద్ షౌకత్ బాలాలు పోలీస్ కస్టడీనుంచి తప్పించుకున్నారని అధికారులు వెల్లడించారు. వీరు పోలీస్ కస్టడీలో మే 2022నుంచి ఉంటున్నారు. వీరిద్దరూ కూడా లష్కరే తాయిబాకు అనుబంధంగా పనిచేస్తున్నట్లు తేలింది. వీరిద్దరికోసం భారీ ఎత్తున గాలింపుచర్యలుప్రారంభించారు. బారాముల్లా, ఉత్తర కాశ్మీర్‌లోని ఇతర అన్ని అనుమానాస్పద ప్రాంతాల్లో జల్లెడపడుతున్నారు. గత ఏడాది బారాముల్లాలోని ఒక వైన్‌షాప్‌వద్ద జరిగిన బాంబు పేలుడుకు కుట్రదారులు వీరేనని పోలీసులు నిర్ధారించారు. ఇద్దరు నిందితులను పట్టుకుని అప్పటినుంచి బారాముల్లా స్టేషన్‌లో ఉంచారు. బుధవారం ఉదయం తెలవారుతుండగానే శెహరి సమయంలో వీరు తప్పించుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఒక కేసును కూడా నమోదుచేసారు.



# రైల్వే ప్రమాదాన్ని తప్పించిన వృద్ధురాలికి అధికారుల సన్మానం

**బెంగళూరు, ఏప్రిల్ 5:** ఈదురు గాలులకు ఓ భారీ వృక్షం రైల్వేట్రాక్‌పై కూలింది. అదే సమయంలో దూరం నుంచి ఓ ఎక్స్‌ప్రెస్ రైలు ఆ ట్రాక్‌పై వేగంగా దూసుకొస్తోంది. ఇంతలో ఆ చెట్టును గమనించిన ఓ వృద్ధురాలు వేగంగా స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. రైలును ఆపడానికి ఆ వృద్ధురాలు చేసిన పనికి ఉన్నతాధికారుల ప్రశంసలు దక్కాయి. రైల్వే అధికారులు ఆమెను ఘనంగా సన్మానించారు. కర్ణాటకలోకి మంగళూరులో జరిగిందీ ఘటన. మంగళూరుకు చెందిన చంద్రావతి అనే 70 ఏళ్ల మహిళ తన కుటుంబంతో కలిసి ఉంటోంది. వారి ఇంటికి దగ్గర్లో రైల్వేట్రాక్ ఉంది. గత నెల 21న రైల్వే ట్రాక్‌పై చెట్టు పడడం చంద్రావతి చూసింది. ఈ విషయం రైల్వే అధికారులకు చెప్పి అప్రమత్తం చేసేందుకు పరుగున ఇంటికి వెళ్లింది. ఇంతలో రైలు కూత వినిపించడంతో చంద్రావతి సమయస్ఫూర్తితో వ్యవహరించింది. ఎలాగైనా ట్రైన్‌ను ఆపాలని ఎరుపు రంగు క్లాత్ పట్టుకుని తిరిగి ట్రాక్ దగ్గరికి పరిగెత్తింది. చేతిలోని ఎరుపు రంగు క్లాత్ గాలిలో ఊపుతూ ట్రాక్ వెంబడి పరిగెత్తింది. దూరం నుంచే ఎరుపు రంగు క్లాత్ చూడడంతో మత్స్యగంధ ఎక్స్‌ప్రెస్ లోకో పైలట్ అప్రమత్తమయ్యారు. వెంటనే బ్రేక్‌లు వేయడంతో రైలు వేగం తగ్గి, చెట్టు కూలిన చోటుకు దగ్గర్లో ఆగిపోయింది. ట్రాక్‌పై కూలిన చెట్టును గమనించిన లోకో పైలట్ పెద్ద ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. తనను అప్రమత్తం చేసిన చంద్రావతిని మెచ్చుకున్నారు. విషయం ఉన్నతాధికారులకు తెలియజేయడంతో ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన చంద్రావతిని వారు ఘనంగా సన్మానించారు.



# హనుమాన్‌జయంతికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## రాష్ట్రాలకు హోంశాఖ ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** హనుమాన్‌జయంతి సందర్భంగా గురువారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా వైఫల్యం కనిపించకూడదని హోంశాఖ రాష్ట్రాలను హెచ్చరించింది. శ్రీరామనవమి సందర్భంగా గుజరాతక్స్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో వెల్లువెత్తిన ఉద్రిక్తతలను పరిగణనలోనికి తీసుకున్న హోంశాఖ ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండాచూడాలని సూచించింది. శ్రీరామనవమి ర్యాలీల్లో చెలరేగిన ఉద్రిక్తతల లాంటి సంఘటనలుమళ్లీ పునరావృతం కాకూడదని సూచించింది. నవమి సందర్భంగా జరిగిన శోభాయాత్రల్లో బెంగాల్‌లోని హైరా జిల్లాలో తీవ్రస్థాయిలోజరిగాయి. కాజిపారా ప్రాంతంనుంచి వెళుతుండగా ఈ అల్లర్లు చెలరేగాయి. గుజరాత్ వదోదర జిల్లా ఫతేపూర్‌ప్రాంతంలో కూడా శోభాయాత్రపై రాళ్లరువ్వడంతో తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలో కూడా ఛత్రపతి శంభాజీనగర్ కిరద్‌పురాప్రాంతంలోఅల్లర్లు చెలరేగాయి. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాలో తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు చేరుకోవడంతోపోలీసులు లెక్కకు మించినబలగాలను మొహరింపచేసారు. ఒకరిపై ఒకరు రాళ్లరువ్వుకున్నారు. ప్రభుత్వ, పోలీస్ వాహనాలను కూడా ఆందోళన కారులు దగ్ధంచేసారు. వీటన్నింటి నేపథ్యంలో హనుమాన్‌జయంతి శోభాయాత్రలు పూర్తయ్యేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

# లేటు వయసులో ఘాటు ప్రేమ

## మతాల కారణంగా ముగిసిపోయింది

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** 92యేళ్ల రూపెర్ట్ మర్డోక్, 66యేళ్ల ఆన్ లెస్లీ స్మిత్‌ల ప్రేమ కథ ముగిసిపోయింది. మతాల కారణంగా వారి నిశ్చితార్థం ఆగిపోయింది. ఇటీవలే ప్రేమలో పడిన ఆ వృద్ధ ప్రేమికుల పెళ్లికి అడ్డంకులు తప్పలేదు. వచ్చే వేసవిలో పెళ్లి చేసుకోవాలని భావించిన ఆ జంట నిశ్చితార్థం కూడా కాకుండానే విడిపోయింది. రూపెర్ట్ ముర్డోచ్ ప్రముఖ మీడియా సంస్థల అధినేత. ఫాక్స్ న్యూస్, న్యూస్ కార్ప్, స్కై న్యూస్ వంటి వార్తా సంస్థలను ఆయన స్థాపించారు. ఇక ఆన్ లెస్లీ స్మిత్ రేడియో హోస్ట్, మాజీ దంత వైద్యురాలు. స్మిత్ అవలంభిస్తున్న మతాచారాలతో ముర్డోచ్‌కు పొసగడం లేదు. దీంతో ఆమెతో ప్రేమకు స్వస్తి చెప్పి నిశ్చితార్థాన్ని రద్దు చేసుకున్నారు. వీరి ప్రేమాయణం 2022 సెప్టెంబర్‌లో ప్రారంభమైంది.

తన నాల్గవ భార్య జెర్రీ హాల్ నుంచి విడాకులు తీసుకున్న వెంటనే మర్డోక్ 2023 మార్చిలో స్మిత్‌తో తన నిశ్చితార్థాన్ని ప్రకటించాడు. ఈ వార్త ప్రపంచవ్యాప్తంగా సంచ లనం సృష్టించింది. ప్రేమలో పడడానికి భయ పడ్డాను కానీ ఇది తన చివరి ప్రేమ అని మర్డోక్ తన యాజమాన్యంలోని న్యూయార్క పోస్ట్‌తో అప్పట్లో చెప్పారు.

# జాన్సన్ అండ్ జాన్సన్ రూ.73 వేల కోట్ల పరిహారం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ముఖానికి రాసుకునే టాల్కం పౌడర్ ఉత్పత్తికి సంబంధించి అమెరికా ఫార్మా దిగ్గజం జాన్సన్ అండ్ జాన్సన్ భారీగానే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. ఈ టాల్కం పౌడర్ కేన్సర్‌కు కారణమవుతోందంటూ పెద్దఎత్తున వ్యాజ్యాలు అమెరికా కోర్టుల్లో దాఖలయ్యాయి. ఇప్పుడు 8.9 బిలియన్ డాలర్లు అంటే రూ.73 వేల కోట్లు చెల్లించడం ద్వారా ఈ పిటిషన్లను పరిష్కరించుకునేందుకు జాన్సన్ అండ్ జాన్సన్ ముందుకు వచ్చింది. కంపెనీ తాజా ప్రతిపాదనను అమెరికా దివాలా పరిష్కార కోర్టు ఆమోదించాల్సి ఉంటుంది. టాల్కం పౌడర్‌పై ఎదురైన అన్ని న్యాయ వివాదాలను ప్రతిపాదిత పరిష్కారం సమర్థవంతంగా పరిష్కరించగలదన్న ఆశాభావాన్ని జాన్సన్ అండ్ జాన్సన్ వ్యక్తం చేసింది. కంపెనీ ప్రతిపాదనకు కోర్టు, పిటిషనర్లు ఆమోదం తెలియచేస్తే, అమెరికా చరిత్రలో ఓ ఉత్పత్తికి సంబంధించి అతిపెద్ద పరిహారం కేసుల్లో ఒకటిగా నిలవనుంది. సాధారణంగా పొగాకు ఉత్పత్తుల కంపెనీలకు ఇలాంటి భారీ పరిహార చెల్లింపు వ్యాజ్యాలు ఎదురవుతుంటాయి. కేన్సర్‌కు దారితీసే ఆస్బెస్టాస్ ఆనవాళ్లు జాన్సన్ అండ్ జాన్సన్ టాల్కమ్ పౌడర్‌లో ఉన్నాయంటూ అమెరి కాలో వేలాది వ్యాజ్యా లు దాఖల య్యాయి. తమ ఉత్పత్తుల్లో హానికా రకాలు లేవంటూనే, అమెరికా కెనడాల్లో 2020 మే నుంచి బేబీ టాల్కమ్ పౌడర్ విక్రయాలను కంపెనీ నిలిపివేసింది. రూ.73వేల కోట్లను ఒకేసారి కాకుండా వచ్చే 25 యేళ్లలో చెల్లించేందుకు జాన్సన్ అండ్ జాన్సన్ సమ్మతి తెలియచేసింది.





బుధవారం లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లను అందజేస్తున్న మంత్రి హరీష్‌రావు

## పేదలను దోచి బడాబాబులకు పంచుతున్న కేంద్రం

### రామాయంపేట డబుల్‌బెడ్ ఇండ్ల పంపిణీ సభలో మంత్రి హరీష్‌రావు

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర సంపాదన పెంచుతూ పేదలకు పంచిపెడుతుంటే, కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మాత్రం పేదలను దోచి, పెద్ద పెద్ద బడా కార్పొరేట్ సంస్థలకు బిల్లులు మాఫీచేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. బుధవారం మెదక్ జిల్లా రామాయంపేటలో 20 కోట్ల రూపాయలతో నిర్మించిన 304 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను స్థానిక ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిరోజు ఇండ్లలోకి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. 15 లక్షల రూపాయల విలువ చేసే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వడం జరిగిందని, ఇందుకు కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ప్రాంగణంలో రేషన్‌షాప్‌ను అంగన్‌వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఇల్లు రానివారు ఎవరు బాధపడవద్దని, వారి కోసం త్వరలో 200 ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ జానకిరామ్, మిషన్ భగీరథ ఈఈ కమలాకర్, ఆర్‌డిఓ సాయిరామ్‌తో పాటు ఆయాశాఖల అధికారులు, స్థానిక నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బిసిలకు రెండులక్షల కోట్ల బడ్జెట్ కేటాయించండి

### కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** కేంద్రంలో బిసిలకు రెండులక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య కోరారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించి 14 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆమెకు అందజేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిసిల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం బడ్జెట్ కేటాయించకుండా అన్యాయం చేస్తుందని ఈఏడాది కేంద్రబడ్జెట్ 45లక్షల 90వేలకోట్లు కేటాయిస్తే బిసిలకు 2వేలకోట్లు కేటాయించారని అది ఏమూలకు సరిపోతుందని ప్రశ్నించారు. మండల కమిషన్ సిఫార్సుల ప్రకారం కేంద్ర ఉద్యోగాలల్లో విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం ప్రారంభించి 30ఏళ్లు గడుస్తున్నప్పటికి ఇప్పటివరకు స్కాలర్‌షిప్‌లు ఫీజుల రియంబర్స్‌మెంట్ స్కీంలు ప్రారంభిచడం లేదన్నారు. రాజ్యాంగంలోని ప్రొవిజన్స్ ప్రకారం రాష్ట్రప్రభుత్వాలు అమలు చేసే విద్యార్థుల స్కాలర్‌షిప్ హాస్టల్ పథకాలకు కేంద్రపభుత్వం పూర్తి గ్రాంట్లు ఇవ్వాలని నిర్దేశిస్తుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయాలు, ఐఐటి, ఐఐఎంలో చదివే విద్యార్థులకు కూడా స్కాలర్



న్యూఢిల్లీలో నిర్మలసీతారామన్‌తో సమావేశమైన ఆర్.కృష్ణయ్య,గుజ్జ కృష్ణ తదితరులు

షిప్‌లు ఇవ్వడం లేదని మరోవైపు రిజర్వేషన్లకు క్రిమిలేయర్ విధించడంతో బిసి ఇబ్బంది పడుతున్నారని దాన్ని తొలగించేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరామన్నారు. ఈసందర్భంగా మంత్రి బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్,హాస్టల్ భవనాల నిర్మాణానికి గ్రాంట్లు, విద్యార్థులు చదువుకోవడానికి ప్రోత్సాహం ఇస్తామని అలాగే ఈసారి బిసిల బడ్జెట్ పెంచుతామని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్, వేముల రామకృష్ణ, కె.రాము, భాషయ్య తదితరులు ఉన్నారు.

## జాతీయ సెమినార్లలో కేంద్ర సాహిత్య అకాడమీ భాగస్వామ్యం కావాలి: జూలూరు

**హైదరాబాద్(రవీంద్రభారతి), ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** తెలుగు సాహిత్య ప్రముఖుల శతజయంతి ఉత్సవాల నిర్వహణ, తెలుగుభాషకు సంబంధించిన జాతీయ సెమినార్లలో కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం భాగస్వామ్యం కావాలని తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీ శంకర్ కోరారు. దక్షిణాది రాష్ట్రాల నుండి జానపద సాహిత్యంపై తొలి పిహెచ్‌డి చేసిన ఆచార్య బిరుదురాజు రామ రాజు శతజయంతి ఉత్సవాల సందర్భంగా రెండు రోజుల జాతీయ సెమినార్‌ను నిర్వహించదలిచామని, అందులో భాగస్వాములు కావాలని కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్‌ను కోరినట్లు గౌరీశంకర్ తెలిపారు. కౌన్సిల్ సభ్యులు బుధవారం జూలూరు కార్యాలయంలో భేటీ అయి భవిష్యత్తులో చేయ బోయే సాహిత్య కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చిం చారు. తెలుగు సాహిత్యాన్ని ఈతరం దగ్గరకు తీసు కెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇందుకు కౌన్సిల్ సభ్యులు సానుకూలంగా స్పందించారు. నూతనంగా ఎన్నికైన కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ కార్యవర్గం తెలుగు సలహా మండలి కన్వీనర్ ప్రొఫెసర్ సి.మృణాళిని, జనరల్ కౌన్సిల్ సభ్యులు ఆచార్య ఎస్.వి.సత్యనారాయణ, ప్రసేన్, మండలపర్తి కిషోర్‌లను గౌరీశంకర్ అకాడమీ కార్యదర్శి ఎస్.బాలాచారితో కలిసి సన్మానించారు.



## 3,350 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన దిశగా సింగరేణి

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** వ్యాపార విస్తరణలో భాగంగా 3350 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యానికి చేరుకోవాలని సింగరేణి ప్రణాళికను రూపొందించింది. ఇప్పటికే ఉన్న థర్మల్, సోలార్ విద్యుత్ ప్లాంట్లకు అదనంగా మరో 1050 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఏర్పాటు చేసే ఆలోచన చేస్తోంది. దీనికి సంబంధించి బుధవారం సంస్థ సిఎండి శ్రీధర్ సమావేశంలో చర్చించారు. ఇందుకు అనుగుణంగా కొత్త ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అలాగే ఖాళీ స్థలాల్లో 250 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు కన్నుమూత, సిఎం కెసిఆర్ సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్5:** మాజీ శాసనసభ్యుడు,ప్రముఖ న్యాయవాది కొమిరెడ్డి రాములు కన్నుమూశారు. కొమిరెడ్డి రాములు మృతి పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకుడిగా,తదనంతరం ఉమ్మడి రాష్ట్రంలో మెట్‌పల్లి నుంచి శాసనసభ్యునిగా పనిచేసిన రాములు ప్రజా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారని సిఎం ఆయన సేవలను స్మరించుకున్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఆయిల్ పామ్ సాగుకు ఆంక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**ఆయిల్ పామ్ సాగులో అధికారులు ఆంక్షలు విధిస్తున్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో పామాయిల్ సాగును 2 లక్షల ఎకరాలకు విస్తరించాలని ఉద్యాన శాఖ నిర్దేశించింది. అందుకు అనుకూలమైన జిల్లాలను ఎంపిక చేసి రైతులను ప్రోత్సహించే దిశగా చర్యలు చేపట్టింది. రానున్న రోజుల్లో 25 లక్షల ఎకరాలకు పామాయిల్ సాగును విస్తరించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతోంది. అయితే పామాయిల్ సాగు విషయంలో కొందరు అధికారులు ఆంక్షలు పెడుతున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. కొత్తగూడెం తదిర జిల్లాల్లో హక్కు పత్రాలు చేతిలో ఉన్నప్పటికీ ఆర్వోఎఫ్ఆర్ భూముల్లో సాగుకు ఆయిల్ పామ్ మొక్కలు ఇచ్చేది లేదంటూ ఆంక్షలు విధిస్తుండటంతో రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక అటవీ హక్కుల చట్టం పరిధిలో హక్కు పత్రాలు ఉన్నా పామాయిల్ సాగుకు అధికారులు ఆసక్తి చూపడం లేదని అంటున్నారు. మరోపక్క పోడు భూముల్లో బోర్లు వేయవద్దని, వేసినా వాటికి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వవద్దని అధికారులు అంటున్నారని పలువురు రైతులు వాపోతున్నారు.



సభలో పోడియం వద్ద నిలబడ్డ గద్దర్, మాట్లాడుతున్న మేడి పాపయ్యమాదిగ

## ఒక్కరోజైనా దళితుడిని సిఎంగా కెసిఆర్ చేయాలి

### ప్రజా గాయకుడు గద్దర్ డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** ఎందరో ఉద్యమకారులు ప్రాణాలు అర్పించి సాధించిన పెట్టిన తెలంగాణ రాష్ట్రానికి దళితుడిని ముఖ్యమంత్రిగా చేయాలని సిఎం కెసిఆర్‌ను ప్రజా గాయకుడు గద్దర్ డిమాండ్ చేశారు. బుధవారం బషీర్‌బాగ్‌లో జరిగిన మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగ్జీవన్‌రామ్ 116 జయంతి సభలో ఆయన ప్రసంగించారు. కనీసం ఒక్కరోజైన దళితుడ్ని సిఎంగా చేసి కెసిఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గద్దర్ సూచించారు. 125 అడుగుల బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటు కంటే దళితుడ్ని సిఎం చేయడమే ముఖ్యమన్నారు. తాను చనిపోయేలోగానైనా దళితుడ్ని సింఎగా చూడాలని ఉందన్నారు. రాజకీయాల్లో పేద కులాలకు అన్యాయం జరుగుతున్నదని 80 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు ఒక రాజకీయ శక్తిగా ఎదగాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వి.కృష్ణమోహన్‌రావు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య మాట్లాడుతూ డా.బి. ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ దళితులకు రెండుకళ్ళు వంటివారన్నారు. ఈ సభలో జయంతి ఉత్సవాల కమిటి వర్కింగ్ ఛైర్మన్‌లు మేడి పాపయ్య, జంగా శ్రీనివాస్,ప్రతినిధులు సంగీతం రాజలింగం, జి.శంకర్, రుక్మిణినాయక్ తదితరులు మాట్లాడారు. ఇదిలా ఉండగా గద్దర్ సభలో ప్రసంగించడానికి అర్ధగంట సేపువేదికపైన నిలబడవలిసి వచ్చింది. సభ జరుగుతున్న సమయంలో వేదికపైన ఉన్న పోడియా వద్దకు మరో పది మంది వక్తలు వచ్చి ప్రసంగించారు. కాని గద్దర్ మాట్లాడానికి అవకాశం కల్పించలేదు. అప్పటికి ఘగర్ ఉందని చెప్పిన సభ నిర్వహాకులుగాని, వక్తలుగాని పట్టించుకోలేదు. అర్ధగంట సమయం తరువాత గద్దర్‌కు మాట్లాడే అవకాశం రావడంతో ప్రసంగించారు.

# తమ్మినేనికి షర్మిల భయం పట్టుకుంది

### బిఆర్ఎస్‌తో ఒప్పందంలో భాగంగానే పాలేరులో తమ్మినేని పోటీ

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి గట్టు రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాలేరులో పోటీ చేస్తుందన్న భయం తమ్మినేనికి పట్టుకుందని, అందుకే అలా మాట్లాడుతున్నారని ఆ పార్టీ అధికార ప్రతినిధి గట్టు రాంచందర్‌రావు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్‌తో ఒప్పందం చేసుకుని పాలేరులో పోటీ చేస్తున్నాడన్నారు. పాలేరు ప్రత్యర్థి షర్మిల కావడంతోనే అమానించేలా వ్యవహరించారన్నారు. ఎక్కడ లేని అవమానం చేశారన్నారు. కలిసి పోరాడుదాం అంటే మాకు బిజెపి స్టేట్ మీద పంచుకోం అన్నాడు. బిఆర్ఎస్, బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అని మేము కూడా చెప్పామన్నారు. తమ్మినేని వైఖరి బిఆర్ఎస్‌కి అనుబంధంగా ఉందన్నారు. ఆ పార్టీతో ఒప్పదం చేసుకుని మాట్లాడాడు అన్నారు. తమ్మినేని పద్ధతిగా మాట్లాడలేదన్నారు. లోపల ఒక మాట, బయట ఒక మాట తమ్మినేని లెక్క మేము మాట్లాడలేదన్నారు. తక్కువ చేసి మాట్లాడే ప్రయత్నం తమ్మినేని చేశాడన్నారు. పాలేరులో షర్మిల గెలుపుఖాయం అన్నారు. రాష్ట్రంలో మునుగోడులో మద్దతు ఇచ్చింది మీరు కాదా అన్నారు. ప్రజల కోసం జైలుకు పోతం అని చెప్పిన మీకు బిఆర్ఎస్ ఎలా మద్దతు తెలిపారని ప్రశ్నించారు. తమ్మినేని దగ్గర ఒక ఫ్రస్టేటషన్ కనిపించిందన్నారు. కమ్యునిస్టులలో ఒక ఉత్సాహం ఉండేదని, ఇప్పుడు ఉత్సాహం కనిపించడం లేదన్నారు. తమ్మినేనికి రాజకీయ పరిపకత్వ లేదన్నారు. సిపిఎంకి దేశ వ్యాప్తంగా ఒక్కటే వైఖరి ఉంది అని అంటున్నారు. బిఆర్ఎస్‌తో కలవడం దేశ వ్యాప్త వైఖరేనా అన్నారు. ఆనాడు వైఎస్సార్ ఒక కమ్యునిస్టులా పాలన చేశారని, నిరుద్యోగుల పక్షాన ఉద్యమం చేసేందుకు అన్ని పార్టీల మద్దతు తీసుకుంటున్నాం, ఇటు రాష్ట్రంలో బిఆర్ఎస్, అటు కేంద్రంలో బిజెపి నిరుద్యోగులను పెంచుతూ పోతుందన్నారు. మాకు బిజెపికతో కలిసి పనిచేయాలని ఎప్పుడూ లేదు, అందరికి ఫోన్‌లు చేసినట్లే బిజెపికి ఫోన్ చేశానన్నారు.

## తగ్గిన మొక్కజొన్న ధరలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** యాసంగి పంటకు సంబంధించిన ఉత్పత్తులు చేతికంది వస్తున్నతరుణంలో మొక్కజొన్నధరలు తగ్గుముఖం పట్టాయి. వ్యాపారులు, దళారులు కుమ్మక్కై ధరలను తగ్గించివేస్తున్నారని రైతాంగం ఆరోపిస్తోంది. ఇదే సమయంలో క్వింటాల్‌కు 3 కిలోల వరకూ కోత పెడుతున్నట్లు చెబుతోంది. గత రెండు వారాల క్రితం తెలంగాణలో క్వింటా మొక్కజొన్న ధర 2,300 రూపాయల నుండి 2,500 రూపాయల వరకూ కొనుగోలు చేశారు. అయితే యాసంగిలో సాగు చేసిన మొక్కజొన్న మార్కెట్ లోకి ఎక్కువగా వస్తుండటంతో వ్యాపారులు రేటు తగ్గించారు. దీనికి తగినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. దీంతో ఇప్పుడు వాని క్వింటాల్‌కు 1,700 రూపాయల నుండి 1,900 రూపాయల వరకూ కొనుగోలు చేస్తున్నారు. అదే కామారెడ్డి జిల్లాలో క్వింటాలు మొక్కజ్నొ 1,950 రూపాయల వరకూ, జనగామ జల్లాలో 1,800 రూపాయల నుండి 1,900 రూపాయల వరకూ, మెదక్ జిల్లాలో 1,850 రూపాయలు, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో 1,750 రూపాయల నుండి 1,850 రూపాయల వరకూ ఇలా ఒక్కో జిల్లాలో ఒక్కో రేటు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు ఆపణలు వెల్లువెత్తుతున్నాయి. అదే మని అడిగితే ఇష్టమైతే అమ్మండి లేకుంటే తీసుకుపొండని నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగు విస్తీర్ణం ఈ సారి బాగా పెరగడంతో ప్రారంభంలోనే రేటు తగ్గితే మొత్తం పంట మార్కెట్‌లోకి వస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

## పిచ్చోడి చేతిలో రాయి ఉంటే ప్రమాదమే

### బండి సంజయ్‌పై మంత్రి కెటిఆర్ ఘాటు వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్5:** పదో తరగతి ప్రశ్న పత్రం లీకేజీ కుట్ర వెనుక సూత్రదారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా బండి సంజయ్‌పై బుధవారం ఘాటు విమర్శలు చేశారు. స్వార్థ రాజకీయాల కోసం విద్యార్థులు,నిరుద్యోగుల జీవితాలతో బిజెపి నేతలు చెలగాటమాడుతున్నారని విమర్శించారు. పదో తరగతి ప్రశ్నపత్రాలు లీక్,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్ట్ తదనంతర పరిణామాల నేపథ్యంలో ఆయన ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.' పిచ్చోడి చేతిలో రాయి ఉంటే వచ్చి పోయేటోళ్లకే ప్రమాదం. అదే పిచ్చోడి చేతిలో ఒక పార్టీ ఉంటే ప్రజాస్వామ్యానికే ప్రమాదం.స్వార్థ రాజకీయాల కోసం ప్రశ్నపత్రాలు లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు' అని కెటిఆర్ మండిపడ్డారు. తెలంగాణలో వరుసగా రెండు రోజులు టెన్త్ పరీక్ష ప్రశ్న పత్రాలు వాట్సప్‌లో ప్రత్యక్షం కావడం కలకలం రేపింది. దీనిపై బిఆర్ఎస్,బిజెపి మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఈ నేపథ్యంలో కెటిఆర్ ట్వీట్ చేశారు.

## సిఎం కెసిఆర్ వంచకుడు

### నిరుద్యోగులతో ముఖా ముఖి నిర్వహించిన షర్మిల

**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక మోసగాడు అని, ఉద్యోగాలు ఇస్తానని హామి ఇచ్చి మోసం చేసిన వ్యక్తి అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిరుద్యోగులతో ముఖాముః కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగం అని ఉద్యమంలో చెప్పి మోసం చేశాడని, రాష్ట్రంలో 10 లక్షల మంది నిరుద్యోగులు పరీక్షలు రాసి ఉన్నారన్నారు. పేపర్ లీక్‌తో అందరూ ఆందోళనలో పడ్డారన్నారు. పేపర్ లీక్ విషయంలో ఎందుకు సిబిఐ దర్యాప్తు చేయడం లేదన్నారు. సిబిఐ విచారణ జరిపించడంలో కెసిఆర్ ఎందుకు భయపడుతున్నాడు అన్నారు. కనీసం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేపర్ లీక్ కేసుపై చొరవ చూపించాలని కదా అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేశాయన్నారు. బిజెపి రెండు కోట్ల ఉద్యోగాలు అని మోసం చేసిందన్నారు. రెండు ప్రభుత్వాలు ప్రతి యేడాది ఉద్యోగాలు ఇచ్చి ఉంటే కనీసం 10 లక్షల ఉద్యోగాలు వచ్చేవన్నారు. రాష్ట్రంలో 1.91లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. బిస్వాల్ కమిషన్ ప్రకారం పూర్తిస్థాయిలో ఎందుకు భర్తీ చేయడం లేదన్నారు. టి సేవ్ ఫోరం ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించామని, అని పార్టీల మద్దతు కోరుతున్నామని అన్నారు. కలిసి వచ్చే పార్టీలతో కలిసి ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈనెల 7వ తేదిన డిప్యూటీ కలెక్టర్‌లకు వినతి పత్రం, 8న రిలే నిరాహార దీక్షలు, 9న



దిష్టిబొమ్మ దగ్ధం, 10న హైదరాబాద్‌లో టి సేవ్ ఫోరం సమావేశం, 12న కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగుల పక్షాన వైఎస్సార్ తెలంగాణ పార్టీ అనుక్షణం పోరాటం చేయాలన్నారు. వైఎస్సార్ పార్టీ ఏదో ఒక రోజు అదికారంలో వస్తుందని, కేసులు పెడతారు, ఎవరూ బయపడవద్దన్నారు.

## పత్తికి నాణ్యత నియంత్రణ

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పత్తి ఉత్పత్తుల నాణ్యతను మరింత పెంచేందుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. నాణ్యత లేని పత్తి దిగుమతులను తనిఖీ చేయడం, దేశంలోని వస్త్ర ఎగుమతు నాణ్యతను మెరుగుపరిచే లక్ష్యంతో పత్తి బేళ్లకు క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ (క్యూసిఒ)ను జారీ చేసింది. పత్తి బేళ్ల కోసం క్యూసిఒను విడుదల చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దేశీయంగా ఉత్పత్తి చేయబడిన పత్తి నాణ్యతను తనిఖీ చేయడం రైతులకు మరియు పరిశ్రమలకు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో బిఐఎస్ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ నిర్ధారిస్తుంది. ఈ ఆర్డర్‌ల కింద ఉన్న వస్తువులను బిఐఎస్ గుర్తు లేకుండా ఉత్పత్తి చేయడానికి, విక్రయించానికి లేదా దిగుమతి చేసుకునేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడదని స్పష్టం చేసింది. కాగా కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎఐ) అంచనా ప్రకారం 2022-23 సంవత్సరంలో పత్తి ఉత్పత్తి అంచనాను 33 మిలియన్ బేళ్లకు (ఒక్కొక్కటి 170 కిలోలు) పరిమితం చేసింది. కాగా దేశంలో అత్యధికంగా పత్తి సాగు చేసే మూడు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి కావడం విశేషం. మహారాష్ట్ర, గుజరాత్‌తో పోటీ పడుతూ తెలంగాణ రైతులు అత్యధిక విస్తీర్ణంలో పత్తిని సాగు చేస్తూ ఉత్పత్తి చేస్తున్నారు.

## తెలంగాణకు ఆంధ్రా ధాన్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ నుండి ధాన్యం ఇబ్బడి ముబ్బడిగా వస్తోంది. ఆంధ్రా ప్రాంతం నుండి ట్రాక్టర్లు, ట్రక్కులు, లారీలు, టర్బో లారీల్లో తెలంగాణలోని రైస్ మిల్లులకు వస్తున్నాయి. వివిధ జిల్లాలతో పాటు, ప్రధానంగా సరిహదు ప్రాంతాల్లోని సూర్యాపేట, నల్లగొండ తదితర జిల్లాల్లో రెండు రోజుల నుండి ఒక్కో రైస్ మిల్లుకు 8 నుండి 10 లారీల వరకూ ధన్యం దిగుమతి అవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇందువల్ల రాష్ట్రంలోని ధాన్యానికి మిల్లర్లు ధర తగ్గించినట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి.

రెండు రోజుల క్రితం వరకూ వరి ధాన్యం సన్నాలకు క్వింటాలు 2,350 రూపాయల నుండి 2,450 రూపాయల వరకూ మిల్లర్లు కొనుగోలు చేసినట్లు పలువురు రైతులు చెబుతున్నారు. అయితే రెండు రోజుల నుండి ఆంధ్రప్రదేశ్ నుండి ధాన్యం లారీలు వస్తుండటంతో క్వింటాలుకు 200 రూపాలయకు పైగా తగ్గించారని అంటున్నారు. ప్రస్తుతం క్వింటా వరి ధాన్యం సన్నాలు 2,150 రూపాయల నుండి 2,250 రూపాయలకు తగ్గించి మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

## జగ్జీవన్‌రామ్‌కు భారత రత్న ఇవ్వాలి: రావెల కిషోర్‌బాబు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** ఎపి మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఢిల్లీ నేత రావెల కిషోర్‌బాబు మాట్లాడుతూ దళితులు, గిరిజనుల అభ్యున్నతి కోసం బాబూ జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశారని అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్‌లను కాపాడుకుంటు వచ్చారని, కేంద్రంలో ఆనేక పదవులు చేపట్టి పదవులకే వన్నె తీసుకువచ్చారని ఆయనకు కే ంద్ర ప్రభు త్వం 'భారత రత్న' అవార్డును ప్రకటించాలని డిమాండ్ చేశారు. జగ్జీవన్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, రసమయి బాలకిషన్, ఎంఎల్‌సి ఎం.ఎస్. ప్రభాకర్, మాజీ ఎంపిలు వి.హనుమంతరావు, మల్లు రవి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఛైర్మన్‌లు ఎర్రోళ్ళ శ్రీనివాస్, బిజెపి నేతలు చింతల రామచంద్రారెడ్డి, గౌతం రావు, జయంతి ఉత్సవాల కమిటీ వర్కింగ్ ఛైర్మన్‌లు మేడిపాప య్య, జంగా శ్రీనివాస్‌తోపాటు వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ల ముఠా అరెస్టు

### ముగ్గురు నిందితుల అరెస్టు,రూ.7.25లక్షల సొత్తు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను తయారు చేసి వాహనదారులకు తక్కువ ధరకు అంటగడుతున్న ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 7.25లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మియాపూర్ పోలీసులు, ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా ఈ ముఠా ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 116 నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డిసిపి శిల్పావల్లి బుధవారం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా మర్పల్లికి చెందిన మహ్మద్ అన్వర్ షరీఫ్(28) నగరానికి వచ్చి మియాపూర్ న్యూహాఫీజ్‌పేట్ పరిధిలో నివాసం ఉంటున్నాడు. సులభంగా డబ్బు సంపాదించడం కోసం నకిలీ ఇన్సురెన్స్ సర్టిఫికెట్లు తయారు చేయాలని నిర్ణయించుకొని మియాపూర్‌లో అమైరా కమ్యూనికేషన్‌ను ఏర్పాటు చేశాడు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ప్రాంతంలో ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న మిర్జా ఇలియాజ్ భేగ్(62), న్యూ హాఫీజ్‌పేట్‌కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ జమీల్ హమ్మద్(46), హాఫీజ్‌పేట్‌కు చెందిన అజహార్‌లతో కలిసి నకిలీ సర్టిఫికేట్లను తయారు చేసి పలువురు వాహనదారులకు అందజేయసాగాడు. అన్వర్ షరీఫ్ ఒక్కో సర్టిఫికేట్‌ను 500నుంచి 1వెయ్యి రూపాయల వరకు తీసుకొని ఇలియాజ్ భేగ్, జమీల్ అహ్మద్, అజహార్‌లకు అందజేసేవాడు. వీరు వాహనదారులకు 2వేల నుంచి 2,500 రూపాయలు తీసుకొని అమ్మేవారు. కాగా పలు సందర్భాల్లో నకిలీ సర్టిఫికెట్లు తీసుకున్న వాహనదారుల కుటుంబ సభ్యులు సదరు సర్టిఫికెట్‌ను



నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న నకిలీ సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న డిసిపి శిల్పావల్లి

సక్రమమైనదిగా భావించి ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం తీసుకు వచ్చేవారు. ఈ విధంగా ప్రతి నెల పదుల సంఖ్యలో కేసులు బయటపడుతుండడంతో పోలీసులు దృష్టిసారించారు. దీంతో పోలీసులు అమైరా కమ్యూనికేషన్ మీద దాడి చేశారు. ఈదాడిలో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న అన్వర్ షరీఫ్‌తో పాటు వాటిని వాహనదారులకు అం దజేస్తున్న ఇలియాజ్ భేగ్, జమీల్ హమ్మద్‌లను అరెస్టు చేశారు. మరో నిందితుడు అజహార్ పరారీలో ఉన్నాడు. వీరివద్ద నుంచి 116 నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా విచారణలో నిందితులు 300 ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను విక్రయించినట్లు వెల్లడించారు. ఈ మేరకు నిందితుల వద్ద నుంచి 7.25లక్షల విలువైన నకిలీ సర్టిఫికెట్లతో పాటు రెండుకంప్యూటర్లు, ఓ ప్రింటర్, 4సెల్‌ఫోన్లు, 79వేల నగదును స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## డిజిపిపై ఎంఎల్ఎ రఘునందన్ రావు వ్యాఖ్యలను ఖండించిన ఐపిఎస్ అధికారుల సంఘం

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** డిజిపి అంజనీ కుమార్‌పై బిజెపి ఎంఎల్ఎ రఘునందన్ రావు అభ్యంతకరంగా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ఐపిఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మహిళా భద్రతా విభాగం డిఐజి సుమతి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గౌరవమైన ఎంఎల్ఎ పదవిలో వున్న రఘునందన్ రావు డిజిపి అంజనీ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఆమె తెలిపారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునేది పోలీసులేనని ఆమె గుర్తు చేశారు. పోలీసులు చట్టం ప్రకారం తమ విధులను నిర్వరిస్తారని, ఎవరికో ఒకరికి అనుకూలంగా ఎన్నడూ వ్యవహరించరని డిఐజి సుమతి గుర్తు చేశారు. డిజిపిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంఎల్ఎ రఘునందన్ రావుపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు ఐపిఎస్ అధికారుల సంఘం లేఖ రాసింది. **పోలీసు అధికారుల సంఘం ఖండన:** ఇదిలావుండగా డిజిపి అంజనీ కుమార్‌పై బిజెపి ఎంఎల్ఎ రఘునందన్ రావు అభ్యంతకరంగా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పోలీసు అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ బాధ్యతాయుతమైన ఎంఎల్ఎ పదవిలో వున్న వ్యక్తి అంతే బాధ్యతగా వుండాలని, ఇతరులపై ముఖ్యంగా 24 గంటలు ప్రజల రక్షణకోసం పనిచేసే పోలీసులపై ఇష్టానుసారం మాట్లాడవద్దని ఆయన హితవు పలికారు.

# కార్వాన్‌లో యువకుడి హత్య

### సయోధ్యపేరుతో పిలిచి హతమార్చిన వైనం

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఏప్రిల్ 5, ప్రభాత వార్త :** కార్వాన్‌లో యువకుడి హత్య సంచలనంగా మారింది. పాత కక్షల నేపథ్యంలో సయోధ్య పేరుతో చర్చించుకుందామని పిలిపించి కత్తిపోట్లు పొడిచి, రివాల్వర్‌తో కాల్పులు జరిపి ఓ యువకుడిని హత్యచేసిన సంఘటన టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటన కార్వాన్‌లో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కార్వాన్‌లోని హరిదాస్ నగర్‌లో నివాసముండే ఆకాష్ సింగ్‌కు (26), ఉప్పర బస్తీకి చెందిన అంబటి క్రాంతి సాగర్‌తో గత కొన్ని నెలల క్రితం గొడవ జరిగింది. ఈ క్రమంలో ఆకాష్‌సింగ్ అతని సోదరుడు రాహుల్ సింగ్‌లు అంబటి క్రాంతిసాగర్‌తో పాటు అతని అను చరులపై దాడి చేయడంతో పలువురికి గాయాలు అయ్యాయి. దీంతో పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి ఆకాష్‌సింగ్, రాహుల్ సింగ్‌లను జైలుకు పంపించారు. కొన్ని నెలల తరువాత బయటకు వచ్చిన ఆకాష్‌సింగ్‌పై కక్షపెంచుకున్న అంబటి క్రాంతిసాగర్ సమయం కోసం ఎదురుచూస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో కార్వాన్‌లో నివాసముండే ఇమ్రాన్‌తో ఆకాష్‌సింగ్‌తో సయోధ్యకు దుర్చుకుందామని కార్వాన్‌లోని ఇమ్రాన్ ఇంటివద్దకు పిలిపించాడు. దీంతో ఆకాష్‌సింగ్ అక్కడికి చేరుకోగా పథకం ప్రకారం అక్కడే వేచి ఉన్న అంబటి క్రాంతిసాగర్ తన వెంట తెచ్చుకున్న రివాల్వర్‌తో ఆకాష్‌సింగ్‌పై కత్తిపోట్లు పొడవడంతో పాటు మూడు రౌండ్ల కాల్పులు జరపడంతో ఆకాష్‌సింగ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ హత్య కేసులో అంబటి క్రాంతిసాగర్‌కు కార్వాన్ అమ్లాపూర్ జోషివాడికి చెందిన చందు అనే మరో యువకుడు సహకరించినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న సౌత్ వెస్ట్ జోన్ డిసిపి కిరణ్ ఖారే, కుల్సుంపుర డివిజన్ ఇన్‌చార్జి ఏసిపి సతీష్ కుమార్, టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్‌రావులు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని హత్యకు దారితీసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతిడి సోదరుడు వివేక్‌సింగ్ ఫిర్యాదు



హత్యకు గురైన ఆకాష్ సింగ్(ఫైల్)

మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సంఘటనా స్థలంలో మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నామని త్వరలో నిందితులను పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు. హత్యకేసులో ఇద్దరు నిందితులు పోలీసులసమక్షంలో లొంగిపోయినట్లు సమాచారం ఉన్నా పోలీసులు నిర్ధారించడం లేదు.

# ప్రజల దృష్టి మరల్చడానికే లీకేజి డ్రామా

## బిజెపి, బిఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడుతున్నాయి

### ప్రజా సమస్యల్ని పక్కతోవ పట్టిస్తున్న ప్రభుత్వం

### అర్ధరాత్రి బండిని అరెస్టు చేయాల్సిన అవసరం లేదు..

### సిఎల్పీ నేత భట్టి విక్రమార్క



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** హాథ్ సే హాథ్ జోడో, పీపుల్స్ మార్చ్ యాత్ర 21వ రోజుకు చేరింది.. యాత్రలో భాగంగా భట్టి అనేక విషయాలపై సమస్యలపై స్పందించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలి, వాటి నుండి దృష్టిని మళ్ళించాడానికి పేపర్ లీకేజిల వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చి మైండ్ గేమ్ ఆడుతున్నాయని దుయ్యబట్టారు. మొన్నటికి మొన్న టిఎస్పిఎస్, ఈ రోజు పదవ తరగతి ఇది ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనం పరిపాలన దక్షితలేని కేసిఆర్ ఈ రాష్ట్రాన్ని పరిపాలించడంలో అర్థం లేదు లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సరికాదు బిఆర్ఎస్ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. దోపిడి దొంగల చేతుల్లో నలిగిపోకుండా తమ భవిష్యత్తు కోసం విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తానని వాగ్దానం చేసిన బిఆర్ఎస్ ఇల్లు చక్కదిద్దుకోవడం వదిలేసి ఎన్నికలలో అన్ని పార్టీలకు ఫండింగ్ చేస్తాను అనడం హాస్యాస్పదం.

**ఓపెన్ కాస్ట్ మైనింగ్‌తో సింగరేణి ప్రాంతాన్ని బొందల గడ్డలుగా మార్చిన బిఆర్ఎస్:** బిఆర్ఎస్ ప్రభుత్వం ఓపెన్ కాస్ట్ మైన్లతో సింగరేణి ప్రాంతాన్ని బొందల గడ్డలుగా మార్చేసిందన్నారు, గాలి, నీరు, భూమితో పాటు ప్రజలను కాలుష్య కోరలకు నెట్టేస్తున్నారని, సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణిలో ఉద్యోగాలు ఎందుకు పెరగడం లేదు ఉన్న ఉద్యోగాలు ఎందుకు తగ్గిపోతున్నాయి వేల కోట్ల డిపాజిట్లతో లాభాల బాటలో ఉన్న సింగరేణి నేడు ఎందుకు అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.?సింగరేణి అప్పుల ఊబిలోకి నెట్టింది ఎవరు.? భూగర్భ గనుల్లో ప్రాణాలను పణ్ణంగా పెట్టి రక్తాన్ని చెమటగా చిందిస్తూ జాతికి వెలుగులు నింపినటువంటి కార్మికుల జీవితాల్లో చీకట్లను ఎందుకు నింపింది, సింగరేణిలో 60వేల మందిని ఉద్యోగాలను తొలగించి రోడ్డుపాలు చేశారని, స్వరాష్ట్రం వస్తే మన కొలువులు మనకే అని ఎంతో మంది బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, అందరాష్ట్ర కార్మికులను తీసుకువచ్చి అతి తక్కువ జీతాలలో శ్రమ దోపిడి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిని సమస్యల వలయంలోకి నెట్టింది ఎవరు. కేసిఆర్ పాలనలో అవినీతి కోరల్లో చిక్కుకున్న సింగరేణి పరిరక్షించుకోవాలంటే ఇందిరమ్మ రాజ్యం వస్తేనే సాధ్యం అని ఆయన అన్నారు.

# రాష్ట్రంలో పాలన గాడి తప్పింది

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ డ్రామ రసరందకంగా నడుస్తుందన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్‌లో రెండు వారాల తరువాత ఛైర్మన్‌ను విచారణ చేశారన్నారు. సిట్ విచారణ వద్దు సిబిఐ విచారణ కావాలని అఖిల పక్షం మొత్తం కోరిందన్నారు. మరోవైపు టెన్త్ పేపర్‌లు వరుసగా రెండు రోజులు లీకైందన్నారు. ఎగ్జామినేషన్ విధానంతో పనిచేయించే వ్యవస్థ ప్రభుత్వం దగ్గర లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ కార్యకర్తలపై నాన్‌బెయిలబుల్ కేసులు పెడుతున్నారన్నారు. ప్రభుత్వం అడిగిన వారు నోరు, అరెస్టులు చేయిస్తున్నారన్నారు. ప్రశాంత్, బండి సంజయ్‌తో వందల సార్లు ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందన్నారు. బిజెపి నేతలు అరెస్టు చేయడం ద్వారా బిఆర్ఎస్ లీక్‌ల మీదా పోరాడుతున్నట్లు, బిజెపి ఎక్స్‌పోజ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న టిఎస్‌పిఎస్‌సి సభ్యులు, ఛైర్మన్‌నుమార్చి కొత్త వారిని నియమించాలన్నారు.

## లీకేజిపై బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ఆరోపణలు ఖండిస్తున్నాం

### టిపియుయస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు, నవాత్ సురేష్

**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్కాసుమన్‌లు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు పేపర్ లీకేజీలో ఉన్నారని చెప్పడాన్ని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు, నవాత్ సురేష్‌లు ఖండించారు. ప్రజాప్రతినిదులు ఇలాంటి నిందారోపణలు చేసే ముందు నిజాలు తెలుసుకుని మాట్లాడాలని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సూచించారు. తాము ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా వ్యవహరించమని, మేము ఏబిఆర్ఎస్ఎం న్యూఢిల్లీకి అనుబంధంగా మాత్రమే ఉంటామన్నారు. ఉపాధ్యాయుల శ్రేయస్సు, విద్యారంగ ఉన్నతి కోసమే పనిచేస్తామన్నారు. పేపర్ లీకేజీకి సంబంధించిన బందప్పకు టిపియుయెస్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. లీకేజీ ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు ఉపాధ్యాయుడు జిటిఏకు జిల్లా అధ్యక్షులుగా ఉన్నారన్నారు.

# ప్రజలను తప్పుదోవ పట్టించడానికే బిజెపి క్షుద్ర రాజకీయాలు

## లీకేజీ వ్యవహారంలో పాత్ర అంతా బిజెపి నాయకులదే, ఎమ్మెల్యే కొనుగోలు లాంటిదే ప్రశ్నపత్రాల లీకేజీ డ్రామా

### బండి సంజయ్‌పై లోక్‌సభలో అనర్హత వేటు వేయాలి: మంత్రి హరీష్‌రావు

**మెదక్ రూరల్, ఏప్రిల్5 ప్రభాతవార్త:** ప్రజలను తప్పుదోవ పట్టించడానికే బీజేపీ క్షుద్ర రాజకీయాలు చేస్తుందని, ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారాంలో పాత్ర అంతా బీజేపీ నాయకులదే అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. బుధవారం మెదక్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో బీజేపీ సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తుందని, తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా విద్యార్థుల జోలికి వచ్చి వారి జీవితాలో చలగాటం ఆడుతున్నారని మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. దొంగే దొంగా దొంగా అన్న చందంగా పేపర్ లీకేజీ వ్యవహారంలో ముఖ్య పాత్ర పోషించిన వారందరూ బీజేపీ నాయకులతోనే కొన్ని కొన్ని సందర్భాల్లో కలిసి ఉన్నట్లు ఫోటో ఆధారాలు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేకనే విద్యార్థులతో జీవితాలో చలగాటం ఆడుతున్నారన్నారు. మంగళవారం పదవ తరగతి పేపర్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ కుట్ర బయట పడిందని, దానితో రాజకీయ లబ్ధి కోసం బీజేపీ ఇంత నిసిగ్గుగా దిగుజారుతుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. విద్యార్థులు, రైతులు, అన్ని వర్గాల వారు బీజేపీ కుట్రలను గమనిస్తున్నారన్నారు. తాండూర్‌లో లీకేజీకి పాల్పడ్డ టీచర్ బీజేపీ ఉపాధ్యాయ సంఘంలో ఉన్నారన్నారు. మంగళవారం అరెస్టయిన ప్రశాంత్ కూడా బీజేపీకి చెందిన వాడిగా తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం పేపర్ లీకేజీ జరిగిందని ధర్నా చేసిన బీజేపీ సాయంత్రం వచ్చేసారికి నిందితులను విడుదల చేయాలని మళ్లీ ధర్నా చేశారన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో, ఎమ్మెల్యేలు కొనుగోలు, టీఎస్‌పీఎస్సీ ప్రశ్నా పత్రాలు లీకేజీ, తాజాగా పదవ తరగతి ప్రశ్నా పత్రాల లీకేజీ మొత్తం బీజేపీ అనుబంధ సంస్థల వారే చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారన్నారు. నిందితుడు 2 గంటల్లోపు 140 సార్లు బండి సంజయ్‌తో మాట్లాడినట్లు కాల్ రికార్డ్స్ ఉన్నాయని అన్నారు. యూపీ, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు నిత్య కృత్యమే అన్నారు. అక్కడి ప్రభుత్వాల నుండి తెలంగాణ బీజేపీ కార్యకర్తలు నేర్చుకుంది ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో హోదిలే ప్రసక్తే లేదని, ఎంతటి వారైనా తగిన మూల్యం చెల్లించాల్సిందే అన్నారు. ఎంతో కష్టపడి పరీక్షలు రాసే విద్యార్థుల జీవితాలో చలగాటం ఆడటం బీజేపీకి తగదన్నారు. తెలంగాణను భ్రష్టు పట్టించడానికి బీజేపీ కంకణం కట్టుకుందని, ఈ కుట్రలన్నింటినీ ఎలా భగ్నం చేయాలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలుసని అన్నారు. చట్టం ఎవరికైనా ఒకటే కాబట్టి బండ సంజయ్‌ను లోక్‌సభలో అనర్హత వేటు వేయాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరునున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మాజీ వైస్ ఛైర్మన్ రాగి అశోక్, పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్ తదితరులు ఉన్నారు.



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

# రిమాండ్ రిపోర్ట్‌లో ఏం ఉంది?

అభాసుపాలు చేసి లబ్ధి పొందేందుకు పార్లమెంటు సభ్యుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుట్రపన్నారని, దీనికి పలువురు వ్యక్తులు, పార్టీకి చెందిన కొందరు సహకరించారని పోలీసులు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. బండి సంజయ్‌ను అరెస్ట్ చేసి హన్మకొండ మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టిన సమయంలో రిమాండ్ రిపోర్టును పోలీసులు కోర్టుకు సమర్పించారు. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్నందున నిందితులను స్వేచ్ఛగా తిరగనిస్తే పరీక్షలకు ఇబ్బందికలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బండి సంజయ్‌తో పాటు మాజీ విలేకరి ప్రశాంత్, మహేష్, శివగణేష్‌లను అరెస్ట్ చేసినట్లు వివరించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న సుభాష్, శశాంక్, శ్రీకాంత్, శ్రామిక్ అలియాస్ నానిలు వర్షిత్ అలియాస్ చందులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శివప్రసాద్ ఇచ్చిన పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తును ప్రారంభించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు ఇంకా ప్రాథమిక స్థాయిలోనే ఉందని, ఈ వ్యవహారంలో మరికొంతమంది పాత్ర ఉందన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. పరారీలో ఉన్నటవారిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. హిందీపేపర్ బయటకు రావడానికి ముందు రోజు కూడా తెలుగు ప్రశ్నపత్రం బయటకు రావడంతో వరుసగా పేపర్ల లీకేజీ చేసి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడంతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో అయోమయం కలిగించేందుకు కుట్రపన్నినట్లు రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేశారు. నిందితుల నుంచి సేకరించిన సెల్‌ఫోన్ కాల్స్, వాట్సప్ చాటింగ్ ద్వారా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు లభించిన స్పష్టమైన ఆధారాలను పోల్చి నిందితులను అరెస్ట్ చేసినట్టు రిమాండ్ రిపోర్టులో తెలిపారు. నిందితులపై ఐపిసి సెక్షన్లు 120(బి), 420, 447, 505(1)(బి), పబ్లిక్ ఎగ్జామినేషన్ అక్రమాల నివారణ చట్టం 1997 ప్రకారం 4 (ఎ), 6, ఆర్/డబ్ల్యు, ఐటిచట్టం సెక్షన్ 66 డి వంటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇది సిఆర్‌పిసి (ఇ) కిందకు వస్తుంది కాబట్టి ముందుగా 41 (ఎ) కింద నోటీసు ఇవ్వవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా, అత్యంత సమర్థవంతంగా పరీక్షలను నిర్వహిస్తుంటే పరీక్ష కేంద్రంలోకి వెళ్లి ప్రశ్నపత్రాన్ని అక్రమ పద్దతుల ద్వారా పొందడం, దానిని ఫోటో తీసి వాట్సప్ ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా సర్క్యులేట్ చేయడం అత్యంత హేయమైన, తీవ్రమైన నేరమని, ఇలాంటి వారిని విడుదల చేస్తే ఇలాంటి ఘటనలు మరిన్ని జరుగుతాయని పేర్కొన్నారు. నిందితులకు కనీసం 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించాలని కోరారు,

# టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం...

## ముగ్గురు నిందితుల రెండవ రోజు కస్టడీ విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం వ్యవహారంలో అరెస్టయిన ప్రశాంత్, రాజేందర్, తిరుపతయ్యలను సిట్ అధికారులు వరుసగా రెండవ రోజు కస్టడీలో విచారించారు. మూడవ దఫాగా అరెస్టయిన ఈ ముగ్గురు ని ందితులను నాంపల్లి కోర్టు అనుమతితో మంగళవారం నాడు సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకోవడం తెలిసిందే. మొదటి రోజు ఆరు గంటల పాటు వీరిని విచారించిన సిట్ అధికారులు రెండవ రోజైన బుధవారం నాడు దాదాపు ఆరు గంటల పాటు విచారించారని తెలిసింది. వీరి నుంచి ఏఈ పరీక్ష లీకేజి వ్యవహారంతో పాటు వీరికి ఈ ప్రశ్నా పత్రం సమకూర్చిన రేణుక ఆమె భర్త డాక్యా నాయక్‌ల గురించి ప్రశ్నించినట్లు సమాచారం. ఈ ముగ్గురి కస్టడీ గురువారంతో ముగియనుంది. అనంతరం వీ రిని రిమాండుకు చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు. మరోవైపు ఈ స్కాంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ వ్యవహారంలో సిరిసిల్లా జిల్లా మల్యాల మండలంలో సిట్ అధి కారుల విచారణ కొనసాగుతోంది. ఇదే ప్రాంతంలోని తాటిపల్లి గ్రామంలో సిట్ అధికారులు ప్రత్యేకంగా విచారిస్తున్నారు. ఈ స్కాంలో అరెస్టయిన కమిషన్ ఉద్యోగి రా జశేఖర్ సొంత గ్రామం ఇది కావడం, ఇక్కడి నుంచి కొందరు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ రాయడం, ఇందులో కొందరు మంచి మార్కులతో మెయిన్స్‌కు అర్హత సాధించడం తో వీరిని సిట్ అధికారులు విచారిస్తున్నారు.

# రాజస్థాన్ రాయల్స్‌పై పంజాబ్‌కింగ్స్ విక్టరీ

## ఐదు పరుగుల తేడాతో రాయల్స్ ఓటమి



**గువాహతి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లు చెలరేగిపోయారు .మ్యాచ్‌లో కెప్టెన్‌శిఖర్‌ధావన్ 86 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 56 బంతుల్లో తొమ్మిది ఫోర్లు, మూడు సిక్స్‌లు సాధించాడు. మరో ఓపెనర్ ప్రభసిమ్రాన్‌సింగ్ 60 పరుగులుచేసి అర్థశతకం సాధించాడు. 34 బంతుల్లో ఏడు ఫోర్లు మూడు సిక్స్‌లు తన ఖాతాలో వేసుకున్నాడు. టాస్‌ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన పంజాబ్‌కింగ్స్ టీమ్ 4 వికెట్లనష్టానికి 197 పరుగులుచేసింది. రాజస్థాన్ బౌలర్లలో జేసన్ హోల్డర్ రెండు, అశ్విన్‌ఛాహల్‌లు చెరొక వికెట్‌తీసారు. భానుక రాజపక్స రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన రాజస్థాన్ రాయల్స్ జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 192 పరుగులేచేయడంతో పంజాబ్‌కింగ్స్ ఐదుపరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్‌గెలిచిన తొలుతరాజస్థాన్ కెప్టెన్ సంజుశాంసన్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దాంతో శిఖర్‌ధావన్‌తోకలిసి పంజాబ్ ఇన్నింగ్స్‌ని ప్రారంభించిన ప్రభసిమ్రాన్ ఫస్టనుంచే బౌండరీల మోత మోగించాడు. తొలుత పేసర్‌కెఎం ఆసిఫ్‌కి వరుస సిక్సర్లు కొట్టిన ప్రభసిమ్రాన్ ట్రెంట్‌బౌల్ట్‌ని కూడా వదల్లేదు. మరోవైపు నెమ్మదిగా ఆడిన శిఖర్‌ధావన్ స్పిన్నర్ చాహల్ బౌలింగ్‌లో సిక్స్‌తో గేర్ మార్చాడు. ఈ క్రమంలో తొలివికెట్‌కి 9.4 ఓవర్లలో 90 పరుగుల భాగస్వామ్యం వచ్చింది. ప్రభ సిమ్రాన్‌ని జేసన్‌హోల్డర్ ఔట్‌చేయగా తర్వాత వచ్చిన భానుకరాజపక్సె నిమిషాల్లోనే గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. అయితే నంబర్ ఫోర్‌లో వచ్చిన జితేశ్‌శర్మ 27 పరుగులుచేసాడు. 16 బంతుల్లో రెండుఫోర్లు, ఒకసిక్స్ సాధించి కెప్టెన్ గబ్బర్‌కు మంచి మద్దతిచ్చాడు. దీనితో స్వేచ్ఛగా షాట్లు ఆడిన గబ్బర్ సెంచరీ సాధించేలా కనిపించాడు. కానీ చివరిలో సికిందర్‌రజా ఒకటి, షారూక్‌ఖాన్ 11 పరుగులుచేసినా వేగంగా ఆడలేకపోయారు. దాంతో గబ్బర్‌కి ఎక్కువ బంతులు ఆడే ఛాన్స్‌రాలేదు. ఈ నేపథ్యంలో 86 పరుగులతో క్రీజులో నాటౌట్‌గా నిలిచాడు. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 175పరుగులుచేసింది. 11 బంతుల్లో 34 పరుగులుచేయాల్సి ఉన్న రాజస్థాన్ చివరినిమిషం వరకూ గట్టిపోటీ ఇస్తూ స్కోరుబోర్డును పరుగులు పెట్టించింది. 18.3 ఓవర్లు పూర్తయ్యేసరికి రాజస్థాన్‌జట్టు పది బంతుల్లో 29 పరుగులు అవసరం అయ్యేస్థితిలో ఉంది. పరుగులుసాధించాలంటే ఆరార్‌జట్టుకు 17.4 రన్‌రేట్ అవసరం ఉంది. ప్రస్తుతం 9.22 రన్‌రేట్ ఉన్నట్లు కామెంట్రీ బాక్స్‌నుంచి వినిపించింది. చివరకు రాజస్థాన్ జట్టుకు ఐదు బంతుల్లో 13పరుగులు అవసరం అవుతున్న తరుణంలో మ్యాచ్ ఆసాంతం ఉత్కంఠభరితంగామారింది. చివరి బ్యాటర్లుగా రాజస్థాన్ జట్టులోజేసన్ హోల్డర్, ధృవ్ జ్యూరెల్‌లు చివరి రెండు బంతులతో అవిరళ కృషిచేసినా ఫలితం లేకపోయింది. చివరకు ఐదే ఐదు పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది.

# వైభవంగా సీతారామ కల్యాణం



బుధవారం ఒంటిమిట్టలో వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణం

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఎపి మంత్రి పెద్దిరెడ్డి దంపతులు, మంత్రి కొట్టు సత్యనారాయణ

### భక్తజన సంద్రంగా మారిన ఒంటిమిట్ట

**ఒంటిమిట్ట ఏప్రిల్5 ప్రభాతవార్త :** సిరికాల్యణవపు బొట్టును బెట్టి మణిబాసికమును నుదుటను గట్టి పెళ్ళి కూతురై వెలసిన సీతమ్మ తల్లికి సంపంగి నూనె కురులను దువ్వి, సోంపుగా కస్తూరి నామము దిద్ది పెళ్లి కోడుకైన రామయ్య తండ్రికి వేద మంత్రాల సాక్షిగా మంగళవాయిద్యాలు, రామనామ సంకీర్త నల నడుమశోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణ చైత్ర మాస శుక్లపక్ష చతుర్థశి బుధవారం రాత్రి 9.30 గంటలకు హస్తా నక్షత్ర యుక్త శుభలగ్నంలో దరశరథ మహారాజు తనయుడు శ్రీరామచంద్రమూర్తి జనకుని ముద్దుల తనయనుసిగ్గులమొలక సీతమ్మను పరిణయమాడాడు. కమనీయం, రమణీయమైన ఈ సుందర దృశ్యాన్ని తిలకించిన ఆశేష భక్తజ నం భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. లోక కాల్యాణార్థం జగమేలే కైవల్య ధాముని జగత్ కల్యాణం ఆంధ్రా ఆయుద్యా ఒంటిమిట్ట రామయ్య దివ్య క్షత్రంలో తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా జరిగింది. కోదండరామయ్య సీతమ్మ వారిని పరిణయమాడిన వేళ శిల్పకళ శోభితమైన కల్యాణ మండపం వైకుంఠాన్ని తలపించింది. ఒంటిమిట్ట కోదండారముని కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరుపున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు మరియు డిప్యూటి సి.ఎం. దేవాదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ పట్టు వస్త్రాలు ముత్యాల తలం బ్రలను సంప్రదాయం ప్రకారం స్వామి వారికి సమర్పిస్తారు. ఒంటిమిట్టలోని కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద బుధవారం రాత్రి 7 గంటలకు సీతరామచంద్రులకు నిర్వహించిన ఎదుర్కోలు ఉత్సవం సంప్రదాయం బద్దంగా సాగింది. నూతన పట్టు వస్త్రాలు తిరుమల తిరుపతి దేవస్థానం సమర్పించిన బంగారు కిరీటాలు,ఆభరనాలు వివిధ పుష్పాలతో ఆలంకరణలు చేశారు.

# వచ్చే ఎన్నికల్లో ఎపిలో టిడిపి గెలుపు ఖాయం

## విజయం సాధించి మళ్లీ అధికారంలోకి వస్తాం, ఎమ్మెల్సీ గెలుపుతో పార్టీకి పెద్ద జోష్: చంద్రబాబు

**విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం పార్టీయేనని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చింది శాంపల్ గెలుపు మాత్రమేనని, వచ్చే ఎన్నికల్లో టిడిపికి పెద్ద విజయం ఖాయమని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొ న్నారు. విశాఖలో జరిగిన టిడిపి పార్టీ జోన్-1 సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 రోజుల ముందు ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించినా ప్రజలు మద్దతు పలికి గెలిపించారని, ఒక గెలుపు విజయం ఇస్తుంది. ఒక గెలుపు కుంగదీస్తుందని, ఎమ్మెల్సీ గెలుపు పార్టీకి పెద్దజోష్‌నిచ్చిందన్నారు. వైఎస్సార్సీ అంటున్నట్టు వైనాట్-175 కాదు, ఇప్పుడు చెపుతున్నా వై నాట్ పులివెందుల ఎప్పుడు కూడా మనిషి అనేవాడు భూమిమీద నడవాలి కానీ, జగన్ ఆకాశంలో నడిచాడు. నాకు అడ్డం లేదు అనుకు న్నాడు. అడ్డదారులు తొక్కాడని కాని బొక్క బోర్ల పడ్డాడు అని ఎద్దేవాచేశారు.తెలుగుదేశంతో పెట్టుకున్న జగన్‌ను చిత్తు చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలుపుతారు పార్టీ ఎమ్మెల్యేలను జగన్ నిన్నటి వరకు హీనంగా చూశాడు. ఇప్పుడు వారికి గౌరవం ఇస్తాను అంటున్నాడు. మనకు గత ఎన్నికలలో 23 సీట్లు వస్తే ఇది దేవుడి స్క్రిప్ట అని హేళన చేశాడు. అందుకప దేవుడి ఆ స్క్రిప్ట్ తిరగరాశాడు. 23వ సంవత్సరం..23వ తేదీ. 23 ఓట్లతో మన ఎమ్మెల్సీ గెలిచారు. ఇదీ దేవుడి స్క్రిప్ట్ రాజకీయ పార్టీలపై కేసులు పెట్టడం శుక్రవారం వస్తే ప్రజల ఆస్తుల మీదకు ప్రొక్లైనర్లు పంపడం చేశాడు తప్పుడు పనులు చేసిన జగన్‌కు మొన్నటి ఎన్నికలు గుణపాఠం అని తెలిపారు. మొన్నటి వరకు 80 మంది ఎలమ్మెలను తీసేస్తానను అన్నాడు...ఇప్పుడు బాబ్బాబు అంటున్నాడు జగన్‌కు వెన్నులో వణుకు పుట్టిందన్నారు. మనల్ని అవహేళన చేసిన వారికి మైండ్ బ్లాక్ అయ్యింది మొన్న జరిగిన ఎన్నికల్లో వచ్చిన తీర్పుకు కూడా జగన్ వక్రభాష్యం చెప్పాడు అని అన్నారు. ఓటమిని ఒప్పుకోడని మనస్తత్వం ఉన్న వ్యక్తి ఆయన అని అన్నారు. ప్రజలను బటన్ బ్యాచ్ అని జగన్ ప్రజలను అవమానించారు. ప్రజల డబ్బులు ప్రజలకు పంచి లబ్దిదారులను బటన్ బ్యాచ్ అని అన్నారు. బాదుడే బాదుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంతో ప్రజల్లో చైతన్యం తెచ్చాం అని తెలిపారు. జగన్ ఇక ఏ ఎన్నికల్లో గెలవడు.. ప్రజా జీవితానికి జగన్ అనర్హుడు తెలుగుదేశం దేశంలో చక్రం తిప్పిన పార్టీ నాడు దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన ఘనత ఉన్న పార్టీ టిడిపి ఒక ప్రాంతీయ పార్టీ సాధించిన ఘనత అది తెలుగుదేశం పార్టీ లేకుండా చేయడం నీవల్ల కాదు నాయానా అని హెచ్చరించారు. ఒంటిమిట్ట శ్రీరాముడి పెళ్లికి ముఖ్యమంత్రి ఎందుకు వెళ్లలేదు? అని ప్రశ్నించారు. నాకు నచ్చిన నగరం విశాఖపట్నం నీతి నిజాయితీ ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్ర ఇప్పుడు ఆ ఉత్తరాంధ్ర ప్రజలే ఎన్నికల్లో కర్ర కాల్చి జగన్‌కు వాత పెట్టారు అని అన్నారు. హుద్‌హుద్ వచ్చినప్పుడు ఇక్కడే మాకం వేసి సాయం అందేలా చేశా. తిత్లీ వస్తే ఆ ప్రాంతం కోలుకున్న తరువాతనే అక్కడ నుంచి వెళ్లాను నాలుగేళ్ళ అయ్యింది ఈ జగన్ ఉత్తరాంధ్రకు ఏం చేశాడు చెప్పగలడా? ఒక పని చేయని జగన్‌ను ఉత్తరాంధ్ర ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించాలి, వంశధార, నాగావళి అనుసంధానం పూర్తి అయ్యి ఉంటే ఈ మూడు జిల్లాల్లో నీటి ఎద్దడి లేకుండా ఉండేది అని వివరించారు. ఉత్తరాంధ్ర ఇరిగేషన్‌పై 1600 కోట్లు ఖర్చు పెడితే ఈ ప్రభుత్వం కనీసం 400 కోట్లు కూడా ఖర్చుపెట్టలేదు. నాడు తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ ఇప్పుడు దేశంలో పర్ క్యాపిటా ఇన్ కంలో టాప్‌లో చేరింది. తెలంగాణ అలా ముందుకు వెళుతుంటే ఎపిలో మాత్రం అప్పుల్లో మునిగిపోయిందన్నారు. జగన్ ప్రభుత్వం ఎడ్యుకేషన్ వ్యవస్థను కూడా నాశనం చేసింది. రాష్ట్రానికే తమానికం అయిన గీతం విద్యాసంస్థను కూల్చడానికి జగన్ ప్రొక్లెయిన్ తీసుకుని వెళ్లాడు విశాఖలో ఐఐఎం పెట్టాం, ట్రైబల్ యూనివర్సిటీ కేటాయించాం కానీ ఈ సీఎం రంగులు వేసుకోవడం తప్ప ఏమి చేయడం లేదన్నారు.



బుధవారం విశాఖలో జరిగిన టిడిపి జోన్-1 సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

# బండి సంజయ్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి: మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్5:** తల్లిదండ్రుల మానసిక క్షోభకు కారకుడైన బండి సంజయ్‌కు ఆ పదవిలో ఉండే నైతిక హక్కులేదని, తక్షణమే లోక్‌సభ స్పీకర్ ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో లబ్ధిపొందాలనుకుంటే ప్రజల మనసులు గెలవాలే కానీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన వ్యక్తులు చేసే పనేనా అని ప్రశ్నించారు. బుధవారం బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది విద్యార్థుల పరీక్షల పేపర్ లీకేజే వ్యవహారం అంతా బిజెపి కేంద్ర పార్టీ కనుసన్నల్లోనే జరుగుతుందన్నారు. దీనికి ప్రధాని నరేంద్రమోడీ దగ్గరి నుంచి మొదలు పెడితే కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహా అందరూ సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దశాబ్దాలుగా ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు జారీ చేస్తే భర్తీ ప్రక్రియను ఆపేందుకు లీకులను తెరలేపారని ఆరోపించారు. ఆఖరికి పదో తరగతి పరీక్షా పేపర్లు లీకేజీకి కుట్ర పన్నిన బండి సంజయ్‌ను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు.బిజెపి పన్నిన కుట్రలను అమాయకులు బలికాకూడదని ఆయన సూచించారు. బండి సంజయ్,రేవంత్‌రెడ్డి జాతీయ పార్టీలకు రాష్ట్ర అధ్యక్షులు అయినప్పటి నుంచి రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్వార్థ రాజకీయాల కోసం సంఘ విద్రోహాలు సృష్టించే దుశ్చర్యలను తలపించే విధంగా బండి సంజయ్ చర్యలు ఉన్నాయని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-26

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్5:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు బాగా తగ్గాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 26 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,604పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5191 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,86,54,609 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,351 మంది కోలుకోగా (99.50శాతం) బుధవారం 23 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 142కు చేరింది. బుధవారం జిహెచ్ఎంసి పరిధిలో 5 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.



## మెగా కపుల్ బేబీషవర్ సెలబ్రేషన్స్

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల .. ఈసమాజం బాగుండాలంటూ మాతృత్వం కోసం పిలుపునిచ్చే వ్యక్తుల్లో ఎపుడూ ముందుంటారనే సంగతి తెలిసిందే.. ఈ వారాంతంలో ఆమె తన భర్త గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్‌తో కలిసి దుబాయ్‌లో బేబీ షవర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి దగ్గరి స్నేహితులు, కుటుంబ సభ్యులు మాత్రమే పాల్గొన్నారు.. ఈ వేడుకలోరామ్‌చరణ్, ఉపాసన జంట చూడ ముచ్చటగా ఉంది.. ఉపాసనకు ఎల్లప్పుడూ మద్దతు అందించే ఆమె సోదరి అనుష్పాల కామినేనేని , సింధూరిరెడ్డి ఈ పార్టీని అద్భుతంగా నిర్వహించారు. ఇవి వారికి మరపురాని క్షణాలుగా చెప్పవచ్చు.. ఉపాసన అమ్మమ్మ ఈ వేడుకలో హుందాగా కన్పించి అందరి హృదయాలను దోచుకున్నారు. ఉపాసన, రామ్‌చరణ్‌తో కలిసి జరుపుకున్న ఈ వేడుకలకు సంబంధించిన మధుర జ్ఞాపకాలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇదిలా ఉండాగా, అపోలో హాస్పిటల్స్ సిఎస్ఆర్ వైస్ ఛైర్‌పర్సన్‌గా, యువర్ లైఫ్ వ్యవస్థాపకురాలిగా, దాతృత్వాని కొనసాగిస్తూనే సమాజంలో బాగుకోసం అచంచలమైన నిబద్ధతను చూపించారు. సమాజంలో సానుకూల ప్రభావాన్ని సృష్టించటానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. రామ్‌చరణ్, ఉపాసన కామినేనికొణిదెల జంట చాలా మందికి ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తున్నారు. త్వరలోనే తల్లిదండ్రులుగా మారబోతున్న వీరి కొత్త ప్రయాణం చాలా గొప్పగా ఉంటుందనటంలో సందేహం లేదు.

## 'మ్యూజిక్ స్కూల్' నుంచి లిరికల్ సాంగ్


ఓ అపార్ట్‌మెంట్‌లో కొందరు చిన్న పిల్లలు కలిసి ఫుట్‌బాల్ ఆడుకుంటారు. అంతలో వారి దగ్గరికి వారి ఫ్రెండ్ వస్తుంది. ఈ మమ్మీలంతా ఎపుడూ చదువు చదువనే అంటుంటారు. పాట గీటా టైమ్ వేస్ట్ అంటారు.. అంటూ ఇప్పటి తల్లిదండ్రులు ఎలా ఆలోచిస్తున్నారనే విషయాన్ని పాట రూపంలో చక్కగా పాడింది ..అసలు ఆ అమ్మాయి ఎవరు? ఎపుడూ చదువుకోకుండా అప్పుడప్పుడు ఆటపాటలను నేర్చుకోవాలని ఎందుకు చెబుతుందనే విషయం తెలియాలంటే మే 12న తెలుగు,



హిందీ, తమిళ భాషల్లో రిలీజ్ అవుతున్న మ్యూజిక్ స్కూల్ సినిమాచూడాల్సిందే అంటున్నారు దర్శక,నిర్మాత పాపారావు బియ్యాల.. ఈసినిమాను హిందీలో పివిఆర్ ,తెలుగులో ఎస్వీసి బ్యానర్‌పై దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారు.. యామిని ఫిల్మ్స్ బ్యానర్‌పై షర్మన్ జోషి, శ్రియాశరన్, షాన్, సుహాసిని మూవీలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రల్లో రూపొందింది.. మ్యాస్ట్రో ఇళయ రాజా సంగీతం అందిస్తున్నారు.. పక్కా ప్రమోషనల్ ప్లానింగ్‌తో అందరినీ ఆకట్టుకుంటున్న ఈ మూవీనుంచి బుధవారం చదువే..చదువంతా.. అనే లిరికల్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది.. పాటలో ఇప్పటి విద్యావ్యవస్థ ఎలా ఉంది.. దాని వల్ల పిల్లలపై ఒత్తిడి ఎలా పెరిగిపోతుందనే విషయాలను చక్కగా చెప్పే ప్రయత్నం చేశారు.. ఇందులో మొత్తం 11 పాటలున్నాయి..




## 'ఉస్తాద్ భగత్‌సింగ్': షూటింగ్ స్టార్ట్



గబ్బర్‌సింగ్ వంటి బిగ్గెస్ట్‌బ్లాక్ బస్టర్ తర్వాత పవన్‌కల్యాణ్, దర్శకుడు హరీష్‌శంకర్ జోడీ ఇపుడు ఉస్తాద్ భగత్‌సింగ్ కోసం రెండోసారి చేతులు కలిపారు. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తు న్నారు. ఈసినిమాలో పవన్‌కల్యాణ్‌కు జోడీగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రం గత డిసెంబర్‌లో పలువురు సినీప్రముఖుల పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే.. బుధవారం నుంచి ఈసినిమా చిత్రీకరణ మొదలైంది..ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ అనంద్ సాయి రూపొందించిన అద్భుతమైన పోలీసు స్టేషన్ సెట్‌లో మొదటి షెడ్యూల్ జరగనుం ది.. కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్న ఈ షెడ్యూల్‌లో పవన్‌కల్యాణ్ తోపాటు ఇతర ముఖ్యతారాగణం పాల్గొననుంది.. ఈచిత్రం కోసం అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీ తం అందిస్తున్నారు.. అశుతోష్ రాణా, నవాబ్‌షా, కేజీఎఫ్ అవినాష్ , గౌతమి, నర్రా శ్రీను, నాగమహేష్, టెంపర్ వంశీ నటిస్తు న్నారు.



## పౌరాణిక ప్రణయగాథ 'శాకుంతలం'

అనిర్వచనీయమైన ప్రేమ, భావోద్వేగాల కలబోతగా రూపొందిన అజరామరమైన పౌరాణిక ప్రణయగాథగా రూపొందుతోంది 'శాకుంతలం'మూవీ.. లేడీ కన్నులు, నెమలి నడక, సివంగి నడుము.. మనసుల పరిచయం కంటే మనుషుల పరిచయం గొప్పదా ఏం.. వంటి అద్భుతమైన సంభాషణలు, అంతకుమించి కళ్లు ఆనందంతో విప్పారే సన్నివేశాలు ఇవన్నీ కలబోసిన చిత్రమని ట్రైలర్‌ను చూస్తుంటే తెలుస్తోంది.. ప్రతి సన్నివేశాన్ని కుంచెతో బొమ్మ గీసినట్టు అద్భుతంగా తెరకెక్కించారు గుణశేఖర్.. మహాభారతంలోని అద్భుతమైన ప్రేమకథగా మనం చెప్పుకునే దుష్యంత, శకుంతల ప్రేమగాథను మహాకవి కాళిదాసు అభిజ్ఞానశాకుంతలం కావ్యంగా రాశారు. దీన్ని ఆధారంగా చేసుకుని సిల్వర్ స్క్రీన్‌పై గుణేశకర్ రూపొందించిన విజువల్ వండర్ శాకుంతలం... పాన్‌ఇండియా మూవీగా ఈచిత్రం ఏప్రిల్ 14న విడుదల కానుంది.. తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో భారీఎత్తున రిలీజ్ అవుతుంది.. ఇప్పటికే ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. అందరూ ఈసినిమాకోసం వెయిట్ చేస్తున్నారు.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. శకుంతలగా సమంత అందం, అమాయకత్వం,, కలగలిపిన నటన, దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ లుక్, వారి మధ్య ప్రేమ సన్నివేశాఆలు, భావోద్వేగ ప్రయాణం ఎంత హృద్యంగా ఉంటుందనేది ఈట్రైలర్‌లో మరోసారి చక్కగా చూపించారు.. అలాగే యాక్షన్ సన్నివేశాలు కూడ వావ్ అన్పించేలా ఉన్నాయి. దుర్వాస మహర్షి మహామునిగా మోహన్‌బాబు , చిన్ననాటి భరతుడి పాత్రలో అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ ఇలా ప్రతి అంశం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది..శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజు సమర్పణలో గుణటీం వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్‌ఇండియా చిత్రాన్ని విజువల్‌గానే కాకుండా మ్యూజికల్‌గా ఆడియెనన్స్‌కు అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వటానికి సిద్ధమైంది..



## అసలు పుష్ప ఎక్కడ, ఆసక్తికరంగా...

పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా, దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన చిత్రం పుష్ప. పుష్ప సినిమా రికార్డుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. పుష్ప సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులపై చూపించిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. పుష్పరాజ్ అనే క్యారెక్టర్‌ను అద్భుతంగా డిజైన్ చేసి ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించారు దర్శకుడు సుకుమార్. పుష్పరాజ్ పాత్రలో అల్లు అర్జున్ నటించిన తీరు, డైలాగ్ డెలివరీ, వాయిస్ మాడ్యులేషన్, యాటిట్యూడ్ ఇవన్నీ తెలుగు ప్రేక్షకులతోపాటు ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ ఇచ్చాయి. ఇప్పటి వరకు తెలుగు, మలయాళ, ప్రేక్షకులకు మాత్రమే సుపరిచితమైన అల్లు అర్జున్ పుష్ప సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులందరికీ చేరువయ్యారు. ఈచిత్రం ఇంపాక్ట్ ఎలా ఉందంటే,, క్రికెటర్స్, రాజకీయ నేతలు సినిమాల్లోని డైలాగులు తమదైన శైలిలో చెబుతూ సోషల్‌మీడియాలో హల్‌చల్ చేశారు.. పుష్ప2 చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ఈచిత్రం గ్లింప్స్‌ను రిసెంట్‌గా యూనిట్ విడుదల చేసింది.. ఈ గ్లింప్స్‌లో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. తిరుపతి జైలు నుంచి బుల్లెట్ గాయాలతో తప్పించుకున్న పుష్ప ..అని న్యూస్ విన్పిస్తుంది.. ఆ తర్వాత అసలు పుష్ప ఎక్కడ.. అని ఒక వాయిస్ ఓవర్ విన్పిస్తుంది.. 20 సెకర్ల నిడివిగల ఈ వీడియోను ఆసక్తికరంగా కట్ చేశారు.. ఈ గ్లింప్స్ పూర్తి వీడియోను ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ బర్త్‌డే కానుకగా ఏప్రిల్ 7న సాయంత్రం 4.05 గంటలకు రిలీజ్ చేయనున్నారు..

## అశోక్ గల్లా యాక్షన్ ప్యాక్డ్ అవతార్

'హీరో' మూవీతో సినీ అరంగేట్రం చేసి అందరినీ అలరించిన సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు , సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు యంగ్ హీరో అశోక్ గల్లా.. ప్రస్తుతం తన రెండవ ప్రాజెక్టు అశోక్ గల్లా2 చేస్తున్నారు. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు.. లలితాంబిక ప్రొడక్షన్ నెం1గా ఎన్నారై (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. కె.సాగర్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. అశోక్ గల్లా పుట్టినరోజు



సందర్భంగా మేకర్స్ శుభాకాంక్షలు తెలిపారు. అశోక్‌ని యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేసే గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ వీడియోలో రగ్గడ్‌గా , చివర్లో తన మీసాలతో మెలితిప్పినట్టు అశోక్ గల్లా కన్పించారు. దర్శకుడు అర్జున్ జంధ్యాల మాస్ డైరెక్టర్ బోయపాటికి శిష్యుడు.. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో బోయపాటి మార్క్ గమనించవచ్చు... టాప్ టెక్నీషియన్లు ఈసినిమాకు పనిచేస్తున్నారు.. ఇటీవల వచ్చిన ధమాకా చిత్రానికి బ్లాక్‌బస్టర్ సంగీతం అందించిన బీమ్స్ సినిరోలియో సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు.. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.

## ఏప్రిల్ 7న 'మీటర్లు' బ్లాస్ట్ అవుతాయి: కిరణ్ అబ్బవరం

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం మీటర్... నూతన దర్శకుడు రమేష్ కదూరి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైనర్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. అతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈసంరదర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో కిరణ్‌అబ్బవరం మాట్లాడుతూ, ఈచిత్రం హై ఓల్టేజ్‌తో స్టార్ట్ అయ్యిందన్నారు. ఎక్కడా రాజీపడకుండా చెర్రీగారు నిర్మించారని అన్నారు. నవీన్‌గారికి, రవిగారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అతుల్య రవి చాలా బాగా పెర్ఫార్మ్ చేసిందన్నారు.. రమేష్ కూడ నన్ను చాలా డిఫరెంట్‌గా చూపించారన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకు ఏది కావాలో అవన్నీ ఇందులో ఉంటాయన్నారు. సినిమా అవుట్ అండ్ అవుట్ మీటర్‌లో ఉంటుందన్నారు. సినిమా హై ఓల్టేజ్ ఎనర్జిటిక్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు. ఏప్రిల్ 7న మీటర్లు బ్లాస్ట్ అవుతాయన్నారు. ప్రముఖ



దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, ప్రతి దర్శకుడికి మంచి బ్యానర్ నుంచి రావాలన ఇకల ఉంటుందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్, నవీన్గఆరు, రవిగారు, చెర్రీగారు వెనుక ఉండటం రమేష్ అదృష్టం అన్నారు. కార్యక్రమంలో బుచ్చిబాబు సానా,నవీన్ యెర్నేని, నిర్మాత చెర్రీ, అతుల్య రవి, దర్శకుడు రమేష్‌కదూరి, సప్తగిరి, గోపీనాథ్‌రెడ్డి మాట్లాడారు.

## 'ధూమ్ ధామ్ దుమారం'

జిఎల్‌బి సినిమా బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'ధూమ్ ధామ్ దుమారం'.. ఈచిత్ర కథ ఒక మారుమూల గ్రామం నుంచి హైదరా బాద్ నగరానికి వచ్చిన ఒక యువకుడు తన వృత్తిపరంగా నాయీ బ్రాహ్మణుడు.. కటింగ్‌షాపు మెయింటెన్ చేస్తూ నగరంలో జరుగుతున్న ఒక మాఫియా వాళ్లతో అనుకోని సంఘటన వల్ల ఇరుక్కుంటాడు.. ఎగ్జి క్యూటివ్ ప్రొడ్యూసర్ రాజు.బి. యాదవ్ మాట్లాడుతూ, శ్రీ మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో కొమురవెల్లిలో ఈనెలలో టెంపుల్, ఇతర పరిసర ప్రాంతాల్లో ఫైట్, సీన్స్ ఫ్యామిలీ సెంటిమెంట్ సీన్స్ చిత్రీకరణ జరుపు తామని అన్నారు. మల్లిక్‌బాబు హీరోగా, ఇషాను హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇతర పాత్రల్లో రాజు.బి. యాదవ్, లక్ష్మీరావు



హైమావతి, ఎం.సుబ్బ రాజు, కెఎస్ దేవి, నరసింహ, నవల్ కిశోర్ అగర్వ్, మహేష్ గుడుగుంట్ల తదితరులు నటిస్తున్నారు.

# ఆమె కళా ఖండం విశ్వవేదికపై..



ముక్కలు ఆమె చేతిలో సజీవ చిత్రాలుగా మారతాయి. రంగులు పులుముకొని సహజత్వంతో మాయ చేస్తాయి. ఆమె చేతి వేళ్ల మధ్య 3డి క్విల్టింగ్ కళ.. కళా ఖండంగా మారి విశ్వవేదికపై ప్రదర్శన ఇస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వేలాదిమందికి ఈ కళలో శిక్షణనిస్తున్న శృతి దండేకర్ స్ఫూర్తి తెలుసుకుందాం.

వృత్తిరీత్యా శృతి ఆర్కిటెక్ట్. మహారాష్ట్రలోని సతారాకు చెందిన ఈమెకి 2005లో పెళ్లైంది. భర్తతో సంగ్లీకి వచ్చిన తర్వాత సొంతంగా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. హౌసింగ్ సొసైటీలు, బంగ్లాలు, పాఠశాలలకు సంబంధించిన ప్రాజెక్టులు చేసేవారు. 2009లో బాబు పుట్టడంతో తన సంరక్షణలో పనిని సమన్వయం చేయలేక వ్యాపారానికి కొన్ని రోజులు దూరమయ్యారు.

**శిక్షణతో..** ఖాళీ సమయంలో మనసంతా తెలియని ఆందోళనతో బాధపడేవారీమె. 'వృథా వస్త్రాలతో చేతిరుమాళ్లు, గృహోపకలంకరణలు రూపొందించేదాన్ని. మా పనమ్మాయి నాకు సాయంగా ఉండేది. ఆమె వద్ద మెషిన్ కుట్టడం నేర్చుకునేదాన్ని. మా పనమ్మాయి నాకు సాయంగా ఉండేది. ఆమె వద్ద మెషిన్ కుట్టడం నేర్చుకునేదాన్ని. అప్పుడే ఎలిజబెత్ బ్లాగ్ చూశా. క్విల్టింగ్‌పై ఆమె చాలా వీడియోలు పొందుపరిచారు. ఆ కళ నేర్చుకోవాలనిపించి, రెండేళ్లు శిక్షణ తీసుకున్నా. 2012లో దీనికి సంబంధించి మెషిన్ కొనుక్కొన్నా. ఆ తర్వాత వెనుతిరిగి చూడలేదు. రకరకాల ఫొటోలను నకలుగా తీసుకొని వస్త్రాంతో క్విల్టింగ్ చేసేదాన్ని. ఓ సారి మావారి తాతగారి ఫొటోను 3డి పోర్ట్రయిట్ క్విల్ట్ చేశా. దానికి దాదాపు 3,500 వస్త్ర ముక్కలు ఉపయోగించా. మూడున్నర నెలలు పట్టింది. అందరూ అద్భు తంగా ఉందని ప్రశంసించారు' అని వివరిస్తారీమె. 3డి పోర్ట్రయిట్ క్విల్ట్ చేయడంలో సొంతంగా నైపుణ్యాలను పెంచుకున్నారు శృతి.'క్విల్టింగ్‌లో నా సొంత టెక్నిక్ 'అబౌట్ పేస్' కనిపెట్టా. ఇందులో ఆరేడురకాల వస్త్రాలతో క్విల్టింగ్ చేస్తా. వాటితో స్టీవ్‌జాబ్స్ పోర్ట్రయిట్‌ను వారంలో చేశా. ఈ కళను ప్రపంచవేదికపైకి తీసుకెళ్లాలనుకొన్నా. అమెరికాలో జరిగే 'మోడరల్ క్విల్ట్ గిల్డ్-క్విల్ట్‌కాన్' ప్రదర్శనకు 2015లో మన దేశం తరపున ఓ మహిళ పోర్ట్రయిట్‌ను పంపితే అర్హత సాధించింది' అని చెప్పుకొస్తారీమె.

**25 వేల ముక్కలతో..** శివాజీ పట్టాభిషేక వేడుకను 20 అడుగుల పొడవుతో 287 రంగుల్లో 25వేల వస్త్రం ముక్కలతో ఎనిమిది నెలలు శ్రమించి అతి పెద్ద క్విల్ట్ పోర్ట్రయిట్‌ను రూపొందించారీమె. దేశంతోపాటు హాస్టన్, చికాగో క్విల్ట్ ఫెస్టివళ్లలో ప్రదర్శించారు. 'స్టిచ్ మెడిటేషన్స్' పేరుతో యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించి ప్రపంచవ్యాప్తంగా వర్క్‌షాపులు నిర్వహిస్తూ ఆసక్తి ఉన్నవారికి ఈ కళలో శిక్షణనందిస్తున్నారు. ముంబయి, పుణె చెన్నై, బెంగళూరు వంటి నగరాల్లోనూ వర్క్‌షాపులు నిర్వహిస్తూ.. తనలాంతటి మరెందరికో ఈ కళలో స్ఫూర్తిగా నిలుస్తున్నారు.



# మార్పు చేసుకోండి..

ఒత్తిడి తగ్గాలన్నా, మేను మెరిసిపోవాలన్నా.. ముఖానికి ప్యాక్‌లూ, క్రీములూ రాయడమే కాదు.. స్నానం చేసే తీరులోనూ మార్పు చేసువాలంటారు. సౌందర్య నిపులు



**మర్దన కావాలి...** స్నానమంటే ఏదో నాలుగు చెంబులు నీళ్లు పోసుకుని రావడం కాదు. శరీరానికి మర్దన అందాలి. చేరిన మురికీ వదిలిపోవాలి. అందుకోసం ఏ మాత్రం సమయం దొరికినా..ఒంటికి గోరువెచ్చని నూనెతో మర్ధన చేసుకోవడం మాత్రం మరిచిపోవద్దు. పొడిబారే చర్మ తత్వానికి ఆలివ్ నూనె, సాధారణ చర్మానికి బాదం తైలం బాగుంటాయి. వీటితో రుద్దడం వల్ల శరీరానికి చక్కటి రక్తప్రసరణ అందుతుంది. ఒత్తిడి అదుపులో ఉంటుంది. చర్మంలో పేరుకున్న మలినాలూ, వ్యర్థాలు బయటకు పోతాయి.

**గులాబీలతో మెరిసేలా...** ఒంటికి మర్దన అయ్యాక.. గుప్పెడు గులాబీ రేకలకు రెండు తులసి ఆకుల్నీ చేర్చి ముద్దగా నూరాలి. దీనికి చెంచా బాదం నూనె, కాస్త పంచదార కలిపి ఒంటికి పూతలా వేయండి. ఓ పావుగంటాగి స్నానం చేస్తే సరి.. చర్మం నిగనిగలాడుతుంది.

**శీకాయ స్నానం...** సమపాళ్లల్లో ఆముదం, కొబ్బరి నూనె తీసుకుని అందులో రెండు చెంచాల మెంతిపిండి వేసి మరిగించాలి. గోరువెచ్చగా అయ్యాక తలకు మర్దన చేయాలి. అరగంట తర్వాత శీకాయ పొడితో తలస్నానం చేస్తే సరి. మాడు శుభ్రపడుతుంది. వెంట్రుకలకు పోషణా అందుతుంది.

**ఏ నీళ్లతో చేయాలంటే..** స్నానం అనగానే.. వేడి వేడి నీళ్లు పోసుకుంటే ఒంటికి హాయిగా ఉంటుదనుకుంటారు కొందరు. కానీ, ఇది తప్పు, మరిగే నీళ్లు.. సహజనూనెల్ని అడ్డుకుంటాయి. చర్మాన్ని, వెంట్రుకల్ని పొడిబారుస్తాయి. అందుకే, కాలం ఏదైనా నీళ్లు గోరువెచ్చగా ఉండేలా చూసుకోండి. ఆ నీళ్లలో లావెండర్ బాత్ సాల్ట్ వేసి చూడండి. బాత్ టబ్ ఉంటే సరి లేదంటే.. ఆ నీటితోనే స్నానం చేయండి. చర్మం కళగా కనిపిస్తుంది. ❑





# అలంకరణలో యోగా బొమ్మలు

ఇంటి అందాన్ని పెంచే అలంకరణ బొమ్మలు ఆరోగ్యానికీ.. కారణమైతే ఎలా ఉంటుంది. ఇదిగో ఇలా ఉంటుంది. రకరకాల యోగా భంగిమల్లో రంగురంగుల పడతుల బొమ్మలు టీపాయ్, టేబుల్ అంటూ ఎక్కడా సర్దినా ఆ ప్రాంతానికే అందాన్నిస్తాయి. ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయడం మేలు అంటారు కదా! వీటిని ఇంట్లో చేర్చండి. వాయిదా వేస్తోన్న వ్యాయామాన్ని గుర్తు చేస్తాయి. ఇంటికీ అదనపు అందం. బాగుంది కదూ. ఈ అమరిక.

















# ఆరోగ్యానికి దానిమ్మ

- దానిమ్మ మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది. పోషకాలతో నిండి ఉంటుంది. తక్కువ కేలరీలు, కొవ్వు ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి.
- యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వ్యాధులను నిరోధించేందుకు కొవ్వుని తొలగించడంలో సహాయపడుతుంది.
- వృద్ధాప్యానికి దారితీసే ఫ్రీ రాడికల్స్ నుంచి మనలని రక్షిస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. శరీరం నుంచి అదనపు కొవ్వుని తొలగించడంలో సహాపడుతుంది.
- రక్తాన్ని పలుచన చేసి రక్తం గడ్డకట్టకుండా నిరోధిస్తుంది. శరీరంలోని ఆక్సిజన్ స్థాయిలను మెరుగుపరిచి రక్తప్రసరణకి ఎటువంటి హాని కలగకుండా చూస్తుంది.
- జీర్ణప్రక్రియ సజావుగా జరిగేలా చేస్తుంది. ప్రతిరోజు ఒక దానిమ్మ పండు తింటే మలబద్ధకం సమస్య దరిచేరదు.
- కనీసం మూడు నెలల పాటు ప్రతిరోజు తింటే దానిమ్మలోని గుణాలు ధమనుల్లో ఆక్సీకరణ ఒత్తిడిని, వాపును తగ్గిస్తాయి, దానిమ్మ రక్తపోటుని అదుపులో ఉంచుతుంది.
- గుండె పోటు, స్ట్రోక్ రాకుండా అడ్డుకుంటుంది.
- అధిక రక్తపోటుతో బాధపడే వాళ్లు కనీసం మూడు నెలల పాటు ప్రతిరోజు మూడు దానిమ్మ పండ్లు తింటే చాలా మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కార్డియో వాస్కులర్ డిసీజ్ బారిన పడకుండా



కాపాడుతుంది.
- రక్తహీనత సమస్య ఉన్న వాళ్లు మందులు వాడే ముందు రోజూ దానిమ్మను తిని చూడటం ఉత్తమం. ఎందుకంటే దానిమ్మ ఎర్ర రక్తకణాల సంఖ్యను పెంచుతుంది.

**తొక్కల్లో కూడా...**
- దానిమ్మ పండుతోనే కాదు తొక్కల్లో కూడా విటమిన్ ఎ,సి, కాల్షియం, ఐరన్ మెగ్నీషియం, విటమిన్ బి6 పోషకాలు ఉన్నాయి.
- అందుకే దానిమ్మ గింజలు తిన్నతర్వాత తొక్కలు పడేయకుండా వాటిని ఎండబెట్టి పొడి చేసుకుని పెట్టుకోండి.
- కీళ్ల నొప్పులతో బాధపడే వాళ్లు దానిమ్మ తొక్కలు ఎండబెట్టుకుని చేసుకున్న పొడిని నీళ్లలో వేసి మరిగించి తాగితే మంచిది.
- దానిమ్మ తొక్కల పొడిని వేడి నీళ్లలో కలిపి పేస్ట్‌లా చేసుకుని ముఖానికి రాసుకుంటే మొటిమల సమస్యను అధిగమించవచ్చు. ❑

## చెలి చిట్కా

పొడవాటి పూలవాజులో కొద్దిగా వెనిగర్, కోడిగుడ్డు పెంకులు వేసి బాగా కదిపి సబ్బునీళ్లతో కడిగితే అందులో ఉన్న దుమ్ము, మురికి పోయి శుభ్రపడుతుంది.



# క్యారెట్ డిలైట్

కావాల్సినవి : క్యారెట్-500గ్రా, చక్కెర-అరకప్పు, మొక్కజొన్న పిండి, నెయ్యి-పావు కప్పు చొప్పున, పాలు కప్పు, ఉప్పు-చిటికెడు, యాలకుల పొడి-పావు చెంచా.

**తయారీ :** క్యారెట్‌ను కుక్కర్‌లో వేసి రెండు కూతలు వచ్చే వరకు ఉడికించాలి. దీన్ని చల్లార్చి మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దీన్ని వడకట్టాలి. ఆ తర్వాత దీంట్లో చక్కెర, మొక్కజొన్న పిండి, చిటికెడు ఉప్పు, యాలకుల పొడి వేసి, కాసిన్ని నీళ్లు పోసి బాగా కలపాలి. పొయ్యి మీద కడాయి పెట్టి నెయ్యి వేసి ఈ మిశ్రమాన్ని వేసి అయిదు నిమిషాలు నెమ్మదిగా కలపాలి. మంట మధ్యస్థంగా ఉండేలా చేసుకోవాలి. దాంతో మిశ్రమం చిక్కగా అవుతుంది. మధ్య మధ్యలో కాస్తంత నెయ్యిని వేస్తూ ఉడికించాలి. మిశ్రమం మరికాస్త దగ్గర పడ్డాక మందంగానున్న పళ్లానికి నెయ్యి రాసి దాంట్లో తీసుకోవాలి. గంట తర్వాత నచ్చిన ఆకారంలో కోసుకోవాలి. ఈ ముక్కలను ఎండుకొబ్బరి పొడిలో దొర్లించి, టూటీఫ్రూటీలతో అలంకరిస్తే సరి. ❑



# అమ్మ అత్తలా ప్రవర్తిస్తోంది !

**ప్ర:** మా అమ్మ మా పట్ల అత్తలా ప్రవర్తిస్తున్నది. అనవసరంగా తిట్టడం కొట్టడం చేస్తున్నది. ప్రతి చిన్న విషయాన్ని భూతద్ధంలో చూసి భూతులు తిడుతున్నది. మా తప్పు లేక పోయినప్పటికి రాచిరంపాన పెడుతున్నది. శాడిస్టు మొగుడులాగ వేధించి, సాధించి ఆనందిస్తున్నది. నేను మా తమ్ముడు ఇల్లు వదిలి పారిపోదామని భావించి ధైర్యం చాలక అమ్మ పోరు భరిస్తున్నాము. ఆమె మాటలు తట్టుకోలేక వివరించడానికి ప్రయత్నిస్తే ఎదురు మాట్లాడుతారా అంటూ విరుచుకు పడుతుంది. జుట్టు పట్టుకుని వొంగుదీసి వీపుపై గుద్దుతుంది. ఆమె ఏమి మాట్లాడినప్పటికి పట్టించుకోకూదని మౌనంగా ఉంటే నేనంటే లెక్క లేదా అంటూ కొడుతుంది. చదువుకుని ఉద్యోగం చేస్తున్న ఎదిగిన పిల్లలని కూడ చూడకుండా మమ్మల్ని వేధిస్తున్నది. నాన్న చూస్తూ బెల్లంకొట్టిన రాయిలా ఒక మూలకూర్చుంటారు. ఎప్పుడో ఒక సారి కోపం వస్తే ఇద్దరిని తిట్టిపోసి బయటికి వెళ్ళిపోతారు. ఈ పరిస్థితుల నుంచి బయటపడే మార్గం తెలియడం లేదు. మా అమ్మ వయస్సు 55యేళ్ళు. ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నది. నెలకు 40 వేలు జీతం వస్తున్నది. నాన్నకు 60 ఏళ్ళు ఆయన ప్రైవేటు సంస్థలో పనిచేసి రిటైర్ అయ్యారు. ఇప్పుడు ఆయన సంపాదన లేకుండా ఖాళీగా ఉన్నారు. నేను బిటెక్ చదివి ఉద్యోగం చేస్తున్నాను. నాకు 15 వేలు జీతం వస్తోంది. మా తమ్ముడు కూడ బి.టెక్ చదివి ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నాడు. నా వయస్సు 24, తుమ్మడికి 22 సంవత్సరాలు. ఉన్న డబ్బుతో పాటు ప్రైవేటు వ్యక్తుల వద్ద దాదాపు 15 లక్షలు అప్పుగా తీసుకున్నారు. దానికి వడ్డీ రూపంలో నెలకు 30 వేల వరకు కట్టవలసి వస్తున్నది. గత లాక్‌డౌన్ సమయంలో నాన్నకు కొవిడ్ రావడం వల్ల మూడు లక్షలు అప్పు చేశారు. దానికి నెలకు ఆరువేలు వడ్డీలు చెల్లించవలసి ఉంది. నాన్నకు మదుమేహం, రక్తపోటు ఉన్నందున నెల నెలామందులకు ఖర్చు తప్పదు. ఈ నేపథ్యంలో అమ్మ సంపాదనపైనే అన్ని నెట్టుకుని రావలసి ఉంది. దీనివల్ల ఆమెలో ఒత్తిడి ఉంటుందన్నడంలో సందేహం లేదు. అంత మాత్రాన కన్న బిడ్డలపై కక్ష్యకట్టి వ్యవహరించడం ఎందుకో అర్థం కావడం లేదు. ఒక్కోసారి తాను చనిపోతే మేము మారుతామని, తాను ఆత్మహత్య చేసుకుని చనిపోతానని అంటున్నది. అలా అన్నప్పుడు నాకు కూడ ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తున్నది. గత ఆరునెలల నుంఇ నాకు సరిగా నిద్రపట్టడంలేదు. పీడ కలలు వస్తున్నాయి. మా అమ్మ కూడ రాత్రి పన్నెండు వరకు నిద్రపోకుండా టివి లేదా స్మార్ట్ ఫోన్ చూస్తుంటుంది. నాలుగు గంటల కంతా నిద్రలేచి ఇంటిలో ఏదో ఒక పనిచేసుకుంటుంది. మమ్మల్ని కూడా ఐదు గంటలకు నిద్రలేపుతుంది. మాకు పనేమి లేఉ కదా ఆరు, ఏడు వరకు నిద్రపోతామంటే వినిపించుకోదు. సూర్యోదయం ముందు నిద్ర లేవాలని లేకపోతే శనిదేవతపట్టుకుని పీడిస్తాదని అంటుంది. ఆమెకు కూడ కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. గ్యాస్ట్రిక్ ట్రబుల్ ఉంది. తిన్నది సరిగా అరగదు. తలనొప్పి, మెడనొప్పి, కాళ్ళ సలుపులు ఉన్నాయి. డాక్టరు వద్దకు వెళితే ఒత్తిడి తగ్గించుకోవాలని సలహా ఇస్తారు. బాగా నిద్ర పోవాలని వాకింగ్, యోగ చేస్తే మంచిదని చెప్పారు. అయితే అవేవీ పాటించదు. ఈ పరిస్థితులలో అమ్మను మార్చి ఇంటిలో అందరం ప్రశాంతంగా ఉండే మార్గం చెప్పండి.

**- సులోచన, తెనాలి.**



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థమయ్యింది. మీ అమ్మ మానసిక ఒత్తిడి, నిద్రలేమి, ఆర్థిక సమస్యలు, హార్మోన్ల సమస్యల వల్ల అలా ప్రవర్తిస్తున్నదని భావించాలి. సాధారణంగా మెనోపాజ్ దశలో హార్మోన్ల సమస్య తలెత్తే అవకాశం ఉంది. దీని వల్ల విసుగు, చికాకు, అసహనం, కోపం, ఆవేశం, ఆందోళన లాంటి కొన్ని సమస్యలు ఆవహించే అవకాశం ఉంది. ఆర్థిక సమస్యలు కూడ మనిషిని ఒత్తిడికి గురి చేస్తాయి. అప్పులు తేర్చే మార్గం తెలియక సతమతమవుతుంటారు. ఇవన్నీ కలిసి నిద్రలేమి, భయం, ఆందోళనకు దారితేస్తాయి. ఈ దశలో ఒత్తిడి మరింత పెరిగి కోపం ఆవేశం వస్తాయి. దీంతో అకారణంగా వాదించడం, నిందించడం, తిట్టడం, కొట్టడం చేస్తుంటారు. మీ అమ్మగారి పరిస్థితి దీనికి భిన్నం ఏమీ కాదు. ఆమెలోని శారీరక సమస్యలకు ఒత్తిడే కారణం. కాబట్టి మీ దగ్గరలోని సైకాజిస్టును కలిపి కౌన్సెలింగ్ తీసుకోండి. లేదా మీరే మీ అమ్మతో అనునయంతో మాట్లాడి సమస్యలను అధిగమించే మార్గం ఆలోచించండి. అప్పులు తీర్చదానికిఇతర మార్గాలను పరిశృలించండి. ఇంటిపై లేదా మరొక విధంగా తక్కువ వడ్డీకి బ్యాంకులో రుణం తీసుకుని ప్రైవేటు అప్పులు కొంతలో కొంత తీర్చవచ్చు. దీంతో నెలనెలా కట్టే వడ్డీ భారం తగ్గుతుంది. ఇంకేదైనా స్థిరాస్తులు లేదా బంగారు నగలు ఉంటే అమ్మేసి అప్పులు తీర్చవచ్చు. లేదా ఇల్లు అమ్మేసి తక్కువ ధరలో ఏదైనా అపార్ట్‌మెంట్‌లో ఒక ఫ్లాట్ తీసుకోవచ్చు. కాగా ఆమె కనీసం రోజుకు ఎనిమిది గంటలైనా నిద్ర పోయేలా చూడాలి. రోజు ఉదయం వీలు కాకపోతే సాయంత్రం వాకింగ్, యోగ, ధ్యానం చేయడం మంచిది. సమతుల ఆహారం తీసుకోవాలి. అందరు కలిసి కుటుంబ సంబంధాలు మెరుగు పరచుకుంటే సమస్యలు తగ్గిపోతాయి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

వ్యథ

# పాట పాడుమా !

ఆధ్యాత్మికం

**ఆధ్యాత్మికతకి,** సంగీతానికి సంబంధం ఉన్నట్టుంది. గురువులు సంగీతాన్ని ఇష్టపడతారు. వారు పాటలు పాడతారు. వారు సంగీత విద్వాంసులను ప్రోత్సహిస్తారు. ఈ విషయంలో సాయిబాబా కూడా అంతే. తాను శ్రావ్యంగా పాడేవాడు, పాటలు పాడించి వినేవాడు, వినిపిస్తాడు కూడా. శ్రీ వామన్ నామదేవ్ అస్టేకర్ మార్చి 1, 1906లో అకోల్‌నేర్‌లో జన్మించాడు. అతను 11 ఏండ్ల వయసున్నప్పుడు సాయిబాబాను దర్శించే భాగ్యం కలిగింది. అతడు మరక సంక్రాంతినాడు (1917)లో సాయిని దర్శించి, ద్వారకామాయిలో కూర్చున్నాడు. సాయి అతనిని పిలిచి, తన వద్ద కూర్చుండబెట్టుకున్నారు. దీవించారు. కీర్తనలను పాడవని సాయి అతనిని అడిగారు. అతనికి ఏ కీర్తనలు రావు. ఇదే విషయాన్ని సాయితో చెప్పాడు అతడు. నేను చూసుకుంటానులే-నీవు మొదలుపెట్టు అన్నారు సాయి. వెంటనే కీర్తనకారునికి తగిన దుస్తులను వేసుకుని, సాయికి నమస్కరించి పాడటం మొదలుె ఎట్టాడు అంతే అతడు తిరిగి చూసుకోలేదు తుకారాం అభంగాలు పాడాడు. షిరిడీలోని వారు ఎంతోమంది అప్పటికప్పుడు వచ్చి ఆ అభంగాలను విన్నారు. ఎంత శ్రావ్యంగా ఉన్నాయి. రాజుగారు తలచుకుంటే, దెబ్బలకు కొదవా? అన్నట్లు, సాయి కరుణిస్తే ఆపగల శక్తి ఏది? అక్టోబరు 1918 సీమోల్లంఘనం నాడు అతడు అకోల్‌నేరులో మహల్సా మందిరం గోడవద్ద కూర్చున్నాడు. సాయిబాబా తనవైపే వస్తున్నాడని చూచాడు. గోడ వైపు తిరిగి ప్రణమిల్ల బోయాడు. కానీ, అంతలోనే సాయి బాబా అదృశ్యుడయ్యాడు. ఇదేమి వింత? అని ఆలోచించాడు. కారణం అంతుచిక్కలేదు. తరువాత తెలిసింది, అదే సమయంలో సాయి బాబా భౌతిక కాయాన్ని విడిచి పెట్టారని. అసలు సాయి మహాసమాధి చెందితే! నామ ధేమ్ అస్టేకర్ కు కొర్హాలె లో ఉపా ధ్యాయ ఉద్యోగం వచ్చింది. తరువాత షిరిడీలోనే పాఠశాల అధిపతిగా ఉద్యోగం వచ్చింది. సాయిబాబా అనేకమారులు భౌతిక సాక్షాత్కారమిచ్చి తనను సన్మార్గంలో పెడుతున్నాడని ఆయన తెలిపారు. సాయి మనకు కూడా భౌతిక సాక్షాత్కారమిచ్చు గాక !



**- యం.పి.సాయినాథ్**



# ధోనీ,యువీలకు ఎంసిసి లైఫ్‌టైమ్ సభ్యత్వం!

**న్యూఢిల్లీ:** భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ దోనీకి అరుదైన గౌరవం దక్కింది. క్రికెట్‌నిబంధనలు రూపొందించే మెల్‌బోర్న్ క్రికెట్‌క్లబ్(ఎంసిసి) ధోనీకి జీవితకాల సభ్యత్వం ఇచ్చింది. ఒక్క ధోనీకే కాకుండా భారత్‌నుంచి మరో నలుగురుక్రికెటర్లుకు ఈ గౌరవం దక్కింది. ఎంసిసి బుధవారం 19 మందికి ఈ జీవితకాల సభ్యత్వాన్ని ఇచ్చింది. ఇందులో ఎనిమిది టెస్టుదేశాలనుంచి మాజీ క్రికెటర్లకు అవకాశం లభించగా ఒక్కభారత్‌నుంచే ఐదుగురు ఉన్నారు. లండన్‌కేంద్రంగాపనిచేసే ఎంసిసి భారత్‌ఋంచి దోనీతోపాటు యువరాజ్‌సింగ్, సురేశ్‌రైనా,మిథాలిరాజ్, జులన్‌గోస్వామిలకు ఈ లైఫ్‌టైమ్ సభ్యత్వం ఇచ్చింది. 2011 వన్డేప్రపంచకప్, 2007 టి20 ప్రపంచకప్‌లో కెప్టెన్‌గా భారత్ జట్టును ధోనీ విజేతగా నిలిపాడు. అలాగే ఈరెండు మెగాటోర్నీల్లో యువరాజ్‌సింగ్ మంచి ప్రదర్శన ఇచ్చాడు. ఇక సురేశ్‌రైనా 13 ఏళ్ల వన్డేకెరీర్‌లో 5500 పరుగులుచేసాడు. భారత మహిళా జట్టు కెప్టెన్‌గా సుదీర్ఘకాలం కొనసాగిన మిథాలిరాజ్ 211 ఇన్నింగ్స్‌లో 7805 పరుగులుచేసింది. మరోవైపు ఫాస్ట్‌బౌలర్ ఝులన్‌గోస్వామి వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఇప్పటికీ రికార్డుల్లో ఉంది. ఆమె 204 వన్డేల్లో 255 వికెట్లుతీసింది. ఈ ఇద్దరూ ప్రస్తుతం క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకీ రిటైర్మెంట్‌ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌తోపాటు ఇంగ్లండ్‌నుంచి కూడా ఐదుగురు మాజీ ప్లేయర్లకి లైఫ్‌టైమ్ సభ్యత్వం గౌరవం లభించింది. ఆస్ట్రేలియా బంగ్లాదేశ్,న్యూజిలాండ్; పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌నుంచి కూడా మాజీ క్రికెటర్లు ఈ లిస్టులో ఉన్నారు.




# ఆరెంజ్‌క్యాప్ రేసులో తిలక్‌వర్మ!

**ముంబయి:** ఐపిఎల్ 2023 ఆరెంజ్‌క్యాప్ రేసులో తెలుగు క్రికెటర్ తిలక్‌వర్మ నిలిచాడు. గత మార్చి 31నుంచి ఐపిఎల్‌సీజన్‌మ్యాచ్‌లు జరుగుతుండగా ఇప్పటికే ఏడు మ్యాచ్‌లు ముగిసాయి. టోర్నీలోని పదిజట్లుకూడా కనీసం ఒక్కమ్యాచ్‌ని ఆడేసాయి. ఈరోజు రాజస్థాన్ రాయల్స్,పంజాబ్‌కింగ్స్ మధ్య గౌహతి వేదికగా 8వ మ్యాచ్ జరగబోతోంది. ఐపిఎల్ 2023లో ఇప్పటివరకూ అత్యధికపరుగులుచేసిన బ్యాటర్‌జాబితాలో చెన్నై సూపర్‌కింగ్స్



ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ 149 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. ఆతడు ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనే ఈపరుగులుచేయగా లక్నో సూపర్‌ఝెయింట్స్ ఓపెనర్ కైల్ మేయర్స్‌కూడా రెండు మ్యాచ్‌ల్లో 126 పరుగులుచేసి రెండోస్థానంలో ఉన్నాడు. ఇక ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ రెండుమ్యాచ్‌ల్లోకలిపి93 పరుగులుచేయగాముంబయి ఇండియన్స్ ఆడుతున్న తిలక్‌వర్మ ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలు ఆడిన ఒక్కమ్యాచ్‌లోనే 84,82 పరుగులతో టాప్5లో కొనసాగుతున్నారు. హైదరాబాదీ అయిన తిలక్‌వర్మ గత ఆదివారం రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో చివరివరకూ ఒంటరిపోరాటంచేసి ఆ84 పరుగులు చేసాడు. ఐపిఎల్‌లో ఈ 20 ఏళ్ల తిలక్‌కి ఇదే బెస్ట్ స్కోరు. మరోవైపు అదే మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీ 82 పరుగులుచేసాడు.2021లోరుతురాజ్‌గైక్వాడ్ 635 పరుగులతో ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు.

# కెకెఆర్ జట్టుకు అయ్యర్‌ప్లేస్‌లో జేసన్‌రాయ్



**కోల్‌కత్తా:** వెన్నునొప్పితో బాధపడుతున్న కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కెప్టెన్‌శ్రేయస్ అయ్యర్ త్వరలోనే శస్త్రచికిత్సకువెళుతున్నాడు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ టైటిల్ కప్‌నేపథ్యంలో సర్జరీనికూడా వాయిదావేసుకోవాలని భావించినా నొప్పి వేధిస్తుండటంతో అయ్యర్ మనసు శస్త్రచికిత్సకే వెళ్లింది. సర్జరీ జరిగితే కనీసం మూడునెలలపాటు అయ్యర్ ఆటకు దూరం కావాలి. ఆపరేషన్ లేకుంటే ఐపిఎల్ రెండో అర్ధభాగంనుంచి అందుబాటులో ఉంటాడని భావించారు. కానీ సర్జరీ కారణంగ ఆమొత్తం ఐపిఎల్‌కు దూరం అయ్యాడు. దీనితో కోల్‌కత్తాఫ్రాంఛైజీ యాజమన్యాం అయ్యర్‌ఖు రీప్లేస్‌మెంట్‌ప్రకటించింది. ఇంగ్లండ్ స్టార్‌క్రికెటర్ జేసన్‌రాయ్‌ని అయ్యర్‌స్థానంలో తీసుకుంది. గత ఏడాది డిసెంబరులోజరిగిన వేలంలో 1.5 కోట్ల ధరతో వేలంలోకి వచ్చిన రాయ్‌ని ఫ్రాంఛైజీలు కొనుగోలుచేయలేదు. పంజాబ్, గుజరాత్‌లు కూడా జేసన్‌రాయ్‌కోసం ప్రయత్నించాయి. దీనితో వారితోపోటీపడి కోల్‌కత్తా ఆతడిని 2.8 కోట్లకు దక్కించుకుంది. 2017,2018 సీజన్‌లలో ఆడిన రాయ్ 2021 సీజన్‌లో హైదరాబాద్‌కు ఆడాడు. ఆసీజన్‌లో ఐదు మ్యాచ్లఉ ఆడిన ఇంగ్లీష్‌క్రికెటర్ ఒక అర్ధశతకం కూడా చేసాడు. 150పరుగులుపూర్తి చేసాడు. 64 టి20ల్లో 137కిపైగాస్ట్రైక్‌రేట్‌తో 1522 పరుగులుచేసాడు.ప్రస్తుతం కెకెఆర్‌జట్టుకు నితీష్‌రాణా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అలాగే అయ్యర్‌కూడా ఎన్‌సిఎలో శిక్షణలో ఉన్నాడు. సీజన్‌లో కోల్‌కత్తా ఓటమితో ప్రారంభించింది. పంజాబ్‌తోజరిగిన మ్యాచ్‌లో ఓడిన కోల్‌కత్తా గురువారం రాయల్‌ఛాలెంజర్స్‌తో పోటీపడుతున్నది

# ముంబయి ఇండియన్స్‌కు ప్లేఆఫ్స్‌కూడా కష్టమే!

## జట్టులో చాలా లోపాలున్నాయ్: టామ్‌మూడీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌ను పరాజయంతో ప్రారంభించిన ముంబయి ఇండియన్స్ ఫైనల్‌కు చేరకుండానే ఇంటిదారిపడుతుందని హైదరాబాద్‌మాజీ కోచ్ టామ్ మూడీ అన్నాడు. ముంబయి ఇండియన్స్ జట్టులో చాలా లోపాలున్నాయని ఆ జట్టు ప్లే ఆఫ్స్‌చేరినా గొప్పేనని అన్నాడు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగలూరుతో జరిగిన తొలిమ్యాచ్‌లో సమిష్టిగా విఫలమైన ముంబయి ఇండియన్స్ 7ఎనిమిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. ఈ ఓటమిపై ఛానల్ ఇంటర్వ్యూలో టామ్‌మూడీ మాట్లాడుతూ ముంబయి ఇండియన్స్ ఆటతీరుపై విమర్శలు వచ్చాయి. ఈ తరహా ప్రదర్శననే కొనసాగిస్తే ఈసారి కూడా రోహిత్‌సేన ఫైనల్‌చేరదన్నాడు. ముంబయి జట్టు పేలవప్రదర్శన ఆందోళనకు గురిచేసే అంశం ఐపిఎల్‌ప్రారంభానికి ముందు కూడా ముంబై ఇండియన్స్‌పై ఇదే చెప్పానని అన్నాడు. ముంబయి ఇండియన్స్ కాంబినేషన్‌లో సమతుల్యత



లేదని జట్టులో మెరుగ్గా బౌలింగ్‌చేసే దేశీయ, అంతర్జాతీయ ఆటగాళ్ల కరువయ్యారని,ఇక విదేశీ ఆటగాళ్ల పరంగాకూడా వారికి కాంబినేషన్ సెట్‌కావడంలేదని టామ్‌మూడీ చెప్పాడు. 16ఏళ్ల లీగ్‌చరిత్రలో అత్యధికంగా ఐదుసార్లు టైటిల్‌గెలిచిన ముంబయి ఇండియన్స్ ఐపిఎల్ 2020 మెగా వేలం తర్వాత బలహీనంగా మారింది. కొత్తగా రెండు జట్లు రావడంతోముంబయి తయారుచేసుకున్న కోర్‌టీమ్ చెల్లాచెదురైంది. జట్టులో సీనియర్లు పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతుండటం విజయావకాశాలను దెబ్బతీస్తోందని టామ్‌మూడీ అన్నాడు.

# సాయికి మంచి భవిష్యత్తు ఉంది..

## జీటీ జట్టులో సాయిసుదర్శన్‌పై కెప్టెన్ హార్దిక్ పాండ్యా

**అహ్మదాబాద్:** ఢిల్లీకేపిటల్‌తోజరిగిన మ్యాచ్‌లో తన ఇన్నింగ్స్‌తో అందరి దృష్టిలో పడిన గుజరాత్ ఆటగాడు సాయిసుదర్శన్. టాప్ ఆర్డర్ విఫలం అయినా భారీ షాట్లు ఆడుతూ జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. ఈ తమిళనాడు కుర్రాడు 48 బంతుల్లో అజేయంగా 62 పరుగులుచేసి తన సత్తాచూపించాడు. ఆతడి ఆటతీరును కెప్టెన్ హార్దిక్ పాండ్య మెచ్చుకున్నాడు. ఆతడు ఇలాగే ఆడితే టీమిండియాలోభాగమయ్యే అవకాశాలు ఉన్నాయని అంచనావేసాడు. సాయి చాలా అద్భుతంగా ఆడుతున్నాడు. ఆతడికి సహాయక సిబ్బందికి ఆక్రెడిట్ దక్కుతుంది.

ఆతడు గత 15 రోజుల్లోచేసిన బ్యాటింగ్‌ప్రదర్శన ఆతడి కష్టానికి ప్రతిఫలం. ఆతడు ఇలాగేముందుకెళితే నా అంచనా ప్రకారం మరో రెండేళ్లలోఫ్రాంఛైజీక్రికెట్‌లో గొప్పగా ఏదైనా చేసేస్తాడని టీమిండియాకూ ఎంపికయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని హార్థిక్ అన్నాడు. తొలిమ్యాచ్‌లో ఇంపాక్ట్‌ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు వచ్చిన సాయి చెన్నైపై ఛేదనలో 22 పరుగులుచేసాడు. ఇక రెండో మ్యాచ్‌లో అలవోకగా షాట్లు ఆడి తన సత్తా చూపించాడు. సుదర్శన్‌ను వేలంలో గుజరాత్‌కనీసంధర రూ.20 లక్షలకే సొంతంచేసుకుంది.

# పురుషుల టి20లో మహిళా అంపైర్!

**ఆక్లాండ్:** క్రికెట్‌లో ఇక మహిళా అంపైర్ల హవా మొదలయింది. మహిళాక్రికెట్‌మ్యాచ్‌లలో కూడా ఇప్పటివరకూ పురుష అంపైర్లే ఉంటున్నారు. కిమ్‌కాటన్ ఇపుడు పురుషుల క్రికెట్‌మ ఆ్యచ్‌ల్లో పూర్తిస్థాయి మహిళా అంపైర్‌గా ఆమెచరిత్ర సృష్టించారు. డ్యునెడిన్‌లో న్యూజిలాండ్ శ్రీలంకలమధ్య జరిగిన రెండో టి20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో ఆమె అరంగేట్రంచేసారు. తోటి ఫీల్డ్ అంపైర్ వేన్‌నైట్స్‌తోకలిసి గ్రౌండ్‌లో కనిపించారు. 48ఏళ్ల కిమ్‌కాటన్ న్యూజిలాండ్ దేశస్థురాలు. 2018నుంచి తన కెరీర్‌లో 54 టి20 ఇంటర్నేషనల్స్, 24 వన్డే ఇంటర్నేషనల్స్‌ల్లో టివి అంపైర్ ఫీల్డ్ అంపైర్‌గాపనిచేసినప్పటికీ అవన్నీ మహిళాక్రికెట్‌మ్యాచ్‌లే. తొలిసారిగా 2020 హామిల్టన్‌లో భారత్ కివీస్‌జట్లమధ్య జరిగిన పురుషులక్రికెట్‌మ్యాచ్‌లో ఆమె మొదటిసారి టివి అంపైర్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఇపుడు తాజాగా కివీస్‌శ్రీలంకలమధ్య జరిగినరెండో టి20 ఇంటర్నేషనల్‌లో ఫీల్డ్ అంపైర్‌గా గ్రౌండ్‌లో అడుగుపెట్టారు. ఈమ్యాచ్‌లో కివీస్‌ఘనవిజయం సాధించింది. తొమ్మిది వికెట్ల తేడాతో శ్రీలంకను మట్టికరిపించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 19 ఓవర్లలో 141పరుగులకు ఆలౌట్ అయింది.



# వాణిజ్యం

# యుఎస్ బ్యాంకింగ్ సంక్షోభంపై జెపి మోర్గాన్ కలవరం

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లలో ఆర్థిక మందగమనం ఒకటి. 2008 తరహా మాంద్యం తప్పదని కొందరు విశ్లేషకులు చెబుతుండగా, భయపడాల్సిన పని లేదని మరి కొందరు ఆర్థికవేత్తలు అభయమిస్తున్నారు. కానీ ఆయా దేశాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాళా తీయడం చూస్తుండే మాత్రం పరిస్థితి చేయిదాటిందని భావించకతప్పడం లేదు. ఈ నేపథ్యంలో జెపి మోర్గాన్ చేజ్ అండ్ కో సిఇఒ లేఖ మార్కెట్ వర్గాల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. జెపి మోర్గాన్ చేజ్‌అండ్‌కో సిఇఒ జామీ డిమోన్ వాటాదారులకు ఇటీవల ఒక లేఖ రాశారు. యుఎస్‌లో కొనసాగుతున్న బ్యాంకింగ్ సంక్షోభం, దాని దీర్ఘకాలిక ప్రభావాల గురించి అందులో ఆందోళన వ్యవక్త చేశారు. 43 పేజీలతో కూడిన ఈ లేఖలో బ్యాంకుల పనితీరు, నియంత్రణ, భౌగోళిక రాజకీయాలతో సహా అనేక అంశాల గురించి ప్రస్తావించారు. ప్రస్తుత సంక్షోభం ఇంకా ముగియలేదని, రాబోయే సంవత్సరాల్లో దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కొన్నేళ్ల క్రితం మాదిరిగానే ఇప్పటికీ ఆర్థిక వ్యవస్థ ఒడుదుడుకులు ఎదుర్కొంటోందని డిమోన్ తెలిపారు. సిలికాన్ వ్యాలీ బ్యాంకు, క్రెడిట్ స్యూయిల వైఫల్యాలను




యుబిఎస్ ద్వారా గత నెలలో గట్టెక్కించిన తర్వాత బ్యాంకింగ్ రంగం కొత్త తరహా సంక్షోభంలోకి మళ్లిందన్నారు. ఇది 2008 తరహా మాంద్యం పెద్ద బ్యాంకులు, రుణదాతలు, బీమా సంస్థలను తీవ్రంగా నష్టపరిచినట్లు జెపి మోర్గాన్ చేజ్‌అండ్ కో సిఇఒ పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభంలో కొన్ని ఆర్థిక సంస్థలు, తక్కువ సమస్యలు మాత్రమే ఉన్నట్లు చెప్పారు. తద్వారా వీటిని పరిష్కరించడం అంత కష్టమేమీ కాదన్నారు. అయితే బ్యాంకులతో పోటీపడుతూ రుణాలు, క్రెడిట్ కార్డులు, జారీచేస్తున్న బ్యాంకింగేతర సంస్థల విషయంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఖాతాదారులకు అవసరమైనప్పుడు రుణాలు అందించడానికి వెనకడుగు వేయడాన్ని ప్రశ్నించారు.

# సేవల రంగం వృద్ధి మందగమనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ఈ యేడాది మార్చిలో సేవల రంగ సూచి వృద్ధి స్వల్పంగా తగ్గింది. ఫిబ్రవరిలో 12 యేళ్ల గరిష్టానికి చేరిన తర్వాత గత నెలలో ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ 57.8 పాయింట్లకు చేరింది. ఫిబ్రవరిలో ఇది 59.4 పాయింట్లుగా నమోదైంది. అయితే సానుకూల డిమాండ్‌తో పాటు కొత్త వ్యాపార ఆర్డర్లు, ఇన్‌పుట్ ఖర్చులున్నప్పటికీ, ఉత్పత్తి ఊపందుకోవడం సేవల పిఎంఐ బలమైన వృద్ధికి కారణమని ఎస్అండ్‌పి నివేదిక తెలిపింది. దానివల్ల వరుసగా 20వ నెలలో సేవల రంగం కీలకమైన 50 పాయింట్ల స్థాయి ఎగువనే ఉంది. పిఎంఐ సూచి 50 పాయింట్లకుపైన ఉంటే వృద్ధిగానూ, 50కి దిగువన నమోదైతే క్షీణతగానూ పరిగణిస్తారనే విషయం విదితమే. అంతర్జాతీయంగా భారత సేవలకు ఉన్న డిమాండ్ కారణంగా కొత్త




వ్యాపార ఆర్డర్లు కీలక మద్దతిచ్చాయని ఎస్అండ్‌పి గ్లోబల్ ఎకనమిక్స్ అసోసియేషన్ డైరెక్టర్ పోలియానా డి లిమా అన్నారు. ఇక సేవలరంగంలో ఉద్యోగాలు గత నెలలో నెమ్మదించాయి. నిర్వహణ సామర్థ్యాలపై ఒత్తిడి లేకపోవడం, వృద్ధి నమ్మదించడం వల్ల ఈ రంగంలో నియామక కార్యకలాపాలు తగ్గాయని డి లిమా పేర్కొన్నారు.

# కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద సిండికేట్ రుణం

**ముంబై, ఏప్రిల్ 5:** దేశీయ అతిపెద్ద సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్, దాని అనుబంధ జియో ఇన్ఫోకామ్‌లు 5 బిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.41 వేల కోట్లు విదేశీ రుణాలను సేకరించింది. ఇది భారత కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద సిండికేట్ రుణమని వ్యాపార వర్గాలు వెల్లడించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ గత వారం 55 బ్యాంకుల నుంచి 3 బిలియన్ డాలర్లు అంటే 24,600 కోట్ల రూపాయల రుణాలను సేకరించగా, జియో 18 బ్యాంకుల నుంచి మరో 2 బిలి యన్ డాలర్లు అంటే 16,400 కోట్ల రూపాయల రుణాన్ని పొందింది. జియో తన రుణాల ద్వారా దేశంలో 5జి నెట్‌వర్క్




అభివృద్ధికి, మూలధన వ్యయం కోసం వాటిని ఉపయో గించనుంది. మరోవైపు రిలయన్స్ సంస్థ గత కొన్నేళ్ల నుంచి నిధుల సమీకరణ విషయంలో సిండికేటెడ్ రుణ మార్కెట్లో క్రియాశీలకంగా లేదు. ఈ క్రమంలోనే బడా కంపెనీకి రుణా లివ్వడానికి సిండికేట్ మార్కెట్ సానుకూలంగా ఉండడంతో మూలధన వ్యయం కోసం నిధులు సేకరించాలని రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం ఆర్ఐఎల్‌కు రుణాలిచ్చిన 55 విదేశీ బ్యాంకుల్లో బ్యాంకు ఆఫ్ అమెరికా, హెచ్ఎస్‌బిసి, సిటి, ఎస్ఎంబిసి వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలున్నాయి. వీటిలో సుమారు 20తైవాన్ బ్యాంకులున్నాయి. జియో కూడా 5జి వ్యాపారంలో మరింత వేగంగా విస్తరించేందుకు భారీస్థాయిలో ఖర్చు చేస్తోంది. అందుకే కొత్తగా తీసుకున్న రుణాల ద్వారా నెట్‌వర్క్ విస్తరణ, రిటైల్ వ్యాపార వృద్ధిని వాడనున్నట్లు పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.

# రూ.70వేలకు చేరువగా గోల్డ్!

**ముంబై, ఏప్రిల్ 5:** దేశీయ మార్కెట్లలో బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. ఈ క్రమంలో వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇటీవల క్రూడాయిల్ ధరలు పెరగడంతో ఒక్కసారిగా డాలర్ పుంజుకుంది. అలా డాలర్ బలపడడంతో బంగారం స్వల్పంగా తగ్గింది. అయితే మళ్లీ బంగారం ధరలు పెరుగుదలను ప్రారంభించాయి. పెరుగుతున్న ఆర్థిక ఒడుదుడుకుల మధ్య బంగారం ధరలు రికార్డుస్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం గ్రాము ధర రూ.6,033గా ఉంది. అంటే 10 గ్రాముల ధర రూ.60వేల మార్కును దాటింది. అయితే యేడాది చివరి నాటికి 10 గ్రాముల గోల్డ్ ధర రూ.70వేలకు చేరుకోవచ్చని అంచనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల పోర్ట్‌ఫోలియోలో 5-10 శాతాన్ని బంగారం కోసం వెచ్చించాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతర్జాతీయంగా ఆర్థిక సంక్షోభంతో పాటు బ్యాంకులు కుప్పకూలడంతో ఇన్వెస్టర్లు తమ డబ్బును ప్రధానంగా బంగారం వైపు మళ్లిస్తున్నారు.



దీంతో అమెరికా ఆర్థికం సంక్షోభంలోకి జారుకుంటుందా లేదా అనే అంశాలతో సంబంధం లేకుండా బంగారానికి డిమాండ్ కొనసాగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఫెడ్ పాలసీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని వారు అంటున్నారు. గతంలోని పరిణామాలను గమనిస్తే వడ్డీరేట్ల పెంపు ఉన్నప్పుడు బంగారం ధరలు సవరణను చూశాయి. అలాగే రేట్ల పెంపు నిలిపివేత లేదా తగ్గించడం వంటి నిర్ణయాలను సెంట్రల్ బ్యాంకులు ప్రకటిస్తున్నప్పుడు గోల్డ్ ధరలు పెరుగుతూ వచ్చాయి. ఈ యేడాది కూడా అదే ధోరణి కొనసాగుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రధాన నగరాల్లో 10 గ్రాములకు 22 క్యారెట్ల బంగారం ధరలను పరిశీలించి నట్లయితే చెన్నైలో రూ.56,010, 24 క్యారెట్లు రూ.61,100, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.55,460, ముంబైలో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు రూ. 60.340, బెంగళూరులో 22 క్యారెట్లు రూ.55,360, 24 క్యారెట్లు రూ.60,390, హైదరాబాద్‌లో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు రూ.60,340, విజయవాడలో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు రూ.60,340, విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు 60,340 రూపాయలుగా ఉన్నాయి.


# కిరాణా వృద్ధికి అంబానీ కొత్త అస్త్రం..

**ముంబై, ఏప్రిల్ 5:** ఏ వ్యాపారమైనా విజయవంతంగా ముందుకు సాగాలంటే దానిని నడిపించే నాయకుడు సరైనవాడై ఉండాలి. ఈక్రమంలో ఇప్పటికే ఇషా అంబానీ నేతిలో వేగంగా ముందుకు సాగుతున్న రిలయన్స్ రిటైల్ వ్యాపార సామ్రాజ్యానికిదన్నుగా నిలిచేందుకు మరో ఆయుధం లాంటి నాయకుడిని ముఖేష్ అంబానీ జోడిస్తున్నారు. దేశంలో గుజరాత్‌కు చెందిన అమూల్ బ్రాండ్ పాల వ్యాపారంలో ఎంత ప్రసిద్ధి చెందిందో మనందరికీ తెలిసిందే. దీనిని రిటైల్‌చేస్తున్న గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్‌కి సారథ్యం వహించిన మాజీ ఎండి ఆర్ఎస్ సోధిని రిలయన్స్ రిటైల్ వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అంబానీ ఎంపిక చేసినట్లు సమాచారం. ఇషా అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్ కిరాణా వ్యాపారంలో పండ్లు, కూరగాయల విభాగంపై సోధీ ఎక్కువగా దృష్టిసారిస్తారని అంత సమాగ్రత సమాచారం ప్రకారం తెలుస్తోంది. అమూల్ బ్రాండ్ విక్రయాలను పెంచడంలో ఆయన 41 యేళ్ల శ్రమించారు. రిలయన్స్ తన సొంత ఎఫ్ఎంసిజి ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకొస్తున్న తరుణంలో ఈ వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దీనికి ముందు శీతల పానీయాల వ్యాపారంలో కాంపాకోలాను అంబానీ సొంతం చేసుకుంది. ఈ వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఈ రంగంలో ప్రఖ్యాత వెటరన్ కోకాకోలా ఇండియా మాజీ ఛైర్మన్ టి కృష్ణకుమార్‌ను కంపెనీ రిలయన్స్ వెంటర్స్ లిమిటెడ్ కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నియమించుకుంది.



# రుణాల వ్యాపారంలోకి ఫోన్ పే!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** డిజిటల్ చెల్లింపుల రంగంలో సంచలనాలు సృష్టించిన ఫోన్ పే దానిని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు కొత్త వ్యాపారాలను ప్రారంభిస్తోంది. ఇప్పటికే యుపిఐ పేమెంట్స్ మార్కెట్లో గుర్తింపు పొందిన సంస్థ షాపింగ్ యాప్‌ను ప్రారంభించింది. ఇప్పుడు దేశీయ రుణాల వ్యాపార మార్కెట్లోకి అడుగుపెట్టేందుకు చూస్తోంది. వ్యాపార విస్తరణ ప్రణాళిల్లో భాగంగా కొత్త క్రెడిట్ మోడల్‌లను పరీక్షించడానికి నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయాలనే ఆలోచనలో కంపెనీ ఉన్నట్లు సిఇఒ వెల్లడించారు. డిజిటల్ లెండింగ్ విభాగంలో కంపెనీ రానున్న కాలంలో ప్రత్యర్థి పేటిఎంకు పోటీదారుగా నిలిచేందుకు ఈ నిర్ణయం దోహదపడనుంది. దీనికి ముందు కంపెనీ పిన్‌కోడ్ పేరుతో ఇ-కామర్స్ ఆటను ప్రారంభించింది. దేశంలోని డిజిటల్ లెండింగ్ విభాగంలో




అనేక మంది ప్లేయర్లు ఉన్నప్పటికీ, డిమాండ్ కూడా అదే స్థాయిలో అత్యధికంగా ఉందని కంపెనీ గుర్తించింది. డిజిటల్ రుణాల వ్యాపార ప్రయత్నాల కోసం కంపెనీ యేడాది ప్రారంభంలో ఒక బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. దేశంలో అత్యుత్తమ ఫిన్‌టెక్ స్టార్టప్ కంపెనీగా కొనసాగుతున్న ఫోన్ పే ప్రస్తుతం 12 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉంది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిజిటల్ చెల్లింపు సంస్థలు పేటిఎం, భారత్ పే వంటివి ఇప్పటికే కస్టమర్లకు రుణాలను అందిస్తూ వ్యాపారంలో ముందంజలో ఉన్నాయి. పైగా వీటి నుంచి భారీగా ఆదాయాన్ని పొందుతున్నాయి. అయితే ఇన్నాళ్లుగా ఈ విభాగంలో ఫోన్ పే అడుగుపెట్టకుండా దూరంగా ఉంది. లాభాల బాటలో ప్రయాణించాలని నిర్ణయించిన కంపెనీ రుణ వ్యాపారంలోకి అడుగుపెట్టేందుకు జెస్ట్‌మనీని కొనుగోలుచేసే ఆలోచనపై కసరత్తు చేస్తోంది. జెస్ట్‌మనీ ప్రస్తుతం దేశీయ మార్కెట్లో బై నౌ పే లేటర్ విభాగంలో వ్యాపారాన్ని నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.